ఈనాడు
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం 28 ఆగస్టు 2017 16 పేజీలు

'గోదావరి కలుషితం' ఫిర్యాదులపై విచారిస్తాం

స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ రేణుకాచౌదరి



సింగరేణిలో పర్యావరణ రక్షణ చర్యలను గురించి తెలుసుకొంటున్న రేణుకాచౌదరి

పారిశ్రామిక వ్యర్థాలతో తాగునీరు కరవు

కొత్తగూడెం సింగరేణి, న్యూస్‌టుడే: పారిశ్రామిక వ్యర్థాలతో తాగునీరు కరవవుతోందని సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ, అటవీ పార్లమెంటరీ కమిటీ ఛైర్‌పర్సన్ రేణుకాచౌదరి అన్నారు. ఆదివారం 13మంది కమిటీ సభ్యులతో కలిసి కొత్తగూడెం ఏరియాలోని గౌతంఖని ఉపరితల గనిని, సమీపంలో సింగరేణి అభివృద్ధి చేస్తున్న అడవిని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ పరిశ్రమలు వెలువరిస్తున్న వ్యర్థాలు ప్రజా జీవనానికి ఆటంకం కలిగిస్తున్నాయన్నారు. సహజ వనరుల ఉపయోగాన్ని రైతులు తెలుసుకోవాలని, రసాయన ఎరువులను, పురుగుమందులను వాడుతూ రైతులు ఎక్కువగా డబ్బును ఖర్చు పెట్టవద్దని సూచించారు. సహజ ఎరువుల వాడకంతో దిగుబడులు పెరిగే విధంగా చూడాలన్నదే కమిటీ ఉద్దేశమన్నారు. గోదావరినీరు సైతం పరిశ్రమల వల్ల కలుషితమవుతోందన్నారు. సుజాత నగర్ నుంచి జీకే ఉపరితల గనిని చేరుకొన్న కమిటీ వ్యూపాయింట్ నుంచి గనిని సందర్శించింది. ఉపరితల గనిని గురించి ఏరియా జీఎం కేవీ రమణమూర్తి కమిటీకి వివరించారు. సింగరేణి పర్యావరణ రక్షణకు, కాలుష్య నివారణకు తీసుకొంటున్న చర్యలను జీఎం వసంతకుమార్ కమిటీకి వివరించారు. అనంతరం సింగరేణి సంస్థపై రూపొందించిన డాక్యుమెంటరీని కమిటీకి చూపించారు. అనంతరం కొన్ని

మిగతా 2వ పేజీలో





పైరవీ కార్యం

విధులు నిర్వహించకుండానే జీతాలు

- సొంత పనులు చక్కబెడుతున్న కొందరు కాంట్రాక్టు ఉద్యోగులు
- ఇదీ పాల్వంచ పురపాలకంలో తీరు



వడ్డించే వారు మనవారైతే ఏ వరసలో కూర్చున్నా ఫర్వాలేదన్నా సామెతను పురపాలక అధికారులు గుర్తుచేస్తున్నారు. కార్యాలయంలో వివిధ విభాగాల్లో పనిచేయని వారు రూ.వేలల్లో వేతనాలను పొందుతున్నారు. వీరిని గాడినపెట్టాల్సిన అధికారులు చర్యలు తీసుకోకపోగా వారికి వేతనాలిచ్చి మిన్నకుంటున్నారు. ఇదే అదునుగా ఒప్పంద కార్మికుల్లో కొంతమంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఆయా విభాగాల్లో చేస్తున్న వారే పనులు చేయాల్సి వస్తోంది. కార్యాలయంలో కార్మికుల సంఖ్య పెరుగుతున్నా క్షేత్ర స్థాయిలో పనిచేసేవారు ఉండటం లేదు. ఈ తంతు గత ఏడు, ఎనిమిది నెలలుగా అధికమవుతున్నా ఆయా విభాగాల అధికారుల దృష్టికి వెళ్లకపోవడం కొసమెరుపు. మరోపక్క అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిని కూర్చోబెడుతూ నెలనెలా రూ.లక్షల్లో వేతనాలు ఇస్తుండటం గమనార్హం.

పాల్వంచ పురపాలక కార్యాలయం



పాల్వంచ పట్టణం, న్యూస్‌టుడే

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జనాభా రీత్యా పాల్వంచ అతి పెద్ద పురపాలకం. మొత్తం 24 వార్డులున్నాయి. శాశ్వత కార్మికులు 27 మంది, ఒప్పంద కార్మికులు 152 మంది పనిచేస్తున్నారు. ఒప్పంద కార్మికుల్లో కొంతమంది వైట్ కాలర్లుగా మారారు. నేరుగా కార్లలో కార్యాలయానికి చేరుకుని బయోమెట్రిక్‌లో హాజరు వేయించుకుని మరీ వెళ్తున్నారు. కార్యాలయానికి ఉదయం 10.30గంటలకు రావడం, గంటోగంటన్నరో ఉండటం ఆ తర్వాత మాయమవ్వడం వీరి దినచర్యగా

మిగతా 2వ పేజీలో

రంగు మార్చి.. ఏమార్చి



రంగు మార్చిన సరకు

అబ్బే నల్లబెల్లం లేదు.. దాన్ని తెచ్చే సాహసం ఎవరూ చేయరు. ఎందుకంటే మేము తీసుకుంటున్న చర్యలు అంత కఠినంగా ఉన్నాయి.

- ఇదీ ఆబ్కారీ శాఖ చెబుతున్న మాటలు

ఆబ్కారీ చట్టంలోని లొసుగులు అక్రమార్కులకు వరంగా మారాయి. నల్లబెల్లంపై తెలుపు రంగు రసాయనాలు చల్లి బెల్లం రంగును తెల్లగా, ఎర్రగా మార్చుకుంటున్నారు. ఈ విషయాన్ని నిర్ధరించే సాంకేతిక సదుపాయాలు ఆబ్కారీ శాఖ వద్దలేవు. తనిఖీల్లో తెలుపు, ఎరుపు బెల్లం కనిపిస్తే వదిలేస్తున్న తీరు ఉండటంతో బెల్లం సాధారణ వినియోగం కన్నా మూడు రెట్లు జిల్లాకు వస్తోందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

- నల్లబెల్లంపై రసాయన పూతలు
- గుడుంబా తయారీ స్థావరాలకు పెద్ద మొత్తంలో సరఫరా
- నిరూపిస్తున్న వరుస ఘటనలు




ఇటీవల తనిఖీల్లో ఆరు క్వింటాళ్ల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు

ఖమ్మం సారథినగర్, న్యూస్‌టుడే

నల్లబెల్లం గుడుంబా తయారీకి వినియోగిస్తున్నారని గుర్తించిన ప్రభుత్వం ఈ బెల్లం విక్రయాన్ని నిషేధించింది. నిషేధం ఉన్నా చాటుమాటుగా నల్లబెల్లం రవాణా జరుగుతూనే ఉంది. గత రెండేళ్లుగా ప్రభుత్వం గుడుంబా వ్యవస్థపై కన్నెర్ర చేయడంతో ఆబ్కారీ శాఖ రంగంలోకి దిగి ఈ విక్రయాలను కట్టడి చేసింది. ఇలా అధికారుల హడావిడి సద్దుమణిగాక గుడుంబా తయారీదారులు కొత్తదారులు వెతికి ఆ మార్గంలో గుడుంబాను పూర్వ ఖమ్మం జిల్లాలోకి జొప్పిస్తూనే ఉన్నారు. ఈ ఉపాయాల క్రమంలో నల్లబెల్లం రూపు మార్చుకొంది. ఎర్ర, తెల్లబెల్లంగా మారి ఖమ్మం, భద్రాద్రి జిల్లాలోకి వస్తూనే ఉంది. సాధారణ

మిగతా 2వ పేజీలో





(మొదటిపేజీ తరువాయి) అంశాలను గురించి కమిటీ ఛైర్మన్ రేణుకాచౌదరి సింగరేణి ఛైర్మన్ ఎన్.శ్రీధర్‌ను అడిగితెలుసుకొన్నారు. ఓసీ పక్కనే సింగరేణి పెంచుతున్న అటవీప్రాంతాన్ని కమిటీ సందర్శించింది. సింగరేణి డైరెక్టర్లు జే.పవిత్రన్‌కుమార్, చంద్రశేఖర్, భాస్కర్‌రావు, శంకర్, పలువురు జీఎంలు, అధికారులు పాల్గొనగా కమిటీ సభ్యులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

ఆధునిక సాగుపై అవగాహన కల్పించాలి

సుజాతనగర్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం రైతులపై కేసులు పెట్టి, వారికి బేడీలను వేసే బదులు వారికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని అధిక దిగుబడులను పొందడం, పంటల సాగులో మెళకువలు నేర్పితే బాగుంటుందని పార్లమెంటు సభ్యురాలు రేణుకాచౌదరి హితవు పలికారు. అడవులు, కాలుష్యం, సైన్స్ అండ్ టెక్నాలజీపై సమీక్షలో భాగంగా జిల్లాలో పర్యటిస్తోన్న 14మంది ఎంపీ సభ్యులతో కూడిన స్టాండింగ్ కమిటీ ఆదివారం సుజాతనగర్‌లోని మన్నేపల్లి రవి అనే రైతుకు చెందిన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించింది. తొలుత మండల పరిధి

పారిశ్రామిక వ్యర్థాలతో తాగునీరు కరవు

లోని నాయకులగూడెం వద్ద రేణుక బృందానికి స్థానికులు గిరిజన సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. స్వయంగా ట్రాక్టరు నడుపుతూ సుజాతనగర్ వరకు వచ్చిన కమిటీ ఛైర్మన్ రేణుక అనంతరం జరిగిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఉపయోగపడేలా పంటల సాగులో మెళకువలపై ఆధునిక సాంకేతికతను వినియోగించి పలు సూచనలు చేయడం ద్వారా వారికి నష్టాలను నివారించే


జీకే ఉపరితల గనిని పరిశీలిస్తూ..

వీలుందన్నారు. భద్రాచలం పేపర్ బోర్డు పరిశ్రమకు చెందిన వ్యర్థాలు గోదావరిలో కలిపి నీటిని కలుషితం చేస్తున్నారని ఫిర్యాదులందినట్లు తెలిపారు. భద్రాద్రి హెవీ వాటర్ ప్లాంటు నిర్మించుకొని ఓ వైపు నీటిని శుద్ధి చేస్తుంటే మరోవైపు కలుషితం చేసి ఆ నీటిని వినియోగానికి పనికిరాకుండా చేయడం సరి కాదన్నారు. వీటిని సోమవారం పరిశీలిస్తామన్నారు. సిఫార్సుల విషయంలో ప్రజాప్రయోజనాలే ముఖ్యంగా భావిస్తామన్నారు. బోడకాకర సాగును రేణుక పరిశీలించారు. బోడ కాకర వంటి పంటల సాగుతో రైతులు భారీగా లాభపడొచ్చని ఇక్కడి పరిస్థితులు చూస్తే తెలుస్తోందన్నారు. అక్టోబరులో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై వారం రోజులపాటు వసతితో కూడిన ఉచిత శిక్షణ అందజేస్తామని రైతు మన్నేపల్లి రవి పేర్కొన్నారు. స్టాండింగ్ కమిటీ ఎంపీలు సుఖ్‌రాంసింగ్ యాదవ్, రంగసాయి రామకృష్ణ, నాగేంద్ర సింగ్, విక్రమ్ ఉసెండి, నానాపటోలె, శివాజీ పాటిల్, సీపీ నారాయణన్, ప్రసన్న ఆచార్య, మహమ్మద్ బషీర్, బాలసుబ్రమణ్యన్, వందనాచావన్, మిశ్రా, పంకజ్ చౌదరి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎడవల్లి కృష్ణ, స్థానిక నాయకులు తాళ్లూరి శ్రీను, గురజాల సీతయ్య, బొడ్డు బాలు, నవతన్, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఉభయ జిల్లాలో విస్తృత పర్యటన

పర్యటనలో భాగంగా రేణుకాచౌదరి కమిటీ బృందానికి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో నాయకన్‌గూడెం వద్ద కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఖమ్మం నగరంలో వెలుగుమట్ల అర్బన్ పార్కును రేణుక పరిశీలించారు. ఖమ్మం కలెక్టరేట్ ధర్నాచౌక్ వద్ద గ్రానైట్ పరిశ్రమల యూనియన్ నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. అనంతరం ఏన్కూరు గార్లొడ్డు లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని స్టాండింగ్ కమిటీ బృందం సందర్శించింది. సుజాతనగర్, కొత్తగూడెం పర్యటనల అనంతరం కమిటీ సభ్యులు పాల్వంచ పట్టణంలోని కేటీపీఎస్ కర్మాగారంలో పర్యటించారు.

పైరవీ కార్యం

(మొదటిపేజీ తరువాయి) మారింది. ఆయా విభాగాల్లో అధికారుల వద్ద కూర్చుని, వారితో పిచ్చాపాటి మాట్లాడి వారిని మచ్చిక చేసుకోవడం, వారికి సంబంధించిన పనులు చేసిపెట్టడం ఇలా సాగుతోంది వారి తీరు. కనీసం వీరు ఏ విభాగంలో పనిచేస్తున్నారో ఎవరికీ తెలియదు. ఏ అధికారి వద్ద ఉన్నారో సమాచారం ఉండటం లేదు. నెలనెలా వేతనాల బిల్లులు చేసే సమయంలో మాత్రం కనిపిస్తారు. విభాగాలకు చెందిన అధికారుల వద్ద హాజరు వేయించుకుని తుర్రుమంటారు. కార్యాలయంలో ఉండాల్సిన కొంతమంది చెట్లకింద, హోటళ్లలో కాలక్షేపం చేస్తున్నారు.

పైరవీలన్నీ వారి చేతుల్లోనే..

ప్రజా సంబంధమైన కొన్ని విభాగాల్లో సదరు కార్మికులు చెప్పిందే సాగుతుందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. 'నేరుగా పై అధికారి దగ్గరకు వెళ్తే పనికాదు... కానీ ఆయన్ను కలిస్తే మాత్రం పనవుతుందనే స్థాయి'కి వీరు చేరుకున్నారు. కొందరైతే మరో అడుగు వేసి పైరవీలకు సైతం తెరలేపారు. 'నేను ఎవరో తెలుసా... ఆ సార్‌కు నేను ఎంత చెబితే అంత.. లేకపోతే నీ ఇష్టమం'టూ కాలాన్ని గడిపే కార్మికులు ఎక్కువయ్యారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, కొత్త ఇంటి నంబర్లు, ఆస్తి పేరు మార్పిడి, కొత్త నల్లా కనెక్షన్లు తదితర పనుల్లో పైరవీలు చేయడంలో వీరు కీలక పాత్ర పోషిస్తున్నారు. వాటర్ సప్లైలో విధులంటూ రోడ్లపై తిరుగుతున్న ఇన్‌ఛార్జిలు, ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారో తెలియడం లేదు. నెలనెలా జీతం మాత్రం తీసుకుంటున్నారు. ఇంజినీరింగ్, ప్రజారోగ్యం, సాధారణ పరిపాలన విభాగాల్లో దాదాపుగా పది నుంచి పదిహేను మంది వరకు ఉద్యోగులది ఇదే పరిస్థితి. విధులకు డుమ్మా కొడుతూ, ఉద్యోగాన్ని పార్ట్‌టైం జాబులా వాడుకుంటున్నారు. ఇలాంటి కార్మికులపై అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఇన్‌ఛార్జిల పేరుతో...

సొంత పనులు చేసుకుంటూ ఉద్యోగాన్ని పార్ట్‌టైం చేసే వారు అధికమయ్యారు. ఆన్‌లైన్ పనులంటూ, సర్వేల పేరిట అదనంగా సిబ్బంది కావాలంటూ ఆయా విభాగాల అధికారులే వారిని కార్యాలయానికి తీసుకొచ్చారు. దీంతో వాస్తవంగా వారు చేయాల్సిన పనులు ఇతర కార్మికులపై భారంగా మారింది. వారిని ఏ ఉద్దేశంతో విధుల్లోకి తీసుకున్నారో ఆ పనులు జరగకపోవడంతో కార్యాలయంలోనే వారు తిష్టవేశారు. ఓ పక్క వాటర్‌సప్లై, పారిశుద్ధ్యం వంటి విభాగాల్లో ప్రస్తుతం సిబ్బంది కొరతతో పనులు కునారిల్లుతున్నాయి. చేసిన వారితో అస్తమానం చేపిస్తూ వేదనలకు గురిచేస్తున్నారు. కొన్ని విభాగాల్లో అధికారుల వద్ద ముగ్గురు నుంచి నలుగురు వరకు కార్మికులు అటెండర్లుగా ఉంటున్నారు. దాదాపుగా 2015 నుంచి ఈ ప్రక్రియ విధిగా కొనసాగుతోంది. పంపుహౌస్‌లో, ఫిల్టర్‌బెడ్‌లో విద్యుత్తు పరమైన సమస్యలను పరిష్కరించడానికి ఒక్కరుంటే సరిపోతుంది. కానీ ప్రస్తుతం ఇద్దరు ఇన్‌ఛార్జిలున్నారు. ఇన్‌ఛార్జి అనే మాట వినపడగానే అదేదో ఉద్యోగోన్నతిలా ఊహించుకుని విధుల్లో నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారు. ఇదంతా అధికారుల కనుసన్నలోనే జరుగుతుందనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

ఆ ఏరియాల్లో ఒక్కరే...

నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న ఆపరేటర్లలో ఒక్కరు లేదా ఇద్దరు మాత్రమే విధులను నిర్వహిస్తున్నారు. ఒక్కో ఏరియా కింద నాలుగు నుంచి ఐదు ప్రాంతాలుండటంతో విధులు నిర్వహించడం కష్టంగా మారుతుంది. ఒకవేళ ఆపరేటరు అనారోగ్యం బారినపడితే తప్ప అక్కడ పని చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. ఇందిరానగర్‌కాలనీ, శ్రీనివాసనగర్ కాలనీ, జయమ్మ కాలనీ, సీతరామపట్నం కరకవాగు, టౌన్-2 ఏరియాలో ఇద్దరిద్దరు మాత్రమే విధులను నిర్వహిస్తున్నారు. నీటి సరఫరాలో సమస్యలు ఎదురైతే పట్టించుకునే నాథుడే కరవయ్యాడు. వాస్తవానికి నెల రోజుల్లో కేవలం కార్మికులు పని చేయాల్సింది కేవలం పదిహేను రోజులు మాత్రమే.

నీటి సరఫరాలో సమతుల్య లోపం

కరకవాగు పంపుహౌస్, ఫిల్టర్‌బెడ్‌ల ఆలన చూసే సిబ్బంది కరవయ్యారు. వాస్తవంగా బెడ్‌లో మూడు షిఫ్టులకు షిఫ్టుకు ఒక్కరి చొప్పున ముగ్గురు ఇన్‌ఛార్జిలుండాలి. గత ఆరు నెలలుగా ఒక్క శాశ్వత కార్మికుడు మాత్రమే విధులను నిర్వహిస్తున్నారు. మరో ఇద్దరిని అధికారులు పట్టణంలో అందుబాటులో ఉంచుతున్నట్టు చెబుతున్నారు. పంపుహౌస్‌లో షిఫ్టుకు ఒక్కరి చొప్పున మొత్తం ముగ్గురు విధులను నిర్వహిస్తున్నారు. వీరితోపాటు వాచ్‌మెన్ తప్పనిసరిగా ఉండాలి. కానీ గత మూడు నెలలుగా కాపలాదారుడు విధుల్లోకి రావడం లేదు. దీనికితోడు శాశ్వత కార్మికులపై కాంట్రాక్టు కార్మికులను ఇన్‌ఛార్జిలుగా నియమించడం వారికి మింగుడు పడటం లేదు. రా వాటర్ పంపుహౌస్, ఫిల్టర్‌బెడ్‌లో విద్యుత్తుకు సంబంధించిన మరమ్మతులు చేయడానికి ఒక్కరైతే సరిపోతారు. ప్రస్తుతం అధికారులే దగ్గరుండి ఇద్దరు కాంట్రాక్టు కార్మికులను ఇన్‌ఛార్జిలుగా నియమించడం గమనార్హం. రెండు మూడు రోజులకోసారి బెడ్‌వైపు వెళ్లడం లేదని తెలుస్తోంది. కొన్ని పనులను వాటర్ సప్లయ్‌కి చెందిన ఆపరేటర్లతోనే పనులు చేపించి బయట వ్యక్తులతో చేపించినట్టు బిల్లులు పెట్టి డబ్బులను నొక్కేస్తున్నారు. నీటి శుద్ధి సమయంలో బెడ్‌లో ఇన్‌ఛార్జిలు అవసరమై ఉండగా భారమంతా ఒక్కరిపైనే పడుతోంది. టౌన్‌లో విధులు చేయాలంటూ ఏర్పాటుచేసిన కార్మికులు కాలక్షేపం చేస్తున్నారు. అందరిని ఒకేలా చూడాల్సిన అధికారులు వ్యత్యాసాలను చూపించడంతో కార్మికుల మధ్య అంతర్గత పోరుకు తెరలేపింది. ఈ విషయాన్ని గతంలో కమిషనర్ రాజిరెడ్డి దృష్టికి తీసుకెళ్లితే హెచ్చరికలు జారీచేశారు. అదే సమస్య పునరావృతమవుతోంది.

పనిచేసిన వారికి..

వాస్తవంగా పనులు చేస్తున్న వారికి హాజరు పడాల్సి ఉండగా వారికి మాత్రం పడటం లేదు. విధులను ఎగ్గొట్టి బయట తిరుగుతున్న వారికి క్రమంగా నెలకు వందశాతం హాజర్లుంటున్నాయి. దీనిపై కొంతమంది ఆపరేటర్లు ప్రస్తుత కమిషనర్, డీఈ భాస్కర్‌గౌడ్‌ను కలిసి ఇటీవల విన్నవించారు. కష్టపడి పనులు చేస్తుంటే మాకెందుకు హాజరు పడటం లేదని ఆపరేటర్లు ఆయన్ను ప్రశ్నించారు. అధికారుల తీరుతో పురపాలకంలో అంతర్గత పోరు నానాటికీ తీవ్రమయ్యేలా ఉంది. ఈ విషయమై కమిషనర్ భాస్కర్‌గౌడ్‌ను వివరణ కోరగా గతంలో ఈ సమస్య నెలకొందని, దీన్ని చక్కదిద్దామన్నారు. పైరవీకారులపై చర్యలు తప్పవన్నారు. బయోమెట్రిక్ నమోదు చేసుకున్నా సంబంధిత అధికారికి తప్పనిసరిగా భౌతికంగా కనిపించి వెళ్లాలన్నారు.

రంగు మార్చి.. ఏమార్చి

(మొదటిపేజీ తరువాయి) వినియోగానికి ఉపయోగించే దాన్ని ఖమ్మం, మహబూబాబాద్ సరిహద్దుల్లోని కొన్ని అడ్డాలకు తరలిస్తున్నారు. ఖమ్మం నగరంలో ఇటీవల కాలంలో పట్టుబడిన బెల్లం కథను పరిశీలిస్తే అనుమానాలు నిజమనే సంకేతాలు వస్తున్నాయి.

శతకోటి ఉపాయాలు

గుడుంబా సామ్రాజ్యాన్ని ఏలిన పాత నేరస్థులు కొందరు ఇప్పటికీ అదే వ్యాపారంలో కొనసాగుతున్నారని పలు కేసులు నిరూపిస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం ఖమ్మం నగరంలో పట్టుబడిన 16 క్వింటాళ్ల బెల్లం కేసులో ఉన్న వ్యక్తి పాత నేరస్థుడని ఆబ్కారీ శాఖే ప్రకటించింది. ఇలాంటి ఘటనలు ఆబ్కారీ శాఖను ఇరకాటంలో పెడుతున్నాయి. ఉభయ జిల్లాలకు బెల్లం సరఫరా చేసే బెల్లం వ్యాపారులు ఖమ్మంలోనే ఉన్నారు. వీరిలో నేరుగా బెల్లం వ్యాపారంపై లైసెన్సులు తీసుకున్న వారెందరు, ఎంత వినియోగంలో ఉంది. ఇలాంటి సమాచారం ఆబ్కారీ శాఖ వద్ద లేదు. బెల్లం విక్రయించేవారు సాధారణ బెల్లం అయినా యాభై కిలోల బస్తాలు ఇరవైకి మించి ఉండకూదనే నిబంధన ఉంది. సాధారణ వినియోగంలోనూ ఒక్కో వినియోగదారుడికి రెండు కిలోలకు మించి విక్రయించరాదు. ఎవరైనా అయిదు కిలోలకు మించి బెల్లం అడిగితే అతని ఆధార్ కార్డు తీసుకొని విక్రయించాలనే నిబంధనలు ఆబ్కారీ శాఖ సూచించింది. ప్రతీ 15 రోజులకోసారి విక్రయాల వివరాలు ఆబ్కారీ శాఖ సేకరించాలి. ఆ శాఖ చట్టంలోని నిబంధనలను అమల్లో జాప్యం కూడా అక్రమార్కులకు ముడిసరకు అందేందుకు ఉపకరిస్తున్నాయనే విమర్శలున్నాయి.

పట్టుకున్నప్పుడే హడావుడి

ఖమ్మం నగరంలో పెద్దఎత్తున బెల్లం పట్టుబడిన సందర్భాల్లోనే ఆబ్కారీ శాఖ హడావుడి ఉంటోంది. ఇలాంటి సందర్భాల్లో ఖమ్మం నగరంలోని బెల్లం వ్యాపారులను సమావేశపర్చి వారికి హెచ్చరికలు చేయడం జరుగుతోంది. ఈ ఏడాదిలో నగరం, పరిసరాల్లో జరిగిన ఆరు తనిఖీల్లో టన్నులకొద్దీ దొరికింది. దొరికిన సరకు రంగు మార్చిన, గుడుంబా అడ్డాలకు తరలించే నల్లబెల్లంగా నిర్ధరణ అయినప్పటి నుంచి ఆబ్కారీ శాఖ మారుతున్న అక్రమార్కుల వ్యూహాలపై దృష్టి సారించింది.


ఆదివారం ఖమ్మంలో పట్టుబడిన 300కిలోల బెల్లం

పట్టుబడిన కేసులెన్నో..

- ఈ ఏడాది మార్చి 4న ఖమ్మం కాల్వొడ్డు ప్రాంతంలోని ఒక అద్దెఇంటిలో గుడుంబా అడ్డాలకు తరలిస్తున్న 23,140 కిలోల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు. అప్పటికే ఇక్కడి నుంచి వెయ్యి కిలోల బెల్లం తరలించారనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. నిందితులు పరారయ్యారు.
- ఏప్రిల్ నెల 20న ఖమ్మం గ్రామీణ మండలం పల్లెగూడెంలో ఒక ఇంటి నుంచి 500 కిలోల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు.
- ఏప్రిల్ నెల 22న ఖమ్మం నగరంలోని మూడో పట్టణ పరిధిలోని ఒక ఇంటి నుంచి 300 కిలోల సరకును స్వాధీనం చేసుకున్నారు. ఇదే రోజున ఖమ్మం బస్టాండు సమీపంలో 600 కేజీలు తరలిస్తుండగా పట్టుకున్నారు.
- ఏప్రిల్ నెల 24న ఖమ్మం నగరంలోని గ్రెయిన్ మార్కెట్ సమీపంలోని ఒక ఇంటిలో 7500 కిలోల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు.
- ఇటీవల టాస్క్‌ఫోర్స్ పోలీసు బృందం చేసిన దాడిలో ఏకంగా 18 టన్నుల సరకు పట్టుబడింది. 16 టన్నులు లారీలో ఉండగా రెండు టన్నులు గోదాములో ఉంది. పట్టుబడిన వారిలో బి.మదన్ మోహన్, అశోక్‌కుమార్ ఉన్నారు. గతంలోనూ వీరిపై అనేక బెల్లం అక్రమ నిల్వల కేసులున్నాయని ఆబ్కారీ శాఖ అధికారులు వివరించారు. గుడుంబా అడ్డాలకు విక్రయించే నిమిత్తం తెచ్చిన సరకుగా అనుమానిస్తూ టాస్క్‌ఫోర్స్ బృందం దాడి చేసి కేసును ఆబ్కారీ శాఖకు అప్పగించింది. ఈ విలువ రూ. 6.63లక్షలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆరు నెలల కాలంలోనే కేవలం ఖమ్మం నగరంలోనే టన్నులకొద్దీ బెల్లం అక్రమంగా తరలిస్తూ పట్టుబడింది. దీంతో ఆంక్షలు ఉన్నా అక్రమం ఆగడం లేదనే సంకేతాలు వస్తున్నాయి.

దాడులు కొనసాగుతూనే ఉన్నాయి

సోమిరెడ్డి, జిల్లా ఆబ్కారీ అధికారి

అనుమానిత ప్రదేశాల్లో దాడులు కొనసాగిస్తూనే ఉన్నాం. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు అదే పనిలో ఉన్నాయి. దాడులు చేసి భయపెట్టే కంటే పాత నేరస్థులను తీసుకొని వారిలో పరివర్తనకు కృషి జరుగుతోంది. వారికి ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.2 లక్షలతో కొత్త జీవితం ప్రారంభించేందుకు తోడ్పాటు అందిస్తోంది. చాలామంది ఈ పథకాన్ని వినియోగించుకున్నారు. కొందరిలో మార్పు ఉండటం లేదు. పదేపదే నేరాలకు పాల్పడుతున్న వారి పూర్తి వివరాలు మా వద్ద ఉన్నాయి. త్వరలోనే చర్యలు తీసుకుంటాం.

తెరపై ఈనాడు

దుర్గ: ఫిదా
పరమేశ్వరీ: లై
పూర్ణ: జయ జానకి నాయక
విశ్వరూప: వివిపి 2
మహేశ్వరి: అర్జున్‌రెడ్డి

పాల్వంచలో..

వెంకటేశ్వర: జయ జానకి నాయక
వేణుగోపాల్: వివిపి 2
శాంతి: అర్జున్‌రెడ్డి

భద్రాద్రి రామాలయ వేళలు



ఉదయం 4.30 గంటలకు ఆలయం తలుపులు తెరచి సుప్రభాతం నిర్వహిస్తారు. ఆ తర్వాత ఆరాధన, సేవాకాలం, నివేదన ఉంటుంది. 7 గంటల నుంచి దర్శనాలు ఉంటాయి. ఉదయం 9 గంటలకు నిత్య కల్యాణం ప్రారంభం. మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు తలుపులు మూస్తారు. రాత్రి 9 గంటల వరకు దర్శనాలు ఉంటాయని ఈవో ప్రభాకర శ్రీనివాస్ తెలిపారు.

అభిషేకాలు


ప్రతీ రోజు(ఆదివారం మినహా) భద్రుడి మండపంలో స్వామి వారి పాదాలకు అభిషేకం ఉంటుంది. ఇది ఉదయం 7 నుంచి 8.30 వరకు జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ ఆదివారం మూలవరులకు అభిషేకం జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.1,100. ప్రతీ శుక్రవారం లక్ష్మీతాయారు అమ్మవారి సన్నిధిలో ఉదయం 8.30 నుంచి 9 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ మంగళవారం ఆంజనేయ స్వామి వారికి అభిషేకం ఉంటుంది. ప్రతీ శనివారం నరసింహ స్వామివారి ఆలయంలో ఉదయం 9 నుంచి 10 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100

శాశ్వత సేవలు (పదేళ్లకు పరిమితం)

శ్రీరామ నవమి మినహా దాత కోరిన రోజు స్వామివారి కల్యాణం చేపించవచ్చు. ఇలా ఏడాదికి ఒక రోజు అవకాశం ఉంటుంది. ఇందుకు రూ.10 వేలు చెల్లించాలి. నలుగురికి అన్నదానం చేయదలిస్తే రూ.1116 చెల్లించాలి. శాశ్వత పట్టాభిషేకం చేయించదలిస్తే ఏడాదిలో ఒకసారి పుష్యమి నక్షత్రం రోజున ఈ అవకాశం వర్తిస్తుంది. ఇందుకు రూ.2500 చెల్లించాలి. శాశ్వత వాహన సేవకు రూ.10 వేలు చెల్లించాలి.

భద్రాచలం, న్యూస్‌టుడే

బ్రాయిలర్ ధరలు



వెన్‌కాబ్ (కిలో 1కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం ధర	84
రిటైల్ ధర	99
చికెన్ విత్ స్కిన్	139
చికెన్ స్కిన్‌లెస్	163



సీతారాములవారికి బంగారు పుష్పార్చన

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. అభిషేకం కనులవిందు చేసింది. బంగారు పుష్పాలతో అర్చన చేసిన తీరుకు భక్తులు పులకించిపోయి జైశ్రీరాం అంటూ నీరాజనాలు పలికారు. బంగారంతో తయారైన పుష్పాలను అర్చకులు భక్తిశ్రద్ధలతో రాములవారి పాదాల వద్ద ఉంచి అర్చన చేసి భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. భద్రుడి తపస్సుకు మెచ్చిన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు ఇక్కడ కొలువై దర్శనమిస్తున్నాడని వైదిక పెద్దలు చేసిన ప్రవచనం ఆద్యంతం ఆధ్యాత్మిక సాగరంలో ముంచెత్తింది. వైష్ణవ సంప్రదాయంలో విష్వక్సేనుల వారిని ఆరాధించి పుణ్యాహ వాచనం చేసి కంకణ ధారణ జరిపారు. కన్యాదానం చేసి గోత్రనామాలను చదివి ప్రవరను పఠించారు. మంగళ వాయిద్యాలు మార్మోగుతుండగా ఉప ప్రధానార్చకులు విజయరాఘవన్ నేతృత్వంలో నిత్య కల్యాణ ఘట్టం కమనీయంగా జరిగింది. మాంగళ్యధారణ పరమానందం కలిగించగా తలంబ్రాల వేడుక ఆనందంలో ముంచెత్తింది. దర్బారు సేవ స్వామి వైభవాన్ని రెట్టింపు చేసింది. నేడు రాములవారు ముత్తంగి రూపంలో దర్శనమిస్తారని ప్రధానార్చకులు జగన్నాథాచార్యులు తెలిపారు.



ఈవోతో మాట్లాడుతున్న దివ్యాంగుల సంక్షేమ శాఖ చైర్మన్ వాసుదేవరెడ్డి

భద్రాచలం ఆలయాన్ని దర్శించుకున్న ప్రముఖులు

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి వారి ఆలయాన్ని ఆదివారం ప్రముఖులు దర్శించుకుని పూజలు చేశారు. ఈ నేపథ్యంలో ప్రొటోకాల్ సందడి నెలకొంది. కర్ణాటకకు చెందిన రాజ్యసభ సభ్యులు రంగసాయి రామకృష్ణ, బాలసుబ్రహ్మణ్యం రామాలయాన్ని కుటుంబ సభ్యులతో దర్శించుకుని పూజలు చేశారు. వీరికి అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలకగా అర్చకులు ఆశీర్వచనం అందించారు. ఆలయం చుట్టు ప్రదక్షిణ చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే ఎ.రమేశ్ తన కుటుంబ సభ్యులతో వచ్చి ధ్వజస్తంభం వద్ద ప్రణమిల్లి ప్రధాన కోవెలలో కొలువైన మూలమూర్తులను దర్శించుకున్నారు. అనుబంధంగా ఉన్న ఆంజనేయస్వామివారిని లక్ష్మీతాయారు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ ఛైర్మన్ వాసుదేవరెడ్డి ఆలయాన్ని దర్శించుకోవడంతో ఈవో ప్రభాకర శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ కోవెళ్లను దర్శించుకున్నారు. గోకులంలో గోమాతకు మేతను అందించి ప్రదక్షిణ చేశారు. భక్తితో కొందరు రూపొందించిన భద్రాచలం శ్రీరామదాసు కీర్తనల సీడీలను ఈవోతో పాటు ఏఈవో శ్రావణ్‌కుమార్, ప్రధానార్చకులు సీతారామానుజాచార్యులు, ఎస్సై కరుణాకర్ ఆవిష్కరించి రూపకర్తలను అభినందించారు.



ఆలయాన్ని దర్శించుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే ఎ.రమేశ్

సవాల్‌గా ‘సెమిస్టర్’ విధానం

- డిగ్రీ కోర్సుల్లో సీబీసీఎస్‌కు బాలారిష్టాలు
- పాత పద్ధతిలోనే తరగతుల నిర్వహణ
- ఐచ్ఛిక సబ్జెక్టుల విధానం అమలు లేదు
- ఏడాది పూర్తి చేసుకున్న నూతన విధానం

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఆదేశాల ప్రకారం దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం(సీబీసీఎస్) అమలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో 2016-17 విద్యాసంవత్సరం నుంచి నూతన విధానాన్ని ప్రవేశపెట్టారు. కేయూ పరిధిలో సీబీసీఎస్ ఒక విద్యాసంవత్సరం పూర్తి చేసుకుంది. రెండో సంవత్సరంలోని తొలి సెమిస్టర్ పరీక్షలు వచ్చే నవంబరులో జరగనున్నాయి. అవిభాజ్య ఖమ్మం జిల్లాలో మొత్తం 11ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 65 ప్రైవేటు డిగ్రీ కళాశాలలు ఉన్నాయి.



సీబీసీఎస్ అమలు చేయాల్సింది ఇలా...

- ప్రధాన (కోర్) సబ్జెక్టులతో పాటు ఐచ్ఛికాంశాలు(ఎలక్టివ్ సబ్జక్ట్స్), నైపుణ్యాలు పెంపొందించే వివిధ సర్టిఫికెట్ కోర్సుల్లో విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలి.
- విద్యార్థికి ఆసక్తి ఉన్న సబ్జక్టులను నేర్పించాలి. అంటే బీఏ, బీకాం, బీజడ్‌సీ విద్యార్థులు ఐచ్ఛికంగా గణితాన్ని ఎంచుకుంటే, వారికి ఆసబ్జెక్టు పీరియడ్ కేటాయించి పాఠ్యాంశాలు బోధించాలి.
- ఇంటర్నల్ ఎగ్జామ్స్, ప్రాక్టికల్ పరీక్షలు, సెమినార్లు పకడ్బందీగా నిర్వహించాలి.

నూతన విధానంతో ప్రయోజనాలు...

- విద్యార్థులు ప్రతి సెమిస్టర్‌లోనూ తమకు ఇష్టమైన ఒక సబ్జెక్టును ఎంచుకోవచ్చు.
- విదేశాల్లో విద్య, ఉద్యోగ అవకాశాలు వెతుక్కునే సమయంలో గందరగోళం ఉండదు.
- కోర్సు మధ్య కాలంలో వివిధ విశ్వవిద్యాలయాల్లో, రాష్ట్రాల్లో బదిలీ ప్రవేశం సులభమవుతుంది.
- గ్రేడ్ విధానంతో విద్యార్థులపై మార్కుల ఒత్తిని నిరోధించవచ్చు

ప్రస్తుతం అమలు జరుగుతోంది ఇలా....

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో అధిక శాతం కళాశాలలు సీబీసీఎస్ విధానం పూర్తి స్థాయిలో అమలు చేస్తున్న దాఖలాలు లేవు. విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో ఎక్కువ శాతం పాత పద్ధతిలోనే పాఠ్యాంశాలు బోధిస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రధాన సబ్జెక్టులకే బోధనా తరగతులు

కేయూ పరిధిలోని కళాశాలల్లో ప్రధాన(కోర్) సబ్జెక్టులకు మాత్రమే కాల నిర్ణయ పట్టికలో పీరియడ్లు కేటాయిస్తున్నారు. ఎక్కువ శాతం డిగ్రీ కళాశాలల్లో ఎబిలిటీ ఎన్‌హ్యాన్స్‌మెంట్ కంపల్సరీ కోర్సు(ఏఈసీసీ) సబ్జెక్టుల తరగతులు నిర్వహించటం లేదు. మొదటి సెమిస్టర్‌లో ఉన్న ‘ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్’ రెండో సెమిస్టర్‌లో ఉన్న ‘జెండర్ సెన్సిటైజేషన్’, మూడో సెమిస్టర్‌లో ఉన్న ‘కమ్యూనికేషన్ స్కిల్స్’ వంటివి ఏఈసీసీ సబ్జెక్టుల పాఠ్యాంశాల బోధన కరవైంది. ఈసబ్జెక్టులకు ఇచ్చే రెండు క్రెడిట్‌లు కూడా విద్యార్థుల గ్రేడ్ పాయింట్స్ యావరేజ్ లెక్కింపులో పరిగణనలోకి వస్తాయి.

ఉత్తీర్ణతకు కనీస మార్కులు 40

ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టంలో ఉత్తీర్ణత పొందటానికి సబ్జెక్టులో కనీసం 40మార్కులు సాధించాలి. డిగ్రీ ఇయర్‌వైజ్ సిస్టం(సెమిస్టర్ విధానం ప్రవేశ పెట్టక ముందు) ఉత్తీర్ణతకు కనీస మార్కులు 35 మాత్రమే. అంతే కాక పదోతరగతి, ఇంటర్మీడియట్‌లో కూడా ఉత్తీర్ణతకు కనీస మార్కులు 35మాత్రమే. సీబీసీఎస్ విధానం అమలు తర్వాత కాకతీయ విశ్వవిద్యాలయం తొలిసారి డిసెంబరు 2017లో నిర్వహించిన మొదటి సెమిస్టర్ పరీక్షల్లో బీఏలో 20.73శాతం, బీకాంలో 31.56శాతం, బీఎస్సీలో 32.78శాతం, లాంగ్వేజెస్‌లో 17.14 శాతం, బీబీఎంలో 48.93శాతం ఉత్తీర్ణులయ్యారు. రెండో సెమిస్టర్ ఫలితాలు ఇంత వరకు విడుదల కాలేదు. రెండో సెమిస్టర్‌లో ఉత్తీర్ణత శాతం మొదటి సెమిస్టర్ కంటే మరింత తక్కువగా ఉండొచ్చని ఇటీవల జవాబు పత్రాల మూల్యాంకనం చేపట్టిన అధ్యాపకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

అంతర్గత ప్రయోగ పరీక్షల నిర్వహణ అంతంత మాత్రమే

ప్రతి సెమిస్టర్‌లో రెండు దఫాలుగా అంతర్గత పరీక్షలు నిర్వహించాలి. సమయాభావం వల్ల కొన్ని కళాశాలలు ఒక సారి మాత్రమే అంతర్గత పరీక్షలు నిర్వహిస్తుండగా, కొన్ని కళాశాలల్లో నిర్వహించకుండానే మార్కులు ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మొదటి, మూడు, ఐదో సెమిస్టర్ ప్రయోగ పరీక్షలకు విశ్వవిద్యాలయం నుంచి పరిశీలకులు వస్తున్న దాఖలాలు లేవు. ఫలితంగా విద్యార్థులు ల్యాబ్స్ చేయటం లేరు. అయా సెమిస్టర్ల ప్రయోగ పరీక్షలు అంతంత మాత్రంగానే నిర్వహిస్తున్నారు.

గ్రేడ్ పాయింట్స్

సీబీసీఎస్‌లో ప్రతి సబ్జెక్టులో విద్యార్థులు సాధించిన మార్కులను గ్రేడ్ పాయింట్ల రూపంలోకి మారుస్తారు. ఈవిధానంలో మార్కులు ప్రకటించరు. ఒక సబ్జెక్టులో 90-100మధ్య మార్కులు తెచ్చుకున్న విద్యార్థులందరికీ 10గ్రేడ్ పాయింట్స్ ఇస్తారు.

- ఒక సెమిస్టర్‌లో అన్ని సబ్జెక్టులలో విద్యార్థి పొందిన గ్రేడ్ పాయింట్లతో సెమిస్టర్ గ్రేడ్ పాయింట్ యావరేజ్(ఎస్‌జీపీఏ) లెక్కిస్తారు. ప్రతి సెమిస్టర్‌లో అంతకు ముందు విద్యార్థి రాసిన అన్ని సెమిస్టర్ పరీక్షల ఎస్‌జీపీఏలతో క్యుములేటివ్ గ్రేడ్ పాయింట్ యావరేజ్(సీజీపీఏ) లెక్కిస్తారు.
- పట్టికలో విద్యార్థి సాధించిన క్రెడిట్ ఇండెక్స్ మొత్తం 164ను సబ్జక్టు మొత్తం క్రెడిట్స్22తో భాగించగా(164/22) వచ్చేది విద్యార్థి పొందిన ఎస్‌జీపీఏ(7.45) అవుతుంది.
- క్యుములేటివ్ గ్రేడ్ పాయింట్ యావరేజస్(సీజీపీఏ): విద్యార్థి పూర్తి చేసిన అన్ని సెమిస్టర్‌ల గ్రేడ్ పాయింట్స్ ఆధారంగా ఇది లెక్కిస్తారు. ఉదాహరణకు మూడో సెమిస్టర్ తర్వాత, మూడు సెమిస్టర్లలో సాధించిన మొత్తం క్రెడిట్ ఇండెక్స్‌ను మూడు సెమిస్టర్ల సబ్జక్టు మొత్తం క్రెడిట్స్‌తో భాగించగా విద్యార్థి క్యుములేటివ్ గ్రేడ్ పాయింట్ యావరేజ్(సీజీపీఏ) వస్తుంది.



సెప్టెంబరు 1న ధర్నాను జయప్రదం చేయాలి

కొత్తగూడెం విద్యావిభాగం, న్యూస్‌టుడే: వేతన జీవుల ఉద్యోగ విరమణ అనంతరం సమాజంలో గౌరవంగా జీవించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నాయకుడు సాధినేని పూర్ణచందర్‌రావు అన్నారు. ఆదివారం జీహెచ్‌ఎస్ పాతకొత్తగూడెం పాఠశాలలో నిర్వహించిన యూఎస్‌పీసీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 2014 తరువాత నియామకం పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులందరికి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని(సీపీఎస్) రద్దుచేసి పాత విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలకనుగుణంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ తీసుకొని కేంద్రంతో చర్చించాలని, అవసరం మేరకు శాసనసభలో సీపీఎస్ రద్దుకు తీర్మానం చేయడానికి ఉపక్రమించాలన్నారు. పీఎఫ్‌ఆర్‌డీఏ చట్టంలో సీపీఎస్‌ను తప్పనిసరిగా అమలు చేయాలని చట్టంలో లేదని గుర్తుచేశారు. సెప్టెంబరు 1న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాకు సంఘాలకు అతీతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎస్‌టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జపాన్‌రావు, యూఎస్‌పీసీ జిల్లా నాయకులు ఎం.రామాచారి, ఎస్.వెంకటేశ్వర్లు, ఎన్.వెంకటేశ్వర్లు, ఎన్.కృష్ణ, పి.సత్యనారాయణ, జె.రాంబాబు, కె.వెంకటేశ్వర్లు, టి.శ్రీనివాసరావు, ఎం.కృష్ణ, శ్యాం, ప్రసాద్, నటరాజ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యూఎస్‌పీసీ రాష్ట్ర నాయకుడు పూర్ణచందర్‌రావు

29న ‘గూడెం’లో 3కె రన్

కొత్తగూడెం విద్యావిభాగం, న్యూస్‌టుడే: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెంలో 3కె రన్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.మహీధర్ తెలిపారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే క్రీడా దినోత్సవంలో భాగంగా ఈ నెల 29న ఉదయం 7గంటలకు రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి పరుగు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని క్రీడా అసోసియేషన్స్ ప్రతినిధులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనాలన్నారు.



జలపాతం.. జనారణ్యం

వాజేడు, న్యూస్‌టుడే: బొగత జలపాతం.. జనారణ్యాన్ని తలపిస్తోంది.. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో జలపాతం ఉద్ధృతితో ఉప్పొంగి ప్రవహిస్తోంది. ఇది ఏర్పడిన చీకుపల్లివాగుకు వరద తాకిడి పెరిగిన విధంగానే జలపాతం సందర్శనకు పర్యాటకుల తాకిడి పెరిగింది. దట్టమైన అడవిలో సందర్శకులను విపరీతంగా ఆకర్షిస్తున్న బొగత జలపాతం తిలకించేందుకు వర్షంలోనూ తరలివస్తున్నారు. పర్యాటకులతో దట్టమైన అటవీ ప్రాంతం జనారణ్యాన్ని తలపిస్తోంది. ఆదివారం పరిసరాలు సందర్శకులతో నిండిపోయాయి. ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న జలపాతం నీటి తుంపర్లు పొగమంచులా పర్యాటకులను కప్పేస్తోంది. రాతి కట్ట పైనుంచి వరద నీరు ప్రవహిస్తోంది. రాళ్ల పైనుంచి తెల్లని వరదనీరు ప్రవాహంలో స్నానాలు చేసేందుకు పర్యాటకులు ఉల్లాసంగా గడిపేందుకు తహతహలాడుతున్నారు. వరద ఉద్ధృతి ఎక్కువగా ఉండటంతో ప్రవాహం లోపలికి వెళ్లకుండా పర్యాటకులను నిలువరించేందుకు అటవీ సిబ్బంది తంటాలు పడుతున్నారు. జలపాతం నుంచి వస్తున్న వరద ప్రవాహాన్ని తిలకించిన పర్యాటకులు ఉత్సాహంతో వరద నీటిలో కేరింతలు కొడుతున్నారు.



అండర్ 14, 19 క్రికెట్ ఎంపికలు

పాల్వంచ పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ యూత్ క్రికెట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, 19లకు ఎంపికలు జరుగుతున్నట్లుగా ఆ సంఘ కార్యదర్శి ఎమ్బీకే చౌదరి ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 29న స్థానిక ఇందిరా ప్రియదర్శిని పాఠశాల క్రీడా మైదానం ఎంపికలు జరగనున్నట్లు చెప్పారు. పోటీల్లో పాల్గొనేవారు తమ స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డుతో పాల్గొనలన్నారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

కూరగాయల ధరలు(కిలో రూ.ల్లో)

భద్రాచలం: ఉల్లిపాయలు 35, టమాట 50, అల్లం 60, బెండకాయలు 40, దొండకాయలు 40, పచ్చి మిరప 50, బంగాళదుంపలు 20, వంకాయలు 40, క్యారెట్ 60, క్యాబేజీ 30, మునగకాయ మూడు 10, చింతపండు 100, చేమదుంపలు 40, ఆనప 15.

ప్రయాణ వేదన.. అరణ్య రోదన



వెంకటాపురం నుంచి మల్లాపురం వెళ్లే ప్రధాన మార్గం సొగసు చూడరూ..

★ అత్యవసరమైనా అరచేతుల్లోనే ప్రాణాలు ★ గిరిజనానికి ఇంకెన్నాళ్లు ఈ దారిద్ర్యం

దశాబ్దాలు క్షణాల్లా గడిచిపోతున్నాయి.. ప్రపంచాన్ని కాలరథం శరవేగంగా తీసుకుపోతోంది.. పట్టణాల్లో అంగుళం అంగుళం అభివృద్ధి వైపు అడుగులేస్తుంటే.. పాలకులు ఉద్ధరిస్తున్నామని చెబుతున్న ఏజెన్సీ ప్రాంతాలు ప్రగతిలో ఇంకా వెనకెనక్కి నడుస్తున్నాయి.. కాలప్రవాహం గిరిపుత్రుల జీవితాల్లో మార్పు తీసుకురాకుండా తన దారిన తాను సాగిపోతోంది.. నిధులైతే కేటాయిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం అవి గిరిజనానికి ఎంతవరకు చేరుతున్నాయనేది మాత్రం చూసే ఓపిక లేకపోతోంది... గిరిజనం ముంగిట్లోకి అభివృద్ధి సొబగులు తీసుకెళ్లేందుకు ఉప ప్రణాళిక పేరుతో ప్రత్యేకమైన నిధులు ఉన్నా ఇంకా మన్యంలోని పల్లెలకు అమావాస్య నిశి తొలగిపోవడం లేదు. ఇలాంటి ఓ రెండు పల్లెల ప్రయాణ వేదన అరణ్య రోదనగానే మారుతోంది. నడకే నరకయాతనగా ఉన్న దారిద్ర్యంపై కథనం..

వెంకటాపురం, న్యూస్‌టుడే



కంకలవాగు ఉప్పొంగితే గిరిజనులకు రాకపోకలు స్తంభించినట్లే..!

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి పాటుపడుతున్నామని అధికారులు, ప్రజాప్రతినిధులు చెబుతున్న మాటలకు.. వాస్తవ పరిస్థితులకు పొంతన కుదరడం లేదు. వెంకటాపురం మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న మల్లాపురం, కర్రివానిగుంపు గిరిజన పల్లెలకు వెళ్లే మార్గమే చిత్తశుద్ధిని వెక్కిరిస్తోంది. మేజర్ పంచాయతీలో భాగంగా పట్టణానికి కేవలం 5 కి.మీ దూరంలో ఉన్న మల్లాపురంలో 80, కర్రివానిగుంపులో 30 గిరిజన కుటుంబాలు రెక్కల కష్టాన్ని నమ్ముకుని బతుకెల్లదీస్తున్నాయి. దశాబ్దాల నుంచి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని సుమారు 350 మంది జనాభా నివసిస్తున్నారు. పట్టణానికి చేరువలోనే ఉన్నా ఇక్కడ అభివృద్ధి మంత్రం 'పల్లేరు'ను తలపిస్తోంది. రవాణాతో పాటు ఇతర రంగాల అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేకంగా ఐటీడీఏ రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా ఈ పల్లెలకు రహదారి సదుపాయం కలగానే మారింది.

కాలినడకకు సహకరించని రహదారులు

రవాణా మార్గం మెరుగుపడితేనే పల్లెల్లో జీవన ప్రమాణాలు వృద్ధి చెందుతాయనే ప్రభుత్వం ఆశయం ఈ గిరి పల్లెల్లో నీరుగారింది. అధికారుల పట్టింపులేమి, ప్రజాప్రతినిధుల శీతకన్నుతో రెండు గ్రామాలను 'దారి'ద్ర్యం వెంటాడుతోంది. వెంకటాపురం నుంచి ఆయా గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి మొదలు పల్లెల్లోని వీధులన్నీ కాలినడకకు సహకరించని దారులుగా మారాయి. ప్రతీ పల్లెల్లో సిమెంటు, తారుదారులను నిర్మిస్తున్నామని అధికారులు చెబుతున్నా మట్టిదారులపైనే ఇక్కడి గిరిజనులు కష్టాలు పడుతున్నారు. వానాకాలమైతే నడక నాట్యం చేయాల్సిన దైన్య స్థితి దాపురించింది. ప్రధాన రహదారిని ఏళ్ల కిందటనే మెటల్ మార్గంగా మార్చినా నిత్యం ట్రాక్టర్లు, వాహనాల రాకపోకలతో అడుగుకో గుంత ఏర్పడి ప్రయాణం నరకయాతనగా మారింది. ప్రస్తుతం ఎక్కడికక్కడ ఛిద్రమై మొనతేలిన రాళ్లపై కష్టంగానే కాలినడకను కొనసాగించాల్సిన వస్తోంది. మల్లాపురం సమీపంలోని అటవీ ప్రాంతంలో రూ.కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టిన పాలెంవాగు మధ్యతరహా జలాశయం పూర్తైతే అందులో భాగంగానే రహదారిని అభివృద్ధి చేస్తారంటూ పాలకులు, అధికారులు కాలం వెల్లదీస్తున్నారే తప్ప రవాణా వెతలను పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఈ మార్గమే ఇలా ఉంటే గ్రామంలోని అంతర్గత దారులు బురదమయంగా మారాయి.

అత్యవసరమైనా తప్పని అవస్థలు

రోగమొచ్చినా, రొప్పొచ్చినా రవాణా మార్గం అధ్వానంగా ఉండటంతో గ్రామంలోని ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు వెళ్లని పరిస్థితి నెలకొంది. నడక మార్గంలోనో, ఎడ్లబండ్లు, ద్విచక్రవాహనాలపై రోగులను దవాఖానాకు తీసుకురావాల్సి వస్తోందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల కిందట మూగజీవాలకు సుస్తీ చేసి ప్రాణాలు కోల్పోతున్నాయని అధికారులకు సమాచారం ఇచ్చినా కనీసం చూడలేదని తెలిపారు. దీంతో పదుల సంఖ్యలోనే చనిపోయినట్లు చెప్పారు. దీనికి తోడు భారీగా వర్షం కురిస్తే కంకలవాగు ఉప్పొంగి గ్రామాలకు రాకపోకలు స్తంభిస్తాయి. ఇదే మార్గంలో ఉన్న మూడు పైపు కల్వర్టులు ఛిద్రమై గొట్టాలు బయటికి వచ్చాయి. ఆయా ప్రాంతాల్లో వర్షపు నీరు రహదారులపైనే ప్రవహిస్తోంది. గర్భిణులు, వృద్ధులకు అత్యవసర సేవలు అవసరమొస్తే ప్రభుత్వ వాహనాలకు సమాచారం ఇస్తే రహదారి బాగోలేకపోవడంతో గ్రామంలోకి రాలేమంటున్నారని గిరిజన మహిళలు పేర్కొంటున్నారు. రాత్రులైతే విషకీటకాల నడుమ నరకయాతన పడుతున్నామని వాపోతున్నారు.

మా గోడు వినిపించుకునేదెవరు?: మడకం పాపారావు, మల్లాపురం



దశాబ్దాల కాలంగా ఇక్కడ నివసిస్తున్నాం. అడవి తల్లిని, పోడు వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్నా మా వెతలు పట్టించుకునే నాథుడే కరవయ్యారు. రహదారి దుస్థితిపై అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నో పర్యాయాలు మొరపెట్టాం. ఇదిగో అదిగో అంటూ కాలం వెల్లదీస్తున్నారే తప్ప బాధలు తీర్చడం లేదు. దారితో పాటు అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలను పట్టించుకోవాలి.

రహదారిపై నిత్యం శోకమే: ఎలకం సావిత్రి, మల్లాపురం



చినుకురాలిందంటే చాలు రహదారిపై నిత్యం శోకమే. కనీసం ద్విచక్ర వాహనం సైతం కదలని పరిస్థితి. ప్రతీ పనికి మండల కేంద్రానికి వెళ్లాల్సిందే. రేయింబవళ్లు ఇబ్బందులు పడుతున్నాం. గత ఏడాది గర్భిణి ప్రసవ వేదనతో బాధపడుతుంటే 108 వాహనానికి సమాచారం ఇచ్చాం. రహదారి బాగోలేదు. కి.మీ దూరంలో ఉన్న రాచపల్లికి తీసుకురావాలంటే ఎడ్లబండిపై తీసుకెళ్లాం. ఇలాంటి వెతలు ఎన్నో. ఐటీడీఏ అధికారులే పట్టించుకోవాలి.

పంచాయతీల విలీనంపై ఒక్కరోజు నిరాహార దీక్ష

భద్రాచలం అంబేడ్కర్ సెంటర్, న్యూస్‌టుడే: విభజనతో ఆంధ్రాలో కలిసిన ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణ భద్రాచలంలో కలపాల్సిందేనని పలువురు నాయకులు ముక్తకంఠంతో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం భద్రాచలంలో బహుజన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఏవీ రావు, చేపట్టిన ఒక్కరోజు నిరాహార దీక్షలో పలువురు నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అనంతరం వారు మాట్లాడుతూ.. ఐదు గ్రామ పంచాయతీలు ఆంధ్రాలో కలపడం వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం కలిగిందని అన్నారు. తిరిగి తెలంగాణలో కలపడం ద్వారా అభివృద్ధి సాధ్యమన్నారు. గ్రామ పంచాయతీల విలీనంపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, లేకుంటే దిల్లీ జంతర్ మంతర్ వద్ద బహుజన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో దీక్షలు చేపడతామన్నారు. సుబ్బారావు, తిరపతిరావు, రాజేశ్, జగదీశ్, పాల్‌రాజ్, శేఖర్ తదితరులు మద్దతు తెలిపారు. ధర్మయ్య, ధన్‌రెడ్డి, విజయ్‌కుమార్, రాము, నవీన్, రమాదేవి తదితరులు దీక్షలో పాల్గొన్నారు.



దీక్షను ప్రారంభిస్తున్న నాయకులు

ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్న ప్రభుత్వం

సీపీఎం జిల్లా కార్యదర్శి కాసాని ఐలయ్య

చర్ల, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను తెరాస ప్రభుత్వం గాలికొదిలేస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి కాసాని ఐలయ్య ఆక్షేపించారు. స్థానిక బీఎస్ రామయ్య భవన్లో ఆదివారం మండల కార్యదర్శి రాయపూడి ఏసురత్నం అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలు ప్రభుత్వ నిర్వాకం వల్ల వారికి అందకుండా పోతున్నాయని ఆరోపించారు. మండల కేంద్రాల్లో అంతర్గత రహదారులు అధ్వానంగా మారినా ఈ రహదారుల నిర్మాణాలకు నిధులు కేటాయించలేని పరిస్థితుల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ప్రతీ పేదోడికి రెండు పడక గదుల ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. చర్లలో డిగ్రీ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేయాలని, వద్దిపేట చెక్‌డ్యామ్‌కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం ఆ భూములను లాక్కొనే కుట్రకు పాల్పడుతోందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్‌లో మరిన్ని ఉద్యమాలు చేపడతామని అన్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు, అన్నవరపు కనకయ్య, యలమంచి రవి కుమార్, అంకా వెంకట్, కారం నరేశ్, ముదిండి రాంపండు, కోటి ముత్యాలరావు, నాగరత్నం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఐలయ్య

లడ్డూ ధరలు కాదు... ఆదాయ మార్గాలు పెంచాలి

భద్రాచలం అంబేడ్కర్ సెంటర్, న్యూస్‌టుడే: భద్రాద్రి రామయ్య ఆదాయ మార్గాలు పెంచడానికి ప్రయత్నించాలి కానీ.. భక్తులు అమితంగా ఇష్టపడే పవిత్ర లడ్డూ ప్రసాదాల ధరలు పెంచడం సరి కాదని భద్రాది రెవెన్యూ డివిజన్ ప్రజా పరిరక్షణ సమితి గౌరవ అధ్యక్షుడు మారేడు శివాజీ, ప్రధాన కార్యదర్శి పిలకా రాము అన్నారు. ఆదివారం భద్రాచలం పాత మార్కెట్, ఆ సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం భద్రాచలానికి విభజనతో అన్ని విధాలుగా నష్టం జరిగిందని దేవస్థానంలో చేస్తున్న ఇలాంటి చర్యల వల్ల ఆదాయం కన్నా నష్టమే ఉంటుందని అన్నారు. రవి, కృష్ణారెడ్డి, పిలకా లక్ష్మణ్‌రెడ్డి, నిర్మాలానందం, రౌతు కృష్ణ, నవీన్ ఝాన్సీ లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ భద్రాద్రి మొక్కలను ధ్వంసం చేసిన దుండగులు

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: భద్రాచలంలో చాలాకాలంగా మొక్కలు నాటి వాటిని కాపాడుతూ పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో నాటిన కొన్ని మొక్కలను కొందరు దుండగులు శనివారం రాత్రి ధ్వంసం చేశారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు పక్కన ఉన్న మొక్కలను ధ్వంసం చేశారు. గ్రీన్ భద్రాద్రి నిర్వాహకులు సుమారు 6 అడుగులపై ఎత్తుగల మొక్కలను ప్రత్యేకంగా కడియం నుంచి తీసుకు వచ్చి నాటి ట్రీగార్డులు ఏర్పాటు చేశారు. పట్టణంలోని బ్రిడ్జి సెంటరు నుంచి ప్రధాన రహదారి పక్కన నాటించారు. పట్టణంలో ఈ సంవత్సరం సుమారు 200 మొక్కలను నాటారు. ఒక్కో దాన్ని భద్రాచలం తీసుకువచ్చి నాటడానికి రూ.600 ఖర్చు చేశారు. భద్రాచలానికి హరితవనంల తీర్చిదిద్దాలని పట్టణంలోని ప్రజాప్రతినిధులు అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్టాండు ఎదురుగా రోడ్డులో దుండగులు విరిచి పడేసిన గ్రీన్ భద్రాద్రి మొక్కలు

వీహెచ్‌పీ బలోపేతానికి కృషి

కొత్తగూడెం సాంస్కృతికం, న్యూస్‌టుడే: జిల్లాలో విశ్వహిందూ పరిషత్ బలోపేతానికి నాయకులు మరింత కృషి చేయాలని అఖిలభారత సహకార్యదర్శి సత్యంజీ అన్నారు. ఆదివారం కొత్తగూడెంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ, యువజన కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా జిల్లాలో వీహెచ్‌పీ బలోపేతానికి చర్యలు చేపట్టాలని సూచించారు. అక్టోబరు 16న వీహెచ్‌పీ అంతర్జాతీయ అధ్యక్షుడు ప్రవీణ్‌భాయ్ తొగాడియా కొత్తగూడెం వస్తున్నారని తెలిపారు.



నిర్వహణ లోపం.. విధులకు ఆటంకం

కరెంటు నిలిస్తే పనులకు గ్రహణమే! ★ చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు

వెంకటాపురం, న్యూస్‌టుడే

వెంకటాపురం మండల విద్యా వనరుల కేంద్రం నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. ఓ పైపు ప్రభుత్వం విద్యా వ్యవస్థను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దుతుండగా ఇక్కడ సదుపాయాలు వెక్కిరిస్తున్నాయి. పాఠశాలలు, విద్యార్థులు, నిధుల వ్యయం వంటి ప్రతీ అంశాలను అంతర్జాలం ద్వారానే చేపట్టినా ఈ కార్యాలయంలో విద్యుత్తు సరఫరా నిలిస్తే పనులకు గ్రహణం పడుతోంది. ప్రత్యామ్నాయ విద్యుత్తు సరఫరాకు ఏళ్ల కిందట సరఫరా చేసిన ఇన్వర్టర్ బ్యాటరీ మరమ్మతులతో మూలన పడింది. ఏడాదిగా ఇక్కడ పనులకు అంతరాయం కలుగుతూనే ఉంది. జిల్లా యంత్రాంగానికి అవసరమైన నివేదికలను ప్రతీ రోజూ అంతర్జాలం ద్వారానే పంపాల్సి ఉంది. ఇటీవల ప్రతీ విద్యార్థి వివరాలను ఆధార్ సంఖ్యతో అనుసంధానం చేసి అంతర్జాలంలో అప్‌లోడ్ చేయాలని ప్రభుత్వం సూచించింది. పాఠశాలలకు ఏటా మంజూరవుతున్న నిధుల వ్యయాలకు సంబంధించిన దస్త్రాలను సైతం ఇకపై కంప్యూటర్‌లోనే నిక్షిప్తం చేస్తున్నారు. ఇలా ప్రతీ పని అంతర్జాలం ద్వారానే చేపడుతుండటంతో కరెంటు సరఫరా అత్యావశ్యకంగా మారింది. ఏడాదిగా ఇక్కడ ఇన్వర్టర్ బ్యాటరీలు పని చేకపోవడంతో స్థానికంగా కరెంటు సరఫరా ఆగితే పనులకు ఆటంకం కలుగుతుంది. ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పనులను వెలగబెట్టాల్సిన పరిస్థితి దాపురించింది. ఎంఆర్‌సీ నిర్వహణకు ఏటా ప్రభుత్వం రూ.80 వేలకు పైగా నిధులను విడుదల చేస్తున్నా సదుపాయాల మెరుగుపై బాధ్యులు శ్రద్ధ చూపకపోవడం పట్ల విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి ఇన్వర్టర్ బ్యాటరీలను బాగు చేయిస్తేనే ఇక్కడ పనులు వేగంగా జరిగే అవకాశం ఉంది. ఈ విషయాన్ని ఎంఈవో వీరభద్రరావును ప్రశ్నించగా ఏడాదిగా పని చేయడం లేదన్నారు. మరమ్మతుల విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని చెప్పారు.



మరమ్మతులకు గురైన ఇన్వర్టర్ బ్యాటరీలు

స్వయం పాలనకు వ్యతిరేకంగా గిరిజన సంక్షేమశాఖ: జీఎస్పీ

చర్ల, న్యూస్‌టుడే: స్వయం పాలనకు వ్యతిరేకంగా గిరిజన సంక్షేమశాఖ పని చేస్తోందని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ ఆక్షేపించారు. ఆదివారం ఇక్కడ గణేశ్‌నగర్లో జరిగిన ఇర్పా ప్రకాశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వయం పాలన విధానాలకు మెరుగులు దిద్దాల్సిన గిరిజన సంక్షేమశాఖ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. స్వయం పాలనను హరించేలా జీవో నంబరు 54ను రూపొందించడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. గిరిజన విద్యార్థులకు రాజ్యాంగ హక్కులను బోధించి చైతన్యపరచాల్సిన బాధ్యత ఐటీడీఏపై ఉందని అన్నారు. దీన్ని రద్దు చేసేందుకు జీఎస్పీ పోస్టుకార్డు ఉద్యమం చేస్తుందని అన్నారు. నాయకులు బీరబోయిన శేఖర్, తాటి నాగరాజు, మడకం రాము, వాసం చొక్కారావు, గొంది లీలా ప్రసాద్, సంతోశ్ కుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



జీవో 54 కాపీలను దహనం చేస్తున్న జీఎస్పీ నాయకులు

జీవో 54 కాపీలు దహనం చేసి నిరసన

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: గిరిజన మాతృ సంస్థలోనే గిరిజనుల స్వయం పాలనకు చుక్కెదురవడం దురదృష్టకరమని రాజ్యాంగం ప్రసాదించిన స్వయం పాలనను అడ్డుకోవడం కోసం రాజకీయ పార్టీలు, జీవో 54ను దొడ్డిదారిన రూపొందించి గిరిజనులపై దొంగదెబ్బకు కుట్ర పన్నారని జీఎస్పీ రాష్ట్ర కన్వీనర్ సోందె వీరయ్య అన్నారు. పట్టణంలోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట జీవో 54 రద్దుకోరుతూ జీఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 7వ రోజుకు చేరుకున్నాయి. జీవీఎస్పీ నిరసనకారులు జీవో 54 కాపీలను దహనం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. జీవో 54 రద్దు కోసం కోసం రాజీలేని పోరాటం కొనసాగించాలని సోందె వీరయ్య పిలుపునిచ్చారు. దీక్షలలో కవిత, సాయి దీప్తి, మాధురి, గాయత్రి, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

విజయ బ్యాంకు శాఖ ప్రారంభం

భద్రాచలం అంబేడ్కర్ సెంటర్, న్యూస్‌టుడే: భద్రాచలం పట్టణం చర్ల రోడ్‌లో విజయా బ్యాంకు నూతన శాఖను ముఖ్య అతిథిగా విచ్చేసిన జీవిత బీమా శాఖ నిర్వహణాధికారి తిలక్ శనివారం రాత్రి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మేనేజరు లీలా కృష్ణ మాట్లాడుతూ.. పట్టణ ప్రజలు ప్రస్తుతం పట్టణంలో ఉన్న వాణిజ్య బ్యాంకులకు దీటుగా సాంకేతిక, మెరుగైన సేవలను ఖాతాదారులకు అందిస్తామని తెలిపారు. లాకర్ సదుపాయంతో పాటు, వాహన, బంగారు నగలపై రుణ సౌకర్యం ఏర్పాటు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి శంకర్, గౌతమ్, ఠాగూర్ ప్రసాద్, సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బ్యాంకును ప్రారంభిస్తున్న ఎల్ఐసీ మేనేజరు తిలక్

వరద నీటిలో పర్యాటకుడి మునక

రక్షించిన రెస్క్యూ టీమ్

వాజేడు, న్యూస్‌టుడే: పర్యాటకుల అత్యుత్సాహం అధికారులకు వణుకు పుట్టిస్తోంది.. వరద నీటిలో లోపలికి వెళ్లరాదంటూ అటవీ సిబ్బంది, రెస్క్యూ టీమ్ సభ్యులు పదే పదే హెచ్చరిస్తున్నా ప్రయోజనం లేకపోతోంది. జలపాతంలో ఆదివారం ఓ పర్యాటకుడు అత్యుత్సాహంతో వరద నీటిలో ముంపునకు గురి కావడంతో అప్రమత్తమైన రెస్క్యూ టీమ్ సభ్యులు వరదలో దూకి రక్షించిన సంఘటన పర్యాటకులను ఆందోళనకు గురి చేసింది. జలపాతంలో పర్యాటకులు ఉల్లాసంగా స్నానాలు చేస్తున్న సమయంలో విశాఖపట్టణానికి చెందిన పర్యాటకుడొకరు వరద నీటిలో స్నానం చేస్తూ వరదలో కొట్టుకుపోతుండడాన్ని గుర్తించిన పర్యాటకులు అరుపులతో రెస్క్యూ టీమ్ సభ్యులు వరదలో దూకి రక్షించారు.

★ **అభినందించిన ఎకో టూరిజం అధికారి:** బొగత జలపాతం వరదనీటి ప్రవాహంలో మునిగిపోతున్న పర్యాటకుడిని రక్షించిన రెస్క్యూ టీమ్ సభ్యులు కొప్పునాతి పెద్దశ్రీను, చిన్న శ్రీను, ధర్మేంద్రలను ఎకో టూరిజం అధికారి సుమన్ అభినందించారు. సంఘటన జరిగిన సమయంలో ఆ ప్రదేశంలో పర్యాటకుల రాకపోకలను గమనిస్తున్న సుమన్ వరదనీటిలో పర్యాటకుడిని రక్షించిన తీరును మెచ్చుకున్నారు.



రెస్క్యూ టీమ్ సభ్యులను అభినందిస్తున్న ఎకో టూరిజం అధికారి సుమన్

బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలి

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని లక్ష్మీనగరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం అనుబంధ గిరిజన సంఘం సమావేశం జరిగింది. ఎస్టీ సెల్ మండలశాఖ అధ్యక్షుడు కల్లూరి రవికుమార్ మాట్లాడుతూ.. గిరిజన సంఘాల పేర్లు చెప్పుకొని కొంతమంది నాయకులు బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గిరిజన సంఘాలు సంప్రదాయాలను, మనోభావాలు కాపాడేలా ఉండాలని, బ్లాక్ మెయిల్ చేసి పబ్బం గడుపుకొనేలా ఉండకూడదని అన్నారు. తెదేపా ఎస్టీ సెల్ నాయకులు కల్లూరి గంగరాజు, కల్లూరి వేణు, గోపాలరావు, అనీల్, శ్రీరాములు, వీరాస్వామి పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

భద్రాచలం అంబేడ్కర్ సెంటర్, న్యూస్‌టుడే: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కేజీబీవీలో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలపై నేడు సోమవారం(ఆగస్టు 28)న టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరు కార్యాలయం ఎదుట ధర్నా చేయనున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.రాజు ఆదివారం తెలిపారు. భద్రాచలం స్థానిక యూటీఎఫ్ భవనంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.వెంకటేశ్వర్లు అధ్యక్షతన భద్రాచలం, దుమ్ముగూడెం, భూర్గంపాడు మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాజు మాట్లాడుతూ.. కస్తూర్బా బాలికల పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు వేతనాలు సరిగా చెల్లించడం లేదన్నారు. ఉపాధ్యాయుల్లో ఎక్కువ మంది మహిళలే ఉన్నందున వారికి ప్రసూతి సెలవుల సమయంలో జీతాలు చెల్లించాలన్నారు. కేజీబీవీలో పని చేసే ఇతర ఉద్యోగులకు వేతనాలు పెంచాలని, మహిళలకు వేతనంతో కూడిన ఆరు నెలలు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు. వేసవి సెలవులు, హెల్త్ కార్డులతో పాటు ప్రత్యేక అధికారులను, ఉపాధ్యాయ, ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులకుగా చేయాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఎక్కువ మంది ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బి.రాజు

నూతన కార్యవర్గం ఎన్నిక



కార్యాచరణ పత్రాలను ప్రదర్శిస్తున్న జాక్టో నాయకులు

కొత్తగూడెం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ(జాక్టో) నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం కొత్తగూడెం ప్రకాశం మైదానంలో ఏటీఏ, ఎస్‌టీయూటీఎస్, టీఎస్‌టీటీఎఫ్, టీఎస్‌టీడబ్ల్యూటీయూ, టీఆర్‌టీయూ సంఘాల సమావేశాన్ని నిర్వహించి జాక్టో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. సంఘ జిల్లా కన్వీనర్ బిజ్జా శ్రీనివాస్, కో-కన్వీనర్లుగా రత్నాకర్, బిక్కులాల్, వీరన్న, కమల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘ నూతన జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ కార్యాచరణపై మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి, ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సంఘ ఆధ్వర్యంలో ఈ నెల 28 సాయంత్రం కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహిస్తున్న ప్రదర్శనను నిర్వహిస్తున్నామన్నారు. సెప్టెంబరు 1న నిరసన దీక్షలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. నాయకులు శంకర్‌నాయక్, చందర్, సుధాకర్, రవి, రాములు, శంకర్, జోగయ్య, డాంగే, సత్రు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి

కొత్తగూడెం గణేశ్‌టెంపుల్, న్యూస్‌టుడే: దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వికలాంగులు సంక్షేమ శాఖ ఛైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి అన్నారు. ప్రముఖ ఇంజినీర్ స్వర్గీయ అయిలూరి సత్యనారాయణ 55వ జయంతివేడుకలను టీవీపీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించారు. ఈ వేడుకలకు వికలాంగుల సంక్షేమ శాఖ ఛైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, ఎస్సీ సంక్షేమశాఖ ఛైర్మన్ పిడమర్తి రవి హాజరయ్యారు. ముందుగా వాసుదేవరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో దివ్యాంగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటున్నామన్నారు. వారి సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత వరకు పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. ప్రతి దివ్యాంగుడు దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని అప్పుడే విజయాలు వారి చెంతకు వస్తాయన్నారు. ఎంతో మంది తమకంటూ ప్రత్యేక స్థానాన్ని నెలకొల్పుకున్నారని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. తాను ఛైర్మన్‌గా నియమితులైన తర్వాత కార్పొరేషన్‌లోన్ రాయితీని 50 నుంచి 80 శాతానికి పెంచడం జరిగిందని పేర్కొన్నారు. రూ.10కోట్లు నిధులు రప్పించినట్లు స్పష్టం చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి మాట్లాడుతూ అన్ని జాతుల వారి కంటే దివ్యాంగులు ఇంకా ఎక్కువ స్థాయిలోనే ఉన్నారని అన్నారు. తెలంగాణ ఫలాలు వారికి చేరువైనప్పుడే వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. ముగ్గురు దివ్యాంగులకు టీవీపీఎస్ సంఘం ఆధ్వర్యంలో వాసుదేవరెడ్డి చేతుల మీదుగా వీల్‌ఛైర్లు పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ప్రియదర్శిని డిగ్రీ కళాశాల విద్యార్థులు సిద్దెల రవి ఆధ్వర్యంలో సేవలందించారు. కార్యక్రమంలో సురేష్, సుజాత నిర్వహించిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో అయిలూరి సత్యనారాయణ కుటుంబ సభ్యులు, టీవీపీఎస్ అధ్యక్షుడు గండపనేని సతీష్, వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు లగడపాటి రమేష్, మల్లెల ఉపారాణి, జేఏసీ నాయకుడు మల్లెల రామనాథం, ఉపాధ్యాయులు, వికలాంగులు, ప్రవీణ్, జగ్గుదాస్, శివరామకృష్ణ ఖాదర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వాసుదేవరెడ్డి



హాజరైన దివ్యాంగులు

CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 81063 70234.

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 95818 45120.

పేపర్ ప్లేట్స్ టి కాప్స్ గ్లాస్ మీ ఇంటి వద్దనే తయారు చేస్తూ ఆదనంగా సంపాదించండి మిషన్స్ అమ్మకం ముడిసరుకు ఉచిత ట్రాన్స్‌పోర్ట్ బైబ్యాక్ అగ్రిమెంట్. పల్లవి పేపర్ ప్లేట్స్. Cell: 91214 16674.

EDUCATION

★ Inter/SSC One Sitting & Inter/ Dip Fail ఐనా! Degree. చివరి తేది 31st ★ Inter సప్లి/ Reg & NEET & EAMCET Classes. సాయి MEDHA. 9700327445.

SPOKEN ENGLISH

ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులు కొత్త బ్యాచ్‌లు ప్రారంభం. *Vivekananda Institute of Human Excellence (VIHE),* భద్రాద్రి బ్యాంక్ పైన, నెహ్రూనగర్, ఖమ్మం. *Cell: 9885707290, 8466056999*

DISTANCE EDUCATION

Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Sc, MSW, BLISC, MLISC, M.Com Sri AIMS Educational Consultancy, Wyra Road, Khammam.Cont: 9704405505

REAL ESTATE

HOUSE FOR SALE

ఖమ్మం, శ్రీసిటీ గేటెడ్ కమ్యూనిటీ నందు 15 లక్షల నుండి అపార్ట్‌మెంట్, 21 లక్షల నుండి ఇండిపెండెంట్ హౌజెస్, ఓపెన్ ప్లాట్స్ కలవు. 90% బ్యాంక్ లోన్, రెడీటూ ఆక్యుపై. Cell:9966188886

ఖమ్మం, సారథీనగర్, బైపాస్ రోడ్ దగ్గరలో ఉన్న 4 పోర్షన్‌ల H.No:1-5-20/A గల ఇల్లు అమ్మకమునకు కలదు. Cont:9849109803

TO-LET

ఖమ్మం గట్టయ్య సెంటర్ దగ్గర, 2BHK గ్రౌండ్‌ఫ్లోర్ పార్కింగ్‌తో ఉన్న ఇల్లు అద్దెకు ఇవ్వబడును. అద్దె రూ. 12000/- సంప్ర॥ 9490759769

JOBS

ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ యందు పనిచేయుటకు మార్కెటర్స్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ (Fresher/ Experieanced) కావలెయును. Contact: 9390807611, 9390907611.

మీజిల్లాలోని కంపెనీలలో వర్కు చేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, మేనేజర్స్, ITI (ఆల్ ట్రేడ్స్) వారు కావలెను. జీతం 13 నుండి 16 వేలు, బోనస్ 2 వేలు, రూము+ భోజనం ఫ్రీ. 8886418433.

సెక్యూరిటీ గార్డ్స్ జీతం: 11,600/-, 12 గం॥ డ్యూటీకి, కోదాడ దగ్గర సిమెంటు ఫ్యాక్టరీలో వెంటనే కావలెను. ఫ్రీ రూం, క్యాంటీన్ మీల్స్. ✆ 80995 93593, 93469 73791.

ప్రముఖ Ltd. కం॥లో పనిచేయుటకు IT ఆల్‌ట్రేడ్స్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్ కావలెను. రూం + భో. ఫ్రీ. జీ॥ 16 వేలు OTతో ఆపైన. Q: 5th - ఆపైన. సంప్ర॥ 9866192534.

ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 వేలు - 18 వేలు. రూం + మీల్స్ ఫ్రీ. Q: 10th to any P.G. బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7330380732/ 7097722976.

ఖమ్మంలోని ఆఫీసు నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, కం॥ ఆపరేటర్స్, CRO, సూ॥వైజర్స్, ఇన్‌ఛార్జ్, మేనేజర్స్, అకౌంటెంట్, క్యాషియర్స్ అర్జెంటుగా కావలెను. ఖమ్మం. సెల్: 9491890516

మీ జిల్లాలోని కంపెనీలో జాబ్ చేయుటకు సూ॥వైజర్స్, టీంలీడర్స్ కం॥ ఆపరేటర్స్, సె॥గార్డ్స్, రిసెప్షనిస్టు, టెలికాలర్స్ కావలెను. జీ: 13,000 + OT రూం + మీల్స్ ఫ్రీ. ✆ 9550193895.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

సింగ్‌పూర్, సైప్రెస్, పోలెండ్, మలేషియా మరియు గల్ఫ్ దేశాలలో ఉద్యోగావకాశాలు కలవు. ఆకర్షణీయమైన జీతం+ వసతి. ✆ 93931 50055, 93932 50055.

కొత్తగూడెం భద్రాద్రి జిల్లా యందు మండలాల వారీగా ANN NEWS నందు రిపోర్టర్స్ కావలెను. సంప్ర: 9866500978, 9652464602

ప్రముఖ కం॥లో సూ॥వైజర్స్, పాకర్స్, హెల్పర్స్, ITI ఆల్ ట్రేడర్స్ కావలెను. జీ॥ 16 వేలు OT తో ఆపైన. రూం + భో ఫ్రీ. Q: 5th ఆపైన. 9014721651, 8142085478

ప్రముఖ కార్పొరేట్ సంస్థలో ఉద్యోగం చేయుటకు 300 మంది యువతి/యువకులు వెంటనే కావలెను. జీతం: 15-25 వేలు (ఇది కన్సల్‌టెన్సి కాదు), ఖమ్మం. సెల్ 9849990541

ఖమ్మంలో గల మా హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం ఉన్న కాంపౌండర్స్, సిస్టర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, రిసెప్షనిస్ట్ కావలెను. సంప్ర: 9704363023

మామిడితోటలపై అవగాహన ఉన్నవారికి అవకాశం మామిడి కొబ్బరి తోటల పెంపకంలో అనుభవం ఉండి కనీసం 8వ తరగతి చదివి వ్యవసాయమంటే ఆసక్తి గలవారు అశ్వారావుపేట సమీపంలో ఉన్న జమ్మిగూడెం గ్రామపరిధిలో ఉన్నతోటలో నివాసముండి మా తోట పనులు చేసేవారు కావలెను. ఆసక్తి గలవారు వివరములతో సంప్రదించండి హరి: 98660 27351.

Velocity Networks నందు పనిచేయుటకు Tele Caller, కలెక్షన్, సేల్స్, మార్కెటింగ్, Technicians కావలెను. Cont: 7799978000, 8886661780

MARKETING / SALES

J.S.R. గ్రూప్ సన్‌సిటీ యాదగిరిగుట్ట వరంగల్ హైవేలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్‌లీడర్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ కమీషన్+ ఇన్సెంటీవ్స్ ఇవ్వబడును. 7799893899

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudhabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd. ✆ 97016 95555.

శ్రీలంక రామాయణ యాత్ర & శాంకరీదేవితో @ 33,999/- శోభన, ద్వారక, ఉజ్జయిని & ఓంకాళేశ్వరితో @ 14,999/- కాకాని హాలిడేస్ ప్రై॥ లిమిటెడ్. ✆ 91779 42424.

కావేరి పుష్కరాలు శ్రీరంగం, రామేశ్వరం, తంజావూరు, చిదంబరం, త్రివేండ్రం, కన్యాకుమారి+ 30 క్షేత్రాలు, Sep 15 న A.C. యాత్ర, దసరాకి Sep 26 న పూరి 5 రో॥ యాత్ర, లక్ష్మీటూర్స్ ✆ 98662 46466.

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

చట్టాల విషయంలో తొందరపాటు తగదు: జేఐహెచ్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సంఘం ఇస్లామిక్ హింద్ అధ్యక్షుడు హమీద్ మహ్మద్‌ఖాన్

కొత్తగూడెం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ముస్లిం పర్సనల్ లా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుఅని, దానిపై చట్టం చేసే విషయంలో ప్రభుత్వం తొందరపాటుతో వ్యవహరించడం తగదని, ట్రిపుల్ తలాక్ విషయంలో ఉన్న సంక్లిష్టతలను పరిష్కరిస్తామని జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల అధ్యక్షుడు హమీద్ మహ్మద్ ఖాన్ అన్నారు. ఆదివారం కొత్తగూడెంలోని జేఐహెచ్ కార్యాలయంలో సంఘ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్‌బాసిత్ అధ్యక్షతన జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లిం పర్సనల్ లా పవిత్రమైనదని, ఈ విషయంలో ప్రభుత్వం చట్టాలు చేయాల్సిన అవసరం లేదన్నారు. వారి ఆత్మగౌరవం దెబ్బతినేలా ప్రవర్తించడం సరికాదని, మైనార్టీలకు, ఇతరులకు వేర్వేరు పాలసీలు అమలు చేయకూడదని సూచించారు. సబ్‌కా సాత్ సబ్ కా వికాస్ పేరుతో అధికారంలోకి వచ్చిన భాజపా ప్రజా సమస్యల విషయంలో దృష్టి సారించకుండా ఒకవర్గం ప్రజలను లక్ష్యంగా చేసుకున్నట్లు కనిపిస్తుందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి భారతీయుడి బ్యాంకు ఖాతాలో రూ.15లక్షల నగదును జమ చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందో తెలపాలని, విదేశాల్లోని నల్లధనాన్ని తీసుకువస్తామని చెప్పి ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోలేదన్నారు. పెద్ద నోట్ల రద్దు తరువాత ఇప్పటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. డేరాబాబా అకృత్యాలు ప్రభుత్వానికి మాయని మచ్చ అని పేర్కొన్న ఆయన ఇలాంటి ఘటన జమ్ముకశ్మీర్‌లో జరిగి ఉంటే ప్రభుత్వ స్పందన మరోలా ఉండేదని విమర్శించారు. దేశంలో శాంతిసౌఖ్యాలనే సంఘం కోరుకుంటుందని పునరుద్ఘాటించారు. పట్టణాధ్యక్షుడు గాజా సలావుద్దీన్ పాల్గొన్నారు.

ఎంపీటీసీ కొల్లు పద్మకు మదర్‌థెరెస్సా అవార్డు

లక్ష్మీదేవిపల్లి, న్యూస్‌టుడే: హరితహారం, పలు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న లక్ష్మీదేవిపల్లి ఎంపీటీసీ సభ్యురాలు కొల్లు పద్మను గుర్తించి హైదరాబాద్ హెల్త్ కేర్ ఇంటర్నేషనల్ సంస్థ మదర్‌థెరిస్సా అవార్డును అందజేసింది. ఆదివారం హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య, ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఆమె మాట్లాడుతూ తనకు అవార్డు అందజేసిన హెల్త్‌కేర్ ఇంటర్నేషనల్ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య చేతుల మీదుగా హైదరాబాద్‌లో అవార్డు అందుకొంటున్న ఎంపీటీసీ కొల్లు పద్మ

సేవాలాల్ సేన జిల్లా న్యాయ సలహాదారునిగా యోగినాయక్



కొత్తగూడెం గ్రామీణం, న్యూస్‌టుడే: సేవాలాల్ సేన జిల్లా న్యాయ సలహాదారునిగా తనను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు న్యాయవాది యోగినాయక్ ఆదివారం తెలిపారు. పాల్వంచలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో తనను ఎన్నిక చేసినట్లు తెలిపారు. యోగినాయక్ నియామకంపై సేవాలాల్ సేన రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ప్రేమ్‌చంద్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు హుస్సేన్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. సంఘంలో లంబాడీల సమస్యలపై తన వంతు న్యాయ సలహాలు అందిస్తానని తెలిపారు. లావుడ్యా ప్రసాద్ నాయక్, కాన్షీరాం నాయక్, విష్ణు నాయక్, మాన్‌సింగ్‌నాయక్, గణేష్‌నాయక్, సక్రాం తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పరీక్షకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోండి: డీఈవో

కొత్తగూడెం విద్యావిభాగం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయిలో నిర్వహించే టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనాలని భావించే విద్యార్థులు ఆన్‌లైన్‌లో తమ పేర్లను ముందుగానే రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి హయగ్రీవాచార్య తెలిపారు. విజ్ఞానభారతి(విభా) సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్‌సీఈఆర్‌టీ సంయుక్తంగా నిర్వహించే ప్రతిభా పరీక్షలో ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొనడానికి అర్హులని, ఈ ప్రతిభ పరీక్షలో పదో తరగతి స్థాయి సైన్స్ అండ్ మాథ్స్, విజ్ఞానశాస్త్రంలో భారతీయ శాస్త్రవేత్తలు అందించిన సేవలు, డా.హోమీబాబా అండ్ డా. విక్రమ్‌సారాబాయి జీవిత చరిత్రలు, లాజిక్, రీజనింగ్, జనరల్ నాలెడ్జ్ వంటి విభాగాల నుంచి పశ్నలుంటాయన్నారు. అభ్యర్థులు తెలుగు, ఆంగ్లం, హిందీ భాషల్లో పరీక్షను రాసే అవకాశం ఉంటుందన్నారు. అభ్యర్థి రూ.100ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్లకు సెప్టెంబరు 30 ఆఖరు తేదీ అని, www.vvm.org.in అనే వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్స్ చేసుకోవాల్సి ఉందన్నారు.

కల్తీకి.. కట్టడేది?

☛ అడపాదడపా తనిఖీలతోనే సరి ☛ సిబ్బంది లేక ఇబ్బంది

సత్తుపల్లి, న్యూస్‌టుడే

కొన్ని నెలల క్రితం సత్తుపల్లిలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుకునే ఓ బాలిక తన జన్మదినం సందర్భంగా తరగతిలోని తోటి విద్యార్థులకు చాక్లెట్లు పంచి పెట్టింది. అవి తిన్న కొదిసేపటికే ఆ తరగతిలోని పిల్లలంతా వాంతులతో అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలయ్యారు. తీరా ఆరాతీస్తే ఆ చాక్లెట్స్ కాలం చెల్లినవని తేలింది. ఓ దుకాణదారుడు వీటిని ఆ చిన్నారికి అంటగట్టాడు.

➡ జిల్లా వైద్యాధికారి కొండలరావు ఆధ్వర్యంలో పట్టణంలోని ఆసుపత్రులు, వాటికి అనుసంధానంగా ఉండే రక్త పరీక్షా కేంద్రాల్లో గత నెలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కొన్ని ఆసుపత్రుల్లో కాలం చెల్లిన మందులు, ల్యాబుల్లో పరీక్షలకు ఉపయోగించే రసాయనాలు (గడువు ముగిసినవి) ఉన్నట్లు గుర్తించారు. వాటిని సీజ్ చేశారు.

➡ అంతకు ముందు ఖమ్మంలో 46 దుకాణాలకు కల్లు సరఫరా చేసే కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ అధికారులు మూడు రోజులు పాటు మాటు వేసి దాడులు నిర్వహించారు. ప్రజల ప్రాణాలతో చలగాటమాడే రసాయనాలు ఉపయోగించి కల్తీ కల్లు తయారీ చేస్తున్నట్లు గుర్తించారు. ఫ్యాక్టరీ యాజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు.

➡ ఈనెల 14న సత్తుపల్లిలో ఆహార తనిఖీ అధికారులు, స్థానిక పోలీసులు కలసి పట్టణంలోని హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు చేశారు. తినుబండరాలు, వంటకాల పరిశుభ్రతను పాటించలేదని 11 మందికి నోటీసులు అందజేశారు.



బూజుపట్టిన బ్రెడ్ ప్యాకెట్


➡ తయారీ తేదీ, గడువు తేదీ తదితర వివరాలు ప్యాకింగ్ కవర్లపై ముద్రించకుండానే కాలం చెల్లిన రొట్టెలు (బ్రెడ్)ను విక్రయిస్తున్న ఓ పరిశ్రమపై సత్తుపల్లి ప్రాంతానికి చెందిన కొందరు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదు.

➡ తాజాగా సత్తుపల్లిలో మూడు రోజుల క్రితం కారం, పసుపు, నూనె, మసాల పొడులు ప్యాకింగ్ చేసి దుకాణాలకు చేర్చే ఓ ట్రేడర్‌పై పోలీసు, టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడి చేశారు.

➡ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇలా నిత్యం కల్తీ వస్తువులు, పదార్థాలతో ప్రజలను మోసగించటం జరుగుతూనే ఉంది. అయినా దీనికి అడ్డుకట్ట పడటం లేదు.

పట్టణాలనుంచే ఎక్కువగా రవాణా..

జిల్లాలో నిత్యం పలువురు తయారీ దారులు కల్తీ ఆహార పదార్థాలను అంటగడుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. జిల్లా కేంద్రమైన ఖమ్మంతో పాటు పట్టణ కేంద్రాల్లో వీటి తయారీ సాగుతోంది. సరిహద్దు రాష్ట్రంలోని తిరువూరు, విజయవాడ, గుంటూరు తదితర పట్టణాల నుంచీ గ్రామాలకు ఇవి చేరుతున్నాయి. ముఖ్యంగా మారుమూల,



ఈ కారంలో ఘాటెంత?

గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులు, రోజువారీ కూలీలు, అమాయలకు స్థానికంగా చిన్న దుకాణాల ద్వారా వీటిని విక్రయించి రెట్టింపు మొత్తంలో లాభాలు పొందుతున్నారు.

తనిఖీలు చేసేందుకు అధికారులేరి?

జిల్లాలో ఖమ్మం, సత్తుపల్లి, మధిర ప్రాంతాలకు ముగ్గురు ఆహార తనిఖీ అధికారులతో పాటు జిల్లా స్థాయి అధికారి ఉండాలి. కాని ఇక్కడ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు కలిపి చంద్రశేఖర్ అనే అధికారి ఒక్కరే ఉన్నారు. దీనికితోడు కింది స్థాయి సిబ్బంది, అటెండర్లు సైతం లేరు. తనిఖీలకు వెళ్లేందుకు కనీసం ప్రభుత్వ పరంగా వాహనాన్నీ సమకూర్చలేదు. తనిఖీల అనంతరం నమూనాలు సంచుల్లో వేసుకొని హైదరాబాద్‌లోని ల్యాబరేటరీ తీసుకు వెళ్లాల్సి ఉంది.

ఫిర్యాదు చేసినా చర్యలు ఏవి?

– బీమిరెడ్డి పుల్లారెడ్డి, మర్లపాడు, వేంసూరు మండలం



ఖమ్మంకు చెందిన ఓ సంస్థ వారు జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, గ్రామాల్లోని దుకాణాలకు రొట్టెలు (బ్రెడ్), బిస్కట్లు సరఫరా చేస్తున్నారు. ఇటీవల నేను ఓ బ్రెడ్ ప్యాకెట్ కొనుగోలు చేయగా అది బూజు పట్టి ఉంది. దాని ప్యాకింగ్‌పై తయారైన తేదీ, వినియోగపు గడువు ముద్రించి లేవు. జిల్లా ఆహర తనిఖీ అధికారికి ఫిర్యాదు చేశా. కల్తీకి అడ్డుకట్ట పడనప్పుడు అభివృద్ధి ఎంత జరిగినా ప్రయోజనం లేదు.

కొనే ముందు ఇవి పరిశీలించండి..

– చంద్రశేఖర్, ఆహార తనిఖీ అధికారి



కొనుగోలు దారులు ఆహార పదార్థాలు, ఇతర వస్తువులు దుకాణం నుంచి కొనుగోలు చేసినప్పుడు వాటి బ్యాచ్ నంబరు, తయారీ, గడువు తేది, తయారీ కేంద్రం పూర్తి అడ్రస్‌ను సంబంధిత లేబుల్స్‌పై పరిశీలించాలి. అవి లేకుంటే మాకు ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

చర్లలో వెలిసిన మావోయిస్టు గోడపత్రాలు

చర్ల, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన చర్లలోని విద్యావనరుల కేంద్రం వద్ద మావోయిస్టుల పేరిట ఆదివారం గోడపత్రాలు వెలిశాయి. ఈ వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పేద ప్రజలను ప్రశ్నించే గొంతును నిర్బంధించేందుకు, రాజకీయ నాయకుల కోసం ఏర్పాటు చేస్తున్న పోలీసు నిర్మాణాలను నిలిపివేయాలని అందులో డిమాండ్ చేశారు. ఈ పోలీసు స్టేషన్ల నిర్మాణాలు ఆపేందుకు స్థానిక తెరాస నాయకులు బాధ్యత తీసుకోవాలని లేకుంటే వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని గోడపత్రాల్లో హెచ్చరికలు చేశారు. అమాయక ఆదివాసీలపై జరుగుతున్న అక్రమ అరెస్టులను నిలిపివేయాలని, భూస్వాముల హస్తగతంలో ఉన్న కోరెగడ్డ భూములను స్వాధీనం చేసుకొని పేద గిరిజన, దళితులకు పంపిణీ చేయాలని అందులో పేర్కొన్నారు. కోరెగడ్డ భూములకు సంబంధించిన కొత్తపల్లి గ్రామస్థుల దగ్గర ఓ పార్టీవారు



చర్లలోని ఎంఈవో కార్యాలయానికి మావోయిస్టు గోడపత్రాలు

వసూళ్లు చేసిన డబ్బులను సదరు నాయకులు తక్షణమే తిరిగి వారికి అప్పగించాలని గోడపత్రాల్లో పేర్కొన్నారు. స్థానికంగా గిరిజన, దళిత మహిళలపై సాగుతున్న అరాచకాలను ఆపకుంటే అందుకు సంబంధించిన వారు ప్రజా కోర్టుకు రావాల్సి ఉంటుందని హెచ్చరించారు. పేద ప్రజలపట్ల తమ అర్ధబలం, అంగబలం, మందబలంతో అహంకార పూరితంగా వ్యవహరించే వారు తమ పద్ధతులు మార్చుకోకుంటే ప్రజా కోర్టుకు హాజరుకాక తప్పదని హెచ్చరించారు. అక్రమ వడ్డీ వ్యాపారాలను ఆపాలని, దండుపేట గ్రామస్థులు నిర్మించుకుంటున్న ఇళ్ల జోలికి వస్తే చర్యలు తప్పవని గోడపత్రాల్లో హెచ్చరికలు జారీ చేశారు. చర్ల, శబరి ఏరియా కమిటీ పేరిట ఈ గోడపత్రాలు వెలియడం స్థానికంగా సంచలనం రేకెత్తిస్తోంది. వీటిని పోలీసులు స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. సీఐ ఎం. వెంకటనర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం. రేజర్ల గ్రామానికి చెందిన సాలి శ్రీనివాస్ (24) సుమారు 14 రోజుల క్రితం మండల పరిధిలోని సిద్ధారం గ్రామ శివారులో వెళ్తుండగా ఓ ద్విచక్రవాహనం వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో శ్రీనివాస్‌కు తీవ్రగాయాలు కావడంతో సత్తుపల్లి ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించి చికిత్స అందిస్తున్నారు. అయినా పరిస్థితి విషమంగా ఉండటంతో ఆదివారం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఇయర్‌ఫోన్ తీయబోయి.. విద్యుదాఘాతంతో యువకుడి మృతి

★ మరో ఇద్దరికి గాయాలు

దిల్‌సుఖ్‌నగర్, కూసుమంచి, న్యూస్‌టుడే: చెట్టు కొమ్మలపై పడిన చరవాణికి సంబంధించిన ఇయర్‌ఫోన్ ఇనుపరాడ్‌తో తీయబోయి విద్యుదాఘాతంతో యువకుడు అక్కడిక్కడే మృతి చెందాడు. అతడ్ని కాపాడడానికి ప్రయత్నించిన మరో ఇద్దరు యువకులు తీవ్రగాయాలతో ఆసుపత్రి పాలైన సంఘటన సరూర్‌నగర్ ఠాణా పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై జయరాం కథనం ప్రకారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం మునిగేపల్లికి చెందిన రవీందర్, పవన్‌కుమార్, సతీశ్, మురళీ, మన్మథరావు ఎంబీఏ పూర్తి చేశారు. ఇటీవల దిల్‌సుఖ్‌నగర్ గౌతంనగర్‌లో ఓ ఇంట్లో రెండో అంతస్తులో గది అద్దెకు తీసుకొని పోటీపరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఆదివారం పవన్‌కుమార్ బయటకు వెళ్తూ తన చరవాణికి సంబంధించిన ఇయర్‌ఫోన్స్ మరిచి పోయి కిందకు దిగాడు. గదిలో ఉన్న స్నేహితులను పిలిచి ఇయర్‌ఫోన్స్ కిందకు వేయమన్నాడు. వారు కిందకు విసరగా అది చెట్టుకొమ్మలపై పడింది. గంగా రవీందర్ ఇనుప రాడ్‌ను తీసుకువచ్చి ఇయర్‌ఫోన్ తీస్తుండగా అది అక్కడే ఉన్న హై టెన్షన్ విద్యుత్తు తీగలకు తగలడంతో అతడు అక్కడిక్కడే మృతి చెందాడు. అతడ్ని కాపాడడానికి యత్నించిన మురళీ, మన్మథరావులకు తీవ్రగాయాలు కావడంతో చికిత్స కోసం సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మన్మథరావు పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.



రవీందర్ (పాతచిత్రం)

కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామానికి చెందిన గంగా శ్రీనివాసరావుకు ముగ్గురు కుమారులు కాగా, చిన్నవాడైన రవీందర్(28) ఈ ప్రమాదంలో మృత్యువాత పడ్డాడు. చేతికి అందిన కొడుకు మరణించడంతో ఆ కుటుంబంలో, గ్రామంలో రోదనలు మిన్నంటాయి.

ఆటో బోల్తా: ఇద్దరికి గాయాలు

తిరుమలాయపాలెం, న్యూస్‌టుడే: అదుపుతప్పి ఆటో బోల్తా పడిన ఘటనలో ఇద్దరు యువకులు గాయాలపాలైన సంఘటన మండలంలోని హస్నాబాద్ గ్రామ శివారులో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ(బంగ్లా) నుంచి ఆటోలో బచ్చోడుతండాకు వస్తున్న తరుణంలో హస్నాబాద్ శివారులో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ తరుణంలో ఆటోలో ఉన్న బచ్చోడు తండాకు చెందిన దేవేందర్, గణేశ్ అనే ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108కి సమాచారం ఇవ్వగా క్షతగాత్రులను ఖమ్మం ఆసుపత్రికి సకాలంలో తరలించారు. సరైన సమయంలో ఆసుపత్రికి తీసుకెళ్లడంతో 108 సిబ్బంది సుధాకర్, ఉపేందర్‌లను ఆసుపత్రి సిబ్బంది అభినందించారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు

సమానత్వ హక్కు అమలుతోనే అభివృద్ధి

ఖమ్మం ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: దేశంలో ఆర్థిక, రాజకీయ, సాంఘిక సమానత్వం ద్వారానే దేశం అభివృద్ధి చెందుతుందని విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. స్వాతంత్ర్య భారతంలో సామాజిక న్యాయం-సమగ్ర అభివృద్ధి అనే అంశంపై ఆదివారం స్థానిక టీటీడీసీలో అంబేడ్కర్ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. దేశంలో సామాజిక సమానత్వం సిద్ధించిన రోజున ప్రజాతంత్ర విలువలు పరిరక్షించబడతాయన్నారు. మెజార్టీ ప్రజలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం అవకాశాలు వచ్చినపుడే మహనీయుల త్యాగాలు సాఫల్యం చెందుతాయన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్లు దాటినా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల జీవితాలలో ఆశించిన మార్పు రాలేదన్నారు. గిరిజన ఆదివాసీ దళితులపై సామూహిక దాడులు, గ్రామ బహిష్కరణలు జరగటం భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఒక సవాల్‌గా మారిందన్నారు. కార్యక్రమంలో సామాజిక న్యాయవాది మేకల సుగుణారావు, పి. రాంమూర్తి, కత్తి నెహ్రూ, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు సీహెచ్. కనకయ్య, విజయలక్ష్మి, లక్ష్మణరావు, ఎం. రవికుమార్, మోహన్‌రావు, పాలకుర్తి కృష్ణ, డా. కె.వి. కృష్ణారావు, షకీనా, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్, చిత్రంలో ఇతర ప్రజాసంఘాల నాయకులు

ఔరా మర్కటం.. ఏమి పితలాటకం!



అటు పక్క చిత్రాన్ని చూశారా..? కర్రలతో వీధుల్లోకి వచ్చిన ఈ జనాన్ని చూసి ఏదో విషయమై ఘర్షణ జరుగుతోందనుకుంటే పొరపాటే. అసలు విషయం తెలిస్తే అవాక్కవుతారు. కోతుల స్వైర విహారంతో తట్టుకోలేక వీధుల్లో పడి కర్రలతో తరుముతున్న వీరంతా జూలూరుపాడు వాసులు. ఇళ్లలోకి ప్రవేశించి దొరికిందల్లా ఎత్తుకొని పోవడం, పిల్లలు, మహిళలు, వృద్ధులపై దాడిచేసి గాయపరచడం, రహదారులపై దండుగా నిలిచి భయాందోళనకు గురిచేయడం వంటి చేష్టలతో విసుగెత్తిపోయిన స్థానికులు.. వానరాలను గ్రామం వెలుపలకు తరిమేయాలని ఆదివారం పిల్లలు, పెద్దలు కర్రలతో ఇలా బయలుదేరారు. వీరిని చూసి కోతులు భయపడి కాసేపు శివారుకు పరుగెత్తినా.. కొద్దిసేపటి మళ్లీ గ్రామంలోకి ప్రవేశించాయి. కోతులను అడవులకు పంపే విషయంపై అధికారులకు, పంచాయతీపాలక వర్గాలకు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, జూలూరుపాడు



సహజ 'సిద్ధి' వినాయకా

ఫలించిన స్తంభాద్రి ఉత్సవ సమితి ప్రయత్నాలు

నగరంలో వందకుపైగా మట్టిగణపతులు


జూబ్లీ కల్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన మట్టి విగ్రహం

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే

ఆదర్శం

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో గణపతి ఉత్సవాలను సర్వాంగసుందరంగా నిర్వహించుకోవాలని సంకల్పం ముందడుగు పడింది. మట్టి వినాయక ప్రతిమల ఏర్పాటుకోసం స్తంభాద్రి ఉత్సవ సమితి చేసిన కృషి సత్ఫలితాలను ఇచ్చింది. గణపతి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలను వినియోగించాలని, అందుకు తమవంతు సహకారం అందిస్తామని చెప్పడంతో గతంకంటే పోలిస్తే ఈసారి 60 మండపాల్లో పర్యావరణ గణపతి ప్రతిమలు పెరిగాయి. ఇదే ఉత్సాహంతో వచ్చే ఏడాదికి ఈ సంఖ్యను గణనీయంగా పెంచాలని నిర్ణయించింది. అందు కనుగుణంగా ప్రణాళిక రూపొందించడంతో పాటు, మట్టివిగ్రహాలను నగరంలోనే తయారు చేసేందుకువీలుగా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. దీనికి కొంతమంది దాతల సహకారం తీసుకుంటున్నారు. ప్రస్తుత ఉత్సవాల్లో ప్రతి మండపాన్ని సందర్శిస్తున్న ఉత్సవ సమితి ఆవైపుగా నిర్వాహకులను ప్రోత్సహించే చర్యలను చేపట్టింది.

నగరంలో 800 విగ్రహాలు

ఖమ్మం నగరపాలకసంస్థ పరిధిలో స్తంభాద్రి ఉత్సవ సమితి లెక్కల ప్రకారం 800వరకు విగ్రహాలను ఏర్పాటుచేశారు. వీటిలో వంద నుంచి 150వరకు మట్టి విగ్రహాలు ఉన్నట్లు ఉత్సవ సమితి సభ్యులు పేర్కొంటున్నారు. గత ఏడాది కేవలం 40 నుంచి 50వరకు మాత్రమే మట్టి విగ్రహాలను ఏర్పాటుచేయగా, ఈ ఏడాది ఆ సంఖ్య పెరగడం సమితిలో మరింత ఉత్సాహాన్ని కల్పిస్తోంది. అధికార యంత్రాంగం కూడా ఆవైపుగా చర్యలు చేపట్టడం, మట్టి విగ్రహాలను ప్రోత్సహించేందుకు కృషిచేయడంతో నిర్వాహకులు వాటిని ఏర్పాటుచేసేందుకు ఆసక్తి చూపారు. పీవోపీతో తయారుచేసిన విగ్రహాల వినియోగం వల్ల పర్యావరణానికి తద్వారా సమాజానికి జరుగుతున్న నష్టాలపై ప్రచారసాధనాల్లో వస్తున్న కథనాలను పరిశీలించిన నిర్వాహకులు ఆవైపుగా చర్యలు చేపట్టారు.

వినాయకనగర్ ఏర్పాటుకు నిర్ణయం

నగరంలో మున్నేరు నది ఒడ్డున వినాయక నిమజ్జనం చేసే ప్రాంతానికి వినాయకనగర్, వినాయకఘాట్, బతుకమ్మఘాట్‌లను మార్చాలని స్తంభాద్రి ఉత్సవ సమితి చేసిన విజ్ఞప్తి మేరకు ఖమ్మం శాసనసభ్యుడు పువ్వాడ అజయ్‌కుమార్ స్పందించారు. వినాయకనగర్ ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఈనెలాఖరున నిర్వహించే నగరపాలక సంస్థ పాలకవర్గ సమావేశంలో ఈమేరకు తీర్మానం చేస్తామని సైతం ప్రకటించారు. ఇది పర్యావరణ గణపతి విగ్రహాలను పెంచేందుకు ఉత్సాహాన్నిస్తోంది.

ప్రజల్లో చైతన్యం కల్పిస్తాం

వినోద్ లాహోటీ, ఉత్సవ సమితి అధ్యక్షుడు



మట్టి విగ్రహాల ఏర్పాటు విషయమై రానున్న కాలంలో ప్రజల్లో చైతన్యం కల్పించే చర్యలు చేపడతాం. ఉత్సవాల నిర్వాహకులకు మట్టి విగ్రహాలు అందించే చర్యలు చేపట్టాం. దీనివల్ల సుదూర ప్రాంతాల నుంచి విగ్రహాలు తేవడం వల్ల అవి దెబ్బతింటాయన్న భయం ఉండదు. నగరంలోనే వాటిని తయారు చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతాం.

పెద్దల సహకారం ఉంటే చాలు

జైపాల్‌రెడ్డి, సమితి కన్వీనర్



నగరంలో పెద్దలు, ప్రజాప్రతినిధుల సహకారం ఉంటే చాలు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వినియోగం వల్ల జరిగే అనర్థాలు ఇప్పటికే ప్రజలకు తెలిశాయి. చెరువుల్లో సైతం వాటిని నిమజ్జనం చేసేందుకు అంగీకరించలేదు. వచ్చే ఏడాది ఆవైపుగా పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టే అవకాశం ఉంది.

మరింత ప్రచారం నిర్వహిస్తాం..

నారాయణరావు, గౌరవాధ్యక్షుడు



స్తంభాద్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దీనిపై మరింత ప్రచారం నిర్వహిస్తాం. ఇప్పటికే మట్టి విగ్రహాలతో జరిగే ప్రయోజనాలు ప్రజలు తెలుసుకున్నారు. విగ్రహాలను జిల్లా కేంద్రంలో తయారుచేసే ప్రయత్నం చేస్తున్నాం. దీని వల్ల సమూల మార్పులు వచ్చే అవకాశం ఉంది.

ఫలించిన తొలి ప్రయత్నం



ఈ ఏడాది చేసిన తొలి ప్రయత్నం ఫలించింది. వందకు పైగా మట్టి విగ్రహాలను నగరంలో ఏర్పాటుచేశారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని రానున్న ఏడాదిలో పూర్తిస్థాయిలో మట్టి విగ్రహాలను ఏర్పాటుచేసేందుకు మా ప్రయత్నాలు చేస్తాం. ప్రజలనుంచి మరింత సహకారం లభించాల్సి ఉంది.

ప్రసన్నకృష్ణ, కోశాధికారి

పిచికారీ.. ప్రాణం హారీ!

ప్రాణాంతకం అవుతున్న పురుగుమందుల పిచికారీ

రక్షణ చర్యలతో అపాయాలు దూరం






గత రెండేళ్ల క్రితం ఉమ్మడి ఖమ్మం జిల్లా బోనకల్లులో ముగ్గురు రైతులు శ్రీను, యాలాద్రి, గోపిలు ఓ కంపెనీకి చెందిన పురుగుమందును తమ పొలాలకు పిచికారీ చేశారు. మందు కొడుతుండగా ఆప్రభావంతో కళ్లు మసకబారిపోయి దృష్టిలోపం ఏర్పడింది. వెంటనే ఖమ్మంలోని ఓ ప్రయివేటు వైద్యుడికి చూపించగా శస్త్రచికిత్స చేశారు. దానికి రూ.వేలల్లో ఖర్చు అయ్యాయి.

★ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ శివారు ఉడ్‌యార్డు కాలనీకి చెందిన కోరం తిరుపతయ్య(23) అనే వ్యవసాయ కూలీ ఇటీవల పత్తిలో పురుగు మందు పిచికారీ చేసి తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ మండలంలోనే నాలుగు రోజుల వ్యవధిలో సుమారు 20 మంది రైతులు అస్వస్థతకు గురయ్యారు. ఇలాంటి సంఘటనలు గ్రామాల్లో సాధారణం అవుతున్నాయి. అస్వస్థతకు గురైతే స్థానిక వైద్యుల వద్ద చికిత్స చేయించుకుంటున్నారు. తీవ్రమైతే గాని బయటకు తెలియడంలేదు.

ఖమ్మం వ్యవసాయం, న్యూస్‌టుడే



◆ ఎట్టి పరిస్థితిలోనూ వాడిన పురుగు మందు డబ్బాలను, సీసాలను ఇంటి అవసరాలకు వాడకూడదు. గృహావసరాలకు వాటిని వినియోగిస్తే విషప్రభావానికి గురై అనారోగ్యం పాలవుతారు.

◆ ఖాళీ డబ్బాలను, సీసాలను చిల్లర వర్తకులకు ఉచితంగా ఇచ్చినా లేక అమ్మినా వాటిని కల్తీ పురుగు మందులతో నింపి తిరిగి రైతులకు విక్రయించే అవకాశం ఉంది. ఈ కల్తీ మందుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారు.

పంటకు ఆశించిన తెగుళ్లు, చీడపీడలను నివారించేందుకు వినియోగిస్తున్న పురుగుమందులు మృత్యుఘంటికలు మోగిస్తున్నాయి. పంటల్లో పిచికారీ చేసే విధానంపై సరైన అవగాహన లేకపోవడం, రక్షణ చర్యలు పాటించకపోవడంతో భారీ మూల్యం చెల్లించుకుంటున్నారు. పంటకు పట్టిన పురుగులు చనిపోవటం దేవుడెరుగు పిచికారీ చేసిన రైతులు మాత్రం మృత్యువాత పడుతున్నారు. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు ఘటన దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇప్పటికీ అనేక మంది అవసరం ఉన్నా లేక పోయినా విచక్షణ రహితంగా పంటలపై రసాయన పురుగు మందులు వాడుతున్నారు. పిచికారీ చేస్తున్నపుడు ఆ తర్వాత పురుగు మందుల డబ్బాలను నిర్లక్ష్యంగా వదిలివేయడం వల్ల గ్రామ పరిసరాలు కూడా విషపూరితమై అనారోగ్య సమస్యలను కలిగిస్తున్నాయి. ఈనేపథ్యంలో ఉభయజిల్లాల్లో పంటల సాగు, పురుగుమందుల వినియోగం, రక్షణచర్యలపై 'న్యూస్‌టుడే' కథనం.

వ్యవసాయ అధికారుల పోస్టుల ఖాళీలు	
వ్యవసాయ అధికారులు	
02	01
వ్యవసాయ విస్తరణ అధికారుల పోస్టులు:	
31	18
ఖమ్మం జిల్లా	భద్రాద్రి



అవగాహన మరిచిన వ్యవసాయ శాఖ

పురుగు మందుల వాడకంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వ్యవసాయశాఖ అధికారులు అవగాహన కల్పించాల్సి ఉంది. ప్రధానంగా క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారుల పోస్టులు చాలా వరకు ఖాళీగా ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం భర్తీ చేసినప్పటికీ మరి కొన్ని ఖాళీలు ఉన్నాయి. మండల వ్యవసాయశాఖ, వ్యవసాయ విస్తరణ, ఆత్మ అధికారులు కూడా గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు పిచికారీ గురించి తరచు అవగాహన కల్పిస్తే కొంత వరకు ప్రయోజనం జరిగే అవకాశం ఉంది. పురుగు మందులు విక్రయిస్తున్న కంపెనీలు కూడా ఎలాంటి అవగాహన సదస్సులు నిర్వహించటం లేవు. కరపత్రాలు, జాగ్రత్తలు మందులతో పాటు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నాయి. కనీసం నమూనా ప్రదర్శనలైన ఇస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది.



గణనీయంగా పెరిగిన పురుగు మందుల వినియోగం

అవిభాజ్య ఖమ్మం జిల్లాలో ఈసంవత్సరం ఇప్పటి వరకు సుమారు 1.70లక్షల హెక్టార్లలో పత్తి పంటను సాగు చేశారు. మిర్చి కూడా సుమారు 80వేల హెక్టార్లలో సాగు చేసే అవకాశం ఉంది. వరి సుమారు 1.75లక్షల హెక్టార్లలో సాగు చేస్తారు. ప్రధానంగా వాణిజ్య పంటలైన పత్తి, మిర్చిపై పురుగు మందుల వినియోగం ఎక్కువగా ఉంటుంది. తర్వాత వరితో పాటు కూరగాయల పంటలు, ఇతర పండ్ల తోటలపై కూడా పిచికారీ చేస్తుంటారు. ఏటా రెండు జిల్లాల్లో కలిపి రూ.200కోట్ల వ్యాపారం జరుగుతుంది.

విషప్రభావం: సూచించిన రక్షణ దుస్తులను ధరించకుండా, తగిన జాగ్రత్తలు పాటించకుండా పురుగు మందులను పిచికారీ చేసినప్పుడు వాటి విషప్రభావం మనిషిపై తీవ్రంగా ఉంటుంది. ప్రధానంగా చర్మం, కళ్లు, చెవులు, పొట్ట, గజ్జలు, కాళ్ల ద్వారా పీల్చే గాలి ద్వారా, తీసుకునే ఆహారం ద్వారా శరీరంలోకి మనిషికి తెలియకుండానే ప్రవేశించి తీవ్రమైన అనారోగ్య సమస్యలను కలిగించి అస్వస్థతకు గురిచేస్తున్నాయి.



పిచికారీ సమయంలో జాగ్రత్తలు

◆ ఎట్టి పరిస్థితిలోనూ పిల్లలతో పిచికారీ చేయించవద్దు.
◆ నాణ్యమైన చిల్లులు లేని, కారకుండా చక్కగా పనిచేసే నాప్‌సాక్ లేదా పవర్ స్ప్రేయర్‌ను వాడాలి.
◆ సరైన నాజల్ వాడాలి. నాజల్ నలకలతో మూసుకుపోతే నోటితో ఊదవద్దు. మెత్తటి గరిక పుల్లతో నలకలను తొలగించి శుభ్రపరచాలి.
◆ శరీరానికి పూర్తి రక్షణనిచ్చే సిఫారసు చేసిన దుస్తులను లేదా పొడవు చేతుల చొక్కా, పూర్తి ప్యాంటు లేదా పాదాల వరకు విడిచిన పంచె, కాళ్లకు బూట్లు, తలపాగా, కళ్లకు అద్దాలు, ముఖానికి మాస్క్ లేదా శుభ్రమైన వస్త్రాన్ని ధరించాలి.
◆ గాలివాటంగా ఉదయం, సాయంత్రం వేళల్లోనే పిచికారీ చేయాలి.
◆ పిచికారీ చేస్తున్నప్పుడు, పూర్తయిన వెంటనే తినటం, నీళ్లు తాగటం, పొగపీల్చటం చేయకూడదు.
◆ పిచికారీ పూర్తయిన వెంటనే చేతులు, కాళ్లు సబ్బుతో శుభ్రపరచుకోవాలి. దగ్గర్లో ఉన్న బావి దగ్గర గానీ, పంట కాలువల్లో గానీ, ఊరి చెరువులో గానీ స్ప్రేయరు శుభ్రపరచవద్దు.
◆ శుభ్రపరచబడిన ఖాళీ సీసాలను, డబ్బాలను పొలంలో చిందరవందరగా పడేయవద్దు. వాటిని బాగా నలగగొట్టి భూమిలో లోతుగా గొయ్యి తీసి పాతిపెట్టాలి. లేదా ఈ ఖాళీ సీసాలను బాగా విదిల్చిన పొడిమందు డబ్బాలను, ఎరువుల సంచుల్లో లేదా అట్టపెట్టెలో గానీ ఉంచి పిల్లలకు, పెంపుడు జంతువులకు దూరంగా ఉంచాలి.

◆ మందు చల్లే ప్రదేశంలో ఆహారపదార్థాలు, తాగు నీరు, పశువుల మేత ఉంచకూడదు.
◆ ఖాళీ అయిన పురుగు మందు డబ్బాలను కనీసం మూడుసార్లు నీటితో తొలిపి ఆ ద్రావణాన్ని పైరుపై పిచికారీ చేసి ఆదా చేయవచ్చు.
◆ ప్రమాదవశాత్తు విషప్రభావం కలిగితే ప్రాథమిక చికిత్స చేసి డాక్టరు వద్ద చికిత్స చేయించుకోవాలి.

జాగ్రత్తలు పాటించకుంటే ప్రమాదమే



రైతులు పంట పొలాల్లో పురుగు మందులు పిచికారీ చేసేటప్పుడు కనీస జాగ్రత్తలు తీసుకోవటం ఎంతో అవసరం. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రాణాంతకమవుతుంది. ప్రధానంగా మందు వాసన పీల్చకుండా ముఖానికి ముసుగు ధరించాలి. దీనికి సంబంధించిన ముసుగులు ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో అందుబాటులో ఉంటాయి. బయట మార్కెట్లో కూడా విక్రయిస్తారు. అలాగే తేలికపాటి శిరస్త్రాణం లేదా వాహనాలు నడిపే సమయంలో ధరించే శిరస్త్రాణాలనైనా ఉపయోగించుకుంటే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చు. పురుగు మందు శరీరంపై పడితే వెంటనే సబ్బుతో కడుక్కోవాలి. మందు పిచికారీ చేసేటప్పుడు విషప్రభావానికి గురైతే వెంటనే వైద్యుడి దగ్గరకు తీసుకెళ్లాలి. ఉపయోగించిన మందు డబ్బాను కూడా తీసుకెళ్తే డాక్టర్ దానికి సులభంగా విరుగుడు మందును ఇవ్వగలుగుతాడు. రసాయనాలను చేతులతో కలుప కూడదు. మందు పిల్లలకు అందకుండా జాగ్రత్త పడాలి.

డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు, ఖమ్మం డాట్ సెంటర్ సమన్వయకర్త

పురుగులను గుర్తించటం ఇలా..

◆ పైరునాశించిన పురుగులను తొలిదశలోనే గుర్తించాలి. వీటిని అదుపు చేయటానికి సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి. సిఫారసు చేసిన పురుగు మందులను మాత్రమే వాడాలి.
◆ అధీకృత డీలర్ల నుంచి మాత్రమే నమ్మకం ఉన్న నాణ్యమైన బ్రాండు కీటక నాశినిని కొనుగోలు చేయాలి.
◆ మందు డబ్బా సీలు సరిగా ఉన్నదో లేదో చూసి తీసుకోవాలి.
◆ ఆహార పదార్థాలతో కాకుండా విడిగా ప్యాకింగ్ చేయించుకుని జాగ్రత్తగా ఇంటికి చేర్చాలి.
◆ పిల్లలకు, పశువులకు, పెంపుడు జంతువులకు అందకుండా వంట గదులకు, నివాసముండే గదులకు వీలైతే ఇంటికి దూరంగా వేరే గదుల్లో తాళం వేసి ఉంచాలి.

మందు ద్రావణం తయారు చేయటం

★ పురుగు మందు డబ్బాలతో పాటు ఇచ్చే కరపత్రాన్ని వాడే ముందు జాగ్రత్తగా చదవాలి.
★ డబ్బాల, సీసాల సీలును, మూతలను తీసేటప్పుడు, నీటిలో కలిపేటప్పుడు, స్ప్రేయరు నింపేటప్పుడు, ముఖం మీద కళ్లలోకి శరీరం మీద పురుగు మందు చిందకుండా కళ్లకు అద్దాలు, ముఖానికి, ముక్కుకు మాస్క్ లేదా శుభ్రమైన గుడ్డను, తలకు టోపీ లేదా తలపాగా, చేతులకు రబ్బరు తొడుగులను ధరించాలి.
★ సిఫారసు చేసిన మోతాదుల్లో కీటక నాశనులను కొలిచి నీటిలో కలపాలి.

లాభాల ఆగాకర

★మార్కెట్‌లో నిలకడగా ధర..


పందిరికి అల్లుకున్న ఆగాకర తీగ

రఘునాథపాలెం, న్యూస్‌టుడే

వాణిజ్య పంటల సాగుతో పెట్టుబడులు పెరిగాయి. పంట పండినా మార్కెట్‌లో ధర సక్రమంగా లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రస్తుతం కూరగాయల సాగు ప్రత్యామ్నాయ పంటగా నిలుస్తుంది. వీటిలోనూ ఆగాకర(బోడకాకర) పంట అన్నదాతలను ఆదుకుంటోంది. ఈ పంటను సాగు చేసి స్వల్పకాలంలోనే అధిక ఆదాయం పొందుతున్నారు రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామానికి చెందిన రైతు గుత్తా వెంకటేశ్వరరావు.

పందిరి విధానంలో సాగు

పత్తి, మిర్చి వంటి వాణిజ్య పంటలు సాగుచేసి ఏటా ఒక్కొక్క కారణంతో గుత్తా వెంకటేశ్వరరావు ఆర్థికంగా ఎదుగూబొదుగూ లేని పరిస్థితిని ఎదుర్కొన్నారు. ఉద్యానశాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకంతో గత మూడేళ్లుగా కూరగాయల సాగుపై దృష్టి సారించారు. పందిరి విధానంలో బిందు సేద్యం ద్వారా నీటిని పొదుపుగా వాడుకుంటూ కూరగాయల పంటలను సాగుచేస్తున్నారు. తనకున్న మూడు ఎకరాల భూమిలో బీర, కాకర, దొండ, ఆగాకర, చిక్కుడు, పొట్ల వంటి పందిరి పంటలను, టమాటా, దోస వంటి నేల పంటలను పండిస్తున్నారు. ముఖ్యంగా ఆగాకర సాగుతో అధిక లాభాలను పొందుతున్నారు.



స్థిరమైన ధర

ఏటా ఎకరం భూమిలో ఆగాకర సాగు చేస్తున్నారు. ఆరు నెలల కాలం ఉండే ఈ పంట ద్వారా అధిక ఆదాయాన్ని పొందడమేకాకుండా, మిగిలిన కాలంలో ఇతర కూరగాయ పంటలను సాగు చేసుకోగలుగుతున్నారు. పందిరి విధానంలో ఎకరాకు సుమారు 2వేల మొక్కలు పెడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతేడాది కిలో రూ.3వేలతో విత్తనాలు కొనుగోలు చేశారు. తదుపరి వాటి గడ్డలను మూడు, నాలుగేళ్లపాటు విత్తనంగా వాడుకునే అవకాశం ఉంది. ఈ ఏడాది గడ్డలతో సాగు చేశారు. బిందు సేద్యం కావడంతో నీటి వినియోగం, ఎరువుల వాడకం తక్కువగా ఉంది. సాగుతక్కువగా ఉండి, డిమాండ్ ఎక్కువ ఉండే ఆగాకర పంటకు మార్కెట్‌లో నిలకడైన ధర లభిస్తోంది. జూన్ నెలలో విత్తడం ద్వారా సరైన సమయంలో కాపు వచ్చి నిలకడైన ధర లభించి లాభం వస్తుంది. ధర మార్కెట్‌లో కిలో రూ.160-200 వరకు నిలకడగా ఉంటోంది.

ఎకరాకు రూ.లక్ష ఆదాయం

గుత్తా వెంకటేశ్వరరావు, రైతు చిమ్మపూడి



ఆగాకర ఆరు నెలల కాలం పంట కావడంతో బిందు సేద్యం ద్వారా మిగిలిన కాలంలో టమాటా, బీర, నేల చిక్కుడు పంటలను సాగు చేస్తున్నాను. ఆగాకర ఎకరాకు 10 క్వింటాళ్లకుపైగా దిగుబడి వస్తోంది. రైతు బజారులో స్వయంగా విక్రయాలు, నిలకడైన ధర వల్ల ఏటా రూ.లక్ష ఆదాయం వస్తోంది.

పత్తి, మిర్చి వంటి వాణిజ్య పంటల సాగుతో ఎదుగూబొదుగూ లేకుండా ఉండేవాళ్లం. కూరగాయల సాగుతో నిరంతరం పని చేయాల్సి వచ్చినా లాభాలు అధికంగా పొందుతున్నాం. వాణిజ్య పంటలకు ప్రత్యామ్నాయం దొరికింది.



ప్రయాణం.. ఎంత కష్టం

వానొస్తే అడుగడుగనా గండమే. ఒక వాగు దాటినా మరోటి ముందుంటుంది. సమయం గడిచే కొద్దీ గమ్యం చేరడం భారమవుతుంది. ఇంతలో మళ్లీ వర్షం జోరందుకుంటే ఆ ప్రయాణం నరకప్రాయమే. ఇదీ మారుమూల గుండాల మండలంలో వాగులు, మట్టి రోడ్ల మీదుగా వర్షాకాలం సీజన్‌లో ప్రయాణం ప్రయాసగా మారుతోంది. ఏటా ఇవే కష్టాలు. వాగులపై కనీసం చప్టాలైనా నిర్మించాలని, రహదారులను బీటీలుగా అభివృద్ధి చేయాలని పదుల సంఖ్యలో గ్రామాల ప్రజలు వేడుకుంటున్నా పట్టించుకున్న నాథుడే లేకుండా పోయాడు. కనీసం వైద్య సేవలందించేందుకూ గడ్డు పరిస్థితులెదుర్కొంటున్నారు. గుండాల మండలం పరిధిలోని మల్లన్న వాగు వద్ద వాగుదాటగానే మట్టిరోడ్డుపై ఇరుక్కుపోయిన స్థానిక వైద్య సిబ్బంది వాహనాన్ని అతి కష్టమ్మీద ముందుకు తీసుకొస్తున్న ఈ దృశ్యమే.. గిరిజన బాటల్లో ప్రయాణ కష్టాలకు దర్పణం. గుండాల-నర్సాపురం మార్గంలో ఈ చిత్రాన్ని 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది. అధికారులూ, ప్రజాప్రతినిధులూ.. ఈ కష్టాలు కన్నారా?

గుండాల, న్యూస్‌టుడే





3ఫోటో క్లిక్

ఇరుక్కుపోయిన వాహనాన్ని బయటికి తీయడానికి ప్రయత్నిస్తున్న దృశ్యం

అడవి పందులు మొక్క జొన్న పంటలోకి రాకుండా చుట్టూ కట్టిన చీరలు



'చీర'క్షణ గోడ..!

అడవి పందుల బెడద నుంచి తాను సాగు చేస్తున్న పంటను కాపాడుకునేందుకు ఓ రైతన్న వినూత్నంగా ఆలోచించాడు. తన ఇంట్లోని రంగురంగుల పాత చీరలను తన మొక్కజొన్న తోట చుట్టూ రక్షణగా ఏర్పాటు చేశాడు. వాటిని చూసిన అడవి పందులు తోట వద్ద ఎవరో ఉన్నారకొని భ్రమపడి అటువైపు రావడం లేదు. ఇల్లెందు మండలం చల్లసముద్రం పంచాయతీ వేములవాడ గ్రామ శివారు ప్రాంతంలోని మొక్కజొన్న తోటలకు రక్షణగా చీరలను ఏర్పాటు చేసిన ఈ దృశ్యాన్ని 'న్యూస్‌టుడే' ఆదివారం క్లిక్‌మన్పించింది.

- ఇల్లెందు గ్రామీణం, న్యూస్‌టుడే



హెచ్ఎంఎస్‌లో భద్రతా సిబ్బంది చేరిక

గోదావరిఖని, న్యూస్‌టుడే: సింగరేణి భద్రత విభాగంలో పనిచేస్తున్న కొంతమంది సిబ్బంది ఆదివారం సాయంత్రం హెచ్ఎంఎస్‌లో చేరారు. ఈమేరకు గోదావరిఖనిలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. హెచ్ఎంఎస్ నాయకులు రియాజ్‌అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, భద్రత సిబ్బందికి కేడర్‌స్కీమ్ పదోన్నతులను తప్పకుండా అమలు చేయిస్తామని వెల్లడించారు. సింగరేణి ఆస్తుల రక్షణకు నిరంతరం నిఘా విభాగంగా పని చేస్తున్న భద్రత సిబ్బందిని యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. తమకు అవకాశం కల్పిస్తే తప్పకుండా కేడర్‌స్కీమ్ పదోన్నతులను అమలు చేయిస్తామని చెప్పారు. వెల్లడించారు. సమావేశంలో నాయకులు సత్తయ్య, ప్రతాపరావు, షబ్బీర్‌అహ్మద్, ప్రభాకర్, సత్యనారాయణ, శ్రీనివాస్, వీరస్వామి, నరేష్, రమేష్, శంకర్‌రెడ్డి, శంకరయ్య, గౌహర్‌బేగ్ పాల్గొన్నారు.

గుర్తింపు ఎన్నికల్లో సర్కారుకు బుద్ధి చెప్పాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న రత్నాకర్‌రావు

కొత్తగూడెం (సింగరేణి), న్యూస్‌టుడే: సర్కారుకు చెందిన సంఘంగా ఉన్న తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘానికి కార్మికులు రానున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకర్‌రావు కోరారు. ఏఐటీయూసీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటైన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల కాలంలో తెలంగాణ బొగ్గుగనికార్మికసంఘం కార్మికులకు చేసిందేమీ లేదని, ప్రభుత్వానికి, యాజమాన్యానికి తొత్తుగా మాత్రం వ్యవహరించిందని అన్నారు. ఈ ఎన్నికల నేపథ్యంలో తెరాస ప్రభుత్వానికి కూడా తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రం ఏర్పడితే సింగరేణిలో, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాల జాతర ఉంటుందని ప్రకటించిన ప్రభుత్వం కంటి తుడుపుగా ఉద్యోగాల ప్రకటనలు చేస్తూ పబ్బం గడుపుకొంటోందన్నారు. వారసత్వ ఉద్యోగాల హామీ హామీగానే మిగిలిపోయిందని, ఈ విషయంలో గుర్తింపు సంఘంగా బొగ్గుగని కార్మిక సంఘం విఫలమైందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ధనవంతులకు కొమ్ముకాసేలా పాలనను కొనసాగిస్తున్నాయని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా కార్పొరేట్ సంస్థలు, బూర్జువాలు ప్రభుత్వాలను, పాలకులను నడిపిస్తున్నారని అన్నారు. నల్లడబ్బు యజమానులను కాపాడే ప్రభుత్వం భాజపా ప్రభుత్వమని, దాన్ని వెనకేసుకొచ్చే ప్రభుత్వం మన రాష్ట్ర ప్రభుత్వమని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు, జిల్లా ఇన్‌ఛార్జి పోటు ప్రసాద్, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరాటి ప్రసాద్, గుత్తుల సత్యనారాయణ, నాయకులు కందుల భాస్కర్, బందెల నర్సయ్య, తమ్మళ్ల వెంకటేశ్వరరావు, జమలయ్య, నగేష్, కోటేశ్వరరావు, దేవరకొండ శంకర్, కొమ్మారపు ఆదాం, నాగమణి, వై.శ్రీనివాసరెడ్డి, గాయత్రి, నిర్మల, మణి తదితరులు పాల్గొన్నారు.

అంకిత భావం అవసరం

పాల్వంచ పట్టణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తోన్న ఆర్ఎమ్పీ వైద్యులు అంకితభావంతో పని చేయాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు యావగంటి అర్జున్‌రావు అన్నారు. ఆదివారం బొల్లోరిగూడెంలోని ఫంక్షన్ హాల్లో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల వైద్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్ఎమ్పీ వైద్యులకు ఆ సంఘ గుర్తింపుకార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు ఉపేందర్, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహీం, రామారావు, రమేష్‌బాబు, రవికాంత్ పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదవాలి



మాట్లాడుతున్న ఖమ్మం జిల్లా ఆర్సీవో పుల్లయ్య

పాల్వంచ పట్టణం, న్యూస్‌టుడే: పాల్వంచ మండల పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశాలల్లో విద్యార్థుల ఆదివారం తల్లిదండ్రుల సమావేశం, నూతన కమిటీ ఏర్పాటు జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా ఆర్సీవో పుల్లయ్య, కొత్తగూడెం భద్రాద్రిజిల్లా డీసీవో అలివేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య వేడుకల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని, కేటీపీఎస్‌లో సేవలందిస్తున్న ఇరవైమంది పూర్వ విద్యార్థులను సన్మానించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా ఆర్‌సీవో పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులంతా క్రమశిక్షణతో ఉండటంతో పాటు బాగా చదువుకోవడం వల్ల ఉన్నతస్థానాలకు చేరుకుంటారని సూచించారు. ప్రభుత్వం ఉన్నతంగా చదువుకునే విద్యార్థుల కోసం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. కేవలం చదువే కాకుండా అన్నిరంగాల్లోను విద్యార్థులు ముందుండాలన్నారు. అనంతరం లాటరీ పద్ధతి ద్వారా తల్లిదండ్రుల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, కేటీపీఎస్ ఎస్ఈ వరప్రసాద్, జిల్లా స్వారోస్ బాధ్యులు, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రేణుకకు భాజపా నాయకుల వినతి


కమిటీ అధ్యక్షురాలు రేణుకా చౌదరికి సమస్యలను వివరిస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు

కొత్తగూడెం రామవరం, న్యూస్‌టుడే: ఉపరితల గనుల్లో పేలుళ్లతో నష్టపోయిన బాధితులకు న్యాయం చేయాలని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ రేణుకాచౌదరి, సభ్యులకు భాజపా జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. కొత్తగూడెంలో పర్యటిస్తున్న పార్లమెంటరీ బృందాన్ని కలిసిన భాజపా నాయకులు ఇల్లెందు పట్టణంలో 15 నుంచి 20వార్డుల వరకు ఉన్న స్థానికులు, మణుగూరులో గాంధీనగర్, శేషగిరినగర్, భగత్‌సింగ్ నగర్ ప్రజలు ఉపరితల గనుల పేలుళ్లతో ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడుతున్నారని, సమస్యల పరిష్కారంలో యజమాన్యం నిర్లక్ష్యవైఖరిని అవలంబిస్తుందన్నారు. సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని బృందానికి వివరిస్తు వినతి పత్రాన్ని అందజేశారు. పార్టీ జిల్లా నాయకులు సీతారాం, యర్రంరాజు బెహరా, కండిప్రభాకర్, పృధ్వీ, రమేశ్, లాల్ సింగ్, వీరు తదితరులు పాల్గొన్నారు.

15న కొత్తగూడెంలో సింగరేణి కార్మిక పోరుబాట

ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: అక్టోబర్ 5న జరిగే సింగరేణి కార్మిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సెప్టెంబర్ 15న కొత్తగూడెంలో సింగరేణి కార్మిక పోరుబాట కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెదేపా జిల్లా అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈమేరకు హైదరాబాద్‌లోని తెదేపా కార్యాలయంలో తెదేపా తెలంగాణ అధ్యక్షుడు ఎల్.రమణ, కార్యనిర్వాహక అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిలతో ఆదివారం తుళ్లూరి సమావేశమయ్యారు. సింగరేణి కార్మికుల పక్షాన నిలబడేందుకు తెదేపా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు బ్రహ్మయ్య తెలిపారు. కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య, నాయకులు పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఎల్.రమణ, రేవంత్‌రెడ్డితో సమావేశమైన జిల్లా అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య

రాజ్యపురస్కారానికి పట్టుదలతో సాధన చేయాలి

గోదావరిఖని, న్యూస్‌టుడే: సింగరేణి సంస్థ స్కౌట్ ఉద్యమానికి ఎంతో తోడ్పాటునందిస్తుందని జీఎం విజయ్‌పాల్‌రెడ్డి వెల్లడించారు. గోదావరిఖని బడెన్‌పావెల్ పార్కులో భారత స్కౌట్, గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తృతీయ సోపాన్ పరీక్ష శిబిరం ఆదివారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా స్కౌట్ ఉద్యమానికి సింగరేణి సహకారం అందిస్తుందన్నారు. సింగరేణి ప్రోత్సాహం ద్వారానే రాష్ట్రపతి అవార్డులు అందుకుంటున్నారని, ఈసారి రాజ్య పురస్కారానికి ఎంపికయ్యేందుకు పట్టుదలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్కౌట్ మాస్టర్లు విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి వారిలో నైపుణ్యం పెంచాలని, దాని ద్వారా రాష్ట్రపతి అవార్డులతో పాటు రాజ్య పురస్కారానికి ఎంపిక కావడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. స్కౌట్ ఉద్యమానికి అందరు భాగస్వాములు కావాలని, గోదావరిఖనిలోని అన్ని పాఠశాలల్లో స్కౌట్ యూనిట్లను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్కౌట్ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ పెరుగుతుందని, ఐదు రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమాల్లో మరింత ఉత్సాహంగా తయారు కావాలన్నారు. ఈ శిబిరంలో ఇల్లెందు, కొత్తగూడెం, మణుగూరు, గోలేటి, శ్రీరాంపూర్ ప్రాంతాలకు చెందిన 52 మంది స్కౌట్, 10 మంది మాస్టర్లు హాజరయ్యారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ మంచాల శ్రీనివాస్, సీనియర్ పీవో సిహెచ్.గంగాధర్, సింగరేణి డిస్ట్రిక్టు స్కౌట్ ఆర్గనైజింగ్ కమిషనర్ కె.వి.రమణ, క్యాంపు నాయకులు కె.భాస్కర్, రోవర్ స్కౌట్ నాయకునిగా కె.రాంచెందర్‌రావు, స్కౌట్ మాస్టర్ పి.సాయి, నిరంజన్, సుధాకర్, రవికిరణ్‌చారీ, వేణు, శక్తికుమార్, సాజిత్, ప్రకాశరావు, కుమారస్వామి, సుగుణరాజు, రాజేశం, మల్లయ్య, చంద్రమౌళి, వెంకటస్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే లక్ష్యం

యైటింక్లయిన్‌కాలనీ, న్యూస్‌టుడే: సింగరేణి కార్మికుల కోసం ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కొంటామని హెచ్ఎంఎస్ ప్రధానకార్యదర్శి రియాజ్‌అహ్మద్ అన్నారు. ఆదివారం ఆర్జీ-2 డివిజన్‌లోని ఓసీపీ-3 కృషిభవన్ ఆవరణలో నిర్వహించిన ద్వార సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు సంఘాలు స్వలాభం కోసం యాజమాన్యానికి తొత్తులుగా మారి కార్మికుల హక్కులను తాకట్టుపెట్టిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. సింగరేణి చరిత్రలో కేవలం హెచ్ఎంఎస్ మాత్రమే నాడు, నేడు యాజమాన్యానికి వ్యతిరేకంగా పని చేస్తున్న విషయం గ్రహించాలన్నారు. తమపై కక్ష సాధింపు చర్యగా ఎక్కడికి పడితే అక్కడికి బదిలీ చేశారని, అయినా కార్మికుల పక్షానే నిలిచామన్నారు. పదో వేతన సవరణలో కార్మికులకు లాభదాయకమైన ఒప్పందం చేయడంలో తమ సంఘం తీవ్రంగా కృషి చేసిందని రియాజ్‌అహ్మద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్‌లో చేరిన పలువురు కార్మికులకు కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. సమావేశంలో ఎన్.దశరథంగౌడ్, వీరస్వామి, ప్రతాప్‌రావు, జె.రామయ్య, సోమయాజులు, మామిడితిరుపతి, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ప్రమీల



పీవీకాలనీ (మణుగూరు), న్యూస్‌టుడే: అఖిల భారత యాదవ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలిగా మునుకోటి ప్రమీల రాణి ఎంపికయ్యారు. ఆదివారం పాల్వంచ పెద్దమ్మతల్లి ఆలయం వద్ద జరిగిన జిల్లా సమావేశంలో ఈ మేరకు ఎంపిక చేసినట్లు ఆమె 'న్యూస్‌టుడే'కు తెలిపారు. తనను జిల్లా అధ్యక్షురాలిగా ఎంపిక చేసిన రాష్ట్ర నాయకులు మచ్చా శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు మల్లిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

తాలిపేరు ప్రాజెక్టులో పెరిగిన వరద

చర్ల, న్యూస్‌టుడే: చర్ల మండలంలోని తాలిపేరు ఉధ్ధృతి పెరుగుతోంది. ఆదివారం రాత్రి ఎగువ నుంచి భారీగా వరద నీరు రావడంతో ప్రాజెక్టులో 10 గేట్లు ఎత్తివుంచి 35 వేల క్యూసెక్కుల చొప్పున వరద నీరు విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి చింతవాగు, రోటెంతవాగులు సైతం ఉధ్ధృతంగా ప్రవహిస్తూ 'తాలిపేరు'లో కలుస్తున్నాయి. దీంతో వరద పోటు పెరిగింది. జలాశయంలో సోమవారం ఉదయానికి మరింత వరద నీరు వచ్చే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు.

ఏరియాలో స్వచ్ఛపక్వాడను విజయవంతంగా కొనసాగించాలి: జీఎం

ఇల్లెందు గ్రామీణం(సింగరేణి), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛపక్వాడ కార్యక్రమాన్ని ఏరియాలోని అన్ని గనులు, విభాగాల్లో విజయవంతం చేసేందుకు ఉద్యోగులు, కార్మికులు, అధికారులు కృషిచేయాలని జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఏరియా వైద్యశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను జీఎం ఇతర అధికారులు, వైద్యశాల సిబ్బందితో కలిసి తొలగించి పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. దోమలు వ్యాప్తి చెందకుండా వీధులను శుభ్రం చేయాలని, దీని కోసం కాలనీల్లో అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారు. అన్ని ఏరియాల్లో అత్యుత్తమంగా స్వచ్ఛపక్వాడ చేసిన ఏరియాకు ఉత్తమ అవార్డును సంస్థ అందించనుందని అది ఇల్లెందు ఏరియాకు తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లెల సుబ్బారావు, ఆసుపత్రి పర్యవేక్షకుడు నేరుళ్ల, వైద్యులు పూర్ణచందర్, ఉదయ్‌కుమార్, డీజీఎం(ఎఫ్అండ్ఏ) రామకృష్ణ, అధికారులు బాబుల్‌రాజు, నజీర్‌బాషా, గోవర్ధన్‌రెడ్డి, చెన్నయ్య, జి.హరి, నర్సింహారావు, రాజేశ్వరరావు, సమచార సమన్వయకర్త సత్యనారాయణపాసీ తదితరులు పాల్గొన్నారు.


వైద్యశాలలో చెత్తను తొలగిస్తున్న జీఎం, అధికారులు

ఆశా కార్యకర్తల పెంచిన వేతనాల అమలుకు చర్యలు: బుడన్‌బేగ్

ఖమ్మం బుర్హాన్‌పురం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఆశాకార్యకర్తలకు పెంచిన వేతనాలను అమలు చేసేందుకు ఇప్పటికే చర్యలకు ఉపక్రమించిందని ఐడీసీ ఛైర్మన్, తెరాస జిల్లా అధ్యక్షుడు బుడాన్‌బేగ్ అన్నారు. ఆదివారం నగరంలోని రామకృష్ణ ఫంక్షన్‌హాలులో ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల ఆశాకార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనాల పెంపు జీవో విడుదల కాలేదని, అది అమలు కాదని కొంత మంది దుష్ప్రచారం చేస్తున్నారని, అయితే ప్రభుత్వం అమలు చేసేందుకు ప్రయత్నాలు పారంభించిందన్నారు. అవసరమైతే పార్టీ తరుపున ప్రభుత్వం దృష్టి విషయాన్ని తీసుకెళ్లి అమలు చేసేందుకు కృషిచేస్తామన్నారు. సమావేశంలో జిల్లా కన్వీనర్ బి.కరుణ, తెరాస నగర అధ్యక్షుడు, కార్పొరేటర్ కె.మురళి, నాయకులు ప్రమీలరాణి, రమణ, జ్యోతి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తెరాస జిల్లా అధ్యక్షుడు, ఐడీసీ ఛైర్మన్ బుడన్‌బేగ్



అశ్వారావుపేటలో నీటి జల్లుల నడుమ మట్టి ప్రతిమ నిమజ్జనం



ఖమ్మం: వివేకానంద పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన మట్టి విగ్రహం



గార్లలో మట్టి గణపయ్యకు శాకాంబరి అలంకారం

ఇటు వేడుకోలు.. అటు వీడుకోలు



ఖమ్మం: మున్నేరు నదిలో గణనాథుణ్ని నిమజ్జనం చేస్తున్న యువతులు

సత్తుపల్లి మండల పరిధిలోని తోగ్గూడెంలో సత్తెమ్మ తల్లి ఆలయం సమీపంలోని ఓ చెట్టు మొదలులో గణపతి ఆకృతిని పోలి ఉండటంతో భక్తులు ఆ చెట్టు గణపతికి పూజలు చేస్తున్నారు. ఈ దృశ్యాన్ని 'న్యూస్‌టుడే' క్లిక్ మనిపించింది.

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే



ఓ వైపు మండపాల్లో మంత్రోచ్ఛారణలు.. ఇంకోవైపు వీధుల్లో నిమజ్జనోత్సవాలు.. వెరసి ఆదివారం ఏ పల్లెను చూసినా ఆధ్యాత్మిక వాతావరణమే కనిపించింది. మూడ్రోజుల పాటు బొజ్జ గణపయ్యకు పూజలు చేసిన భక్తులు పలువురు ఆదివారం ఘనంగా ఊరేగింపు నిర్వహించి స్వామివారికి వీడ్కోలు పలకగా, నవరాత్రులు నిర్వహించనున్న మండపాల్లో ఇదే సమయంలో పూజా కార్యక్రమాలు వేడుకగా జరిపించారు. పలు మండపాల్లో నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు జరిపించారు.

- న్యూస్‌టుడే, యంత్రాంగం



తల్లాడ: కుర్నవల్లిలో వినాయకుని ఊరేగింపు



ఖమ్మం: మామిళ్లగూడెంలో పూజలందుకున్న పల్లకీలోని లంబోదరుడు



అశ్వారావుపేటలో నిమజ్జనోత్సవం



ఖమ్మం: మధురానగర్‌లో సరస్వతీ పూజలో పాల్గొన్న చిన్నారులు

సార్వత్రిక డిగ్రీ, పీజీ ప్రవేశాల గడువు పొడిగింపు

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ లేదా తత్సమాన కోర్సులు(10+2) లేదా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అర్హత పరీక్ష ఉత్తీర్ణులైన అభ్యర్థులు డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు ప్రవేశాలు జరుగుతున్నాయని ఖమ్మం ప్రాంతీయ అధ్యయన కేంద్రం సహాయ సంచాలకులు డాక్టర్.ఏ.రమాదేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో చేరాలనుకునే వారు తమకు సమీపంలోని ఆన్‌లైన్ సెంటర్లలో దరఖాస్తులు రిజిస్ట్రేషన్ చేయించాలి. దరఖాస్తుకు, సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు జత పరచి అధ్యయన కేంద్రంలో సమర్పించేందుకు సెప్టెంబరు 7వతేదీ వరకు గడువు పొడిగించినట్లు రమాదేవి తెలిపారు. అదే విధంగా ద్వితీయ సంవత్సరం, తృతీయ సంవత్సరంలో చేరటానికి గడువు సెప్టెంబరు 7వతేదీ వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీలో చేరటానికి కూడా సెప్టెంబరు 7వతేదీ వరకు గడువు పొడిగించినట్లు రమాదేవి తెలిపారు. అభ్యర్థులు తమ అడ్మిషన్ ఫీజులు గడువు లోగా ఏపీ లేదా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా మాత్రమే చెల్లించాలి. ఇతర వివరాలకు ఖమ్మంలోని అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని ఆమె సూచించారు.



మమత వైద్య కళాశాల సమీపంలోని పవన్‌తేజ అపార్టుమెంటులో మట్టిగణపతిని ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వేదవైష్ణవి శాస్త్రీయ నృత్యం ప్రదర్శించి అందరినీ ఆకట్టుకుంది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొంగర వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, అపార్టుమెంటు వాసులు పాల్గొన్నారు.

- ఖమ్మం అర్బన్, న్యూస్‌టుడే

30న మండల స్థాయి సదస్సులు నిర్వహించాలి

కొత్తగూడెం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజీ మ్యూజియం బెంగళూరు, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ ట్రెనింగ్(ఎన్‌సీఈఆర్టీ) సంయుక్త నిర్వహణలో మండల స్థాయి సదస్సు(సెమినార్)ను ఈ నెల 30న ప్రతి మండల పరిధిలో నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్‌సీహెచ్.హయగ్రీవాచార్య తెలిపారు స్వచ్ఛ భారత్ 'రోల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రామిసెస్ అండ్ ఛాలెంజ్స్' అనే అంశంపై సెమినార్‌ను మండల స్థాయిలో నిర్వహించి ప్రథమ, ద్వితీయ విజేతల వివరాలు డీఈఓ కార్యాలయంలో అందించాలని మండల విద్యాశాఖాధికారులకు సూచించారు. సెప్టెంబరు మొదటి వారంలో కొత్తగూడెంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి సదస్సు ఉంటుందన్నారు. 8, 9, 10వ తరగతుల విద్యార్థులు మాత్రమే ఇందులో పాల్గొనడానికి అర్హులన్నారు.

TENTH Mathematics

Polynomials

Lets consider the expressions that are not polynomials

i) $10\sqrt{x}+2$ ii) $5x^{1/3}+3$

iii) $4x^{-1}+\frac{1}{x^2}$ iv) $1+x^2+x^3+x^4+.....$

v) $\sqrt{-2}\,x^2+5x$

In the first three examples the powers of 'x' are not whole numbers hence these are not polynomials. In the fourth example even though the powers of the variable 'x' are whole numbers, it is the sum of infinite terms hence it is not a polynomial. Also $\sqrt{-2}\,x^2+5x$ is not a real polynomial as the coefficient of x^2 is $\sqrt{-2}$ which is not a real number.

Therefore for an expression to be called as a polynomial check for ....

i) Number of terms (must be finite)

ii) Coefficients of various powers of x (must be real numbers)

iii) Various powers of the variable x (must be whole numbers)

★ Try to write three examples for polynomials and three expressions that are not polynomials.

Degree of a polynomial

Consider $p(x) = x^2 + 2x + 1$

The highest power of x in the polynomial p(x) is called as the degree of the polynomial. In the above example it is 2. Hence, p(x) is a polynomial of degree 2 which is called as a quadratic polynomial.

★ The polynomials of degree one are called as Linear polynomials

Ex: $2x+5$, $\sqrt{3}\,y-2$

A Polynomial in variable x is an expression containing the sum of a finite number of terms of the form ax^n for any real number 'a' and any whole number 'n'.

Examples of polynomials:

i) x^2+2x+3 ii) $\sqrt{2}\,x+5$

iii) $\frac{3}{5}x^3+\frac{2}{7}x^2+\frac{1}{3}x+4$

ప్రతిభ

Write a cubic polynomial...

★ The polynomials of degree two are called as quadratic polynomials.

Ex: $\frac{1}{5}x^2-2x+3$, $5y^2-\sqrt{2}\,y$

★ The polynomials of degree three are called as cubic polynomials

Ex: $3y^3+1$, $5p^3+\frac{1}{3}p+\sqrt{2}\,p+8$

In general a polynomial in variable x of degree n where 'n' is a natural number is given by $p(x) = a_0x^n + a_1x^{n-1} + a_2x^{n-2} + ... + a_{n-1}x + a_n$ where $a_0, a_1, a_2, ... a_n$ are real numbers and $a_0 \neq 0$.

In general we write ....

★ Linear polynomial as $ax + b$ where a, b are real numbers and $a \neq 0$.

★ Quadratic polynomial as $ax^2 + bx + c$ where a, b and c are real number and $a \neq 0$.

★ Cubic polynomial as $ax^3 + bx^2 + cx + d$ where a, b, c, d are real numbers and $a \neq 0$.

Observe that in the above general forms of writing Linear, Quadratic and Cubic polynomials the condition $a \neq 0$ is necessary.

Q: Why do you think in the polynomial of degree 5, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ the condition $a \neq 0$ is necessary?

★ If a = 0, the polynomial p (x) reduces to $p(x) = bx^4 + cx^3 + dx^2 + ex + f$ which is a polynomial of degree 4 and not degree 5.

Hence, while writing the general form of the polynomial of degree 5 i.e, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ it is necessary to write $a \neq 0$.



Writer:
V. Padma Priya
Senior Teacher

★ Try to write general form of the polynomial in x of degree 4 value of the polynomial.

★ Let p(x) be a polynomial and k be any real number then the value of p(x) at x = k is given by p(k).

Q: If $p(x) = x^2 - 8x + 12$ find p(2) and $p\left(\frac{1}{2}\right)$

Sol: $p(x) = x^2 - 8x + 12$

$p(2) = 2^2 - 8 \times 2 + 12$

$= 4 - 16 + 12 = 0$

$p\left(\frac{1}{2}\right) = \left(\frac{1}{2}\right)^2 - 8\left(\frac{1}{2}\right) + 12$

$= \frac{1}{4} - 4 + 12 = \frac{33}{4}$

Zeros of a polynomial

A real number 'k' is said to be the zero of the polynomial p (x) if p (k) = 0.

In the above example p (2) = 0 hence, x = 2 is the zero of the polynomial $p(x) = x^2 - 8x + 12$.

A polynomial of degree n has atmost n zeros.

★ Linear polynomial ax+b has one zero $x = \frac{-b}{a}$

★ Quadratic polynomial has atmost 2 zeros.

Q: Write a Quadratic polynomial that has no real zeros.

Sol: Quadratic polynomials of the form $ax^2 + b$ has no real zeros.

Ex: $2x^2 + 5$ has no real zeros

As $x = \pm\sqrt{\frac{-5}{2}}$ are not real number.

Q: Write a Quadratic polynomial that has one zero.

Sol: A Quadartic polynomial that can be expressed as $(a + b)^2$ or $(a - b)^2$ has one zero.

Ex: $x^2 - 4x + 4$ It can be written as $(x - 2)^2$, has one zero, x = 2.

Ex: $x^2 + 6x + 9$

It can be written as $(x + 3)^2$, has one zero x = –3

★ Quadratic polynomial of the form ax^2 has one zero x = 0.

Q: Write a Quadratic polynomial with three terms that has no real zeros.

A: The Quadratic polynomial with three terms i.e, $ax^2 + bx + c$ has no real zeros if $4ac > b^2$

For ex: $2x^2 + 3x + 5$ has no real zeroes. Here a = 2, b = 3, c = 5; $4ac = 4 \times 2 \times 5 = 40 > 9$.

★ Try to write a polynomial of degree 8 with 5 terms.

★ Try to write a cubic polynomial with 2 terms that has one zero.

★ Try to write a quadratic polynomial with two terms that has no zero.

BANK EXAMS

Quantitative Aptitude

The area of the rectangle...



Writer:
- Dr. G.S. Giridhar
Director, RACE Institute

Directions (Q.1 - 5): In each of the following questions, a question is followed by information given in three statements. You have to study the question along with the statements and decide, the information given in which of the statement(s) is necessary to answer the question.

1. What is the area of a right-angled triangle?

I. The base of the triangle is X cm.

II. The height of the triangle is Y cm.

III. The hypotenuse of the triangle is 2 cm.

1) Only I & II 2) Only II

3) Only II & III 4) Any two of the three

5) None of these

2. What is the average age of the six members A, B, C, D, E & F in a family?

I. Total age of D & E is 14 years.

II. Average age of A, B, C and F is 50 years.

III. Average age of A, B, D and E is 40 years.

1) Only I & II 2) Only I & III

3) Only II & III 4) All I, II & III 5) None

3. What is the rate of interest pcpa?

I. The amount doubles itself a simple interest in 10 years.

II. The difference between the compound interest and the simple interest on an amount of Rs.15,000 in two years is Rs.150.

III. The compound interest accrued in 8 years is more than the amount (principal).

1) Only I 2) Only II 3) Only II & III

4) Only I & III 5) Only either I or II

4. What are the marks scored by Abhijit in English?

I. The marks scored by Abhijit in Maths is more than his marks in science by 20.

II. Total marks scored by Abhijit in Maths, Science and English is 198.

III. The marks scored by Abhijit in Science is more than his marks in English by 12.

1) Any two of the three 2) Only II & III

3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements

5) None of these

5. In how many days will B alone complete the work?

I. A and B together can complete the work in 8 days.

II. B and C together can complete the work in 10 days.

III. A and C together can complete the work in 12 days.

1) Only I & II 2) Only II & III 3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements.

5) None of these

6. The length of a rectangle is three-fifth of the side of a square. The radius of a circle is equal to side of the square. The circumference of the circle is 132 cm. What is the area of the rectangle if the breadth of the rectangle is 8 cm?

1) 112.4 sq. cm. 2) 104.2 sq. cm.

3) 100.8 sq. cm. 4) Cannot be determined

5) None of these

7. Five-ninth of a number is equal to twenty five percent of second number. Second number is equal to one-fourth of third number. The value of third number is 2960. What is 30 percent of first number?

1) 88.8 2) 99.9 3) 66.6

4) Cannot be determined 5) None of these

8. Smallest side of a right angled triangle is 8 cm less than the side of a square of perimeter 56 cm. Second largest side of the right angled triangle is 4 cm less than the length of rectangle of area 96 sq. cm. and breadth 8 cm. What is the largest side of the right angled triangle?

1) 20 cm 2) 12 cm 3) 10 cm

4) 15 cm 5) None of these

Key with Solutions

1-4; Are of right-angled triangle

$= \frac{1}{2} \times l \times b \times h$ and hypotenuse

$= \sqrt{b^2 + h^2}$

Combining any two of the three given statements we can find the area of the triangle

2-1; From I and II we can only find the average ages of the family.

3-5; Only either I or II.

4-3; Marks obtained by Abhijit in English → E

Marks obtained by Abhijit in Science → S

Marks obtained by Abhijit in Math → M

We got the following equations

M = S + 20, M + S + E = 198, S = E + 12

We need all the three statements to solve the equations.

5-3; We need all three equations to solve the equation.

6-3; $2\pi r = 132$

$\Rightarrow 2 \times \frac{22}{7} \times r = 132$

$\Rightarrow r = \frac{132 \times 7}{2 \times 22} = 21$c m

∴ Side of square = 21 cm

∴ Length of the rectangle $= \frac{3 \times 21}{5}$ cm

∴ Area of the rectangle $= \frac{3 \times 21}{5} \times 8$

= 100.8 sq.cm.

7-2; Second number $= \frac{1}{4} \times 2960 = 740$

∴ First number $\times \frac{5}{9} = \frac{740 \times 25}{100}$

$\Rightarrow$ First number $= \frac{740}{4} \times \frac{9}{5} = 333$

∴ 30% of 333 $= \frac{333 \times 30}{100} = 99.9$

8-3; Side of a square $= \frac{\text{Perimeter}}{4} = \frac{56}{4} = 14$ cm

∴ Smallest side of the right angled triangle = 14 – 8 = 6 cm.

Length of rectangle $= \frac{\text{Area}}{\text{Breadth}} = \frac{96}{8} = 12$ cm

∴ Second side of the triangle =12 – 4 = 8 cm

∴ Hypotenuse of the right angled triangle

$= \sqrt{6^2 + 8^2} = \sqrt{36 + 64} = \sqrt{100} = 10$ cm

కరెంట్ అఫైర్స్



ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి హర్మన్ ప్రీత్‌కౌర్ 171 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.

ప్రతిభ

'ఆనంద లహరి' కార్యక్రమ ఉద్దేశం...?



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

1. అయోధ్యలో వివాదాస్పద ప్రాంతంలో రామమందిరం నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని 2017 ఆగస్టు 21 న ప్రకటించిన ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ మండలి ఛైర్మన్ ఎవరు? (దీనికి ప్రతిగా వివాదాస్పద ప్రాంతానికి దూరంగా, ముస్లింలు అత్యధికంగా ఉండే ప్రాంతంలో 'మజీద్ ఎ అమన్' పేరుతో మసీదును నిర్మించాలని కోరారు.)
ఎ) సయ్యద్ వసీం రిజ్వీ బి) మహ్మద్ అజం ఖాన్
సి) మోహ్‌సిన్ రజా డి) బుక్కల్ నవాబ్

2. 2017 ఆగస్టు 21 నుంచి రెండు వారాలపాటు దక్షిణ కొరియా ఏ దేశంతో కలిసి 'ఉల్చి ఫ్రీడం గార్డియన్' పేరిట వార్షిక సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది?
ఎ) చైనా బి) అమెరికా
సి) రష్యా డి) ఉత్తర కొరియా

3. ఏ రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా అక్కడ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కజిరంగా జాతీయ పార్కులో 2017 ఆగస్టులో 346 జంతువులు మృత్యువాతపడ్డాయి?
ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) బిహార్
సి) ఉత్తరాఖండ్ డి) అసోం

4. ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'తల్ అఫర్' నగరం ఏ దేశంలో ఉంది? (ఉగ్రవాద సంస్థ 'ఇస్లామిక్ స్టేట్' నుంచి తల్ అఫర్ నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఈ దేశ సైనిక బలగాలు 2017 ఆగస్టులో దాడులు ప్రారంభించాయి.)
ఎ) లిబియా బి) సిరియా
సి) ఇరాక్ డి) సౌదీ అరేబియా

5. 2018 ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలకు రష్యా చేస్తున్న ఏర్పాట్లను కళ్లకు కట్టేలా 'గో మారడోవియా' పేరుతో ఆకట్టుకునేలా డాక్యుమెంటరీని రూపొందించి, వార్తల్లో నిలిచిన విశాఖపట్నం యువకుడు?
ఎ) వేల్పుల సాకేత్‌బాబు బి) సాగి శ్రీహరి వర్మ
సి) అవ్వారు శ్రీనివాసరావు డి) చుక్కా రాజశేఖర్

6. ఇళ్లలో దొంగతనాలను అరికట్టడం, నేర నియంత్రణలో భాగంగా తాళం వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ విధానం (LHMS-లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను ఇటీవల ఏ రాష్ట్ర పోలీసులు అందుబాటులోకి తెచ్చారు?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) తెలంగాణ డి) కర్ణాటక

7. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రామ్‌నాథ్ కోవింద్ 2017 ఆగస్టు 21 న తొలిసారిగా ఏ నగరంలో పర్యటించారు?
ఎ) లేహ్ బి) గువహటి (గౌహతి)
సి) పోఖ్రాన్ డి) అహ్మదాబాద్

8. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు ఏ రోజున ఘన సన్మానం జరిగింది? (ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యకు సన్మానం చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.)
ఎ) ఆగస్టు 20 బి) ఆగస్టు 21
సి) ఆగస్టు 22 డి) ఆగస్టు 23

9. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ (ఐయూసీఆర్) - 2017 సదస్సును 2017 ఆగస్టులో ఎక్కడ నిర్వహించారు? (మూడేళ్లకోసారి జరిగే ఈ సదస్సును భారత్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి. ఇది 24 వ సదస్సు.)
ఎ) విశాఖపట్నం బి) దిల్లీ
సి) హైదరాబాద్ డి) బెంగళూరు

10. అమెరికా సైనిక బలగాల కమాండర్ ఇన్‌చీఫ్ హోదాలో ఆర్లింగ్టన్‌లోని ఫోర్ట్ మయర్‌లో ఏ రోజున నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దక్షిణాసియా విధానాన్ని ఆవిష్కరించారు?
ఎ) 2017 ఆగస్టు 20 బి) 2017 ఆగస్టు 22
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 26

11. ప్రజల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏ పేరుతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది? (సామాజిక రుగ్మతలైన వరకట్నం, బాల్యవివాహాలు, లింగవివక్ష, మత్తుపదార్థాలు, కులవివక్ష లాంటి వాటిని రూపుమాపేందుకు దోహదపడేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో ప్రతీ వారాంతంలో 4 గంటలపాటు నిర్వహించనున్నారు.)
ఎ) సంతోష లహరి బి) నవ్వుల హరివిల్లు
సి) విజ్ఞాన వినోదం డి) ఆనంద లహరి

12. రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలు, రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏ రోజున హైదరాబాద్ శివారు బుద్వేల్‌లో విద్యాసంస్థలు, రెడ్డి హాస్టల్ భవన సముదాయానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
ఎ) 2017 ఆగస్టు 22 బి) 2017 ఆగస్టు 23
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 25

13. ఐఐటీ, ఐఐఎస్‌సీల్లోని పరిశోధక (పీహెచ్‌డీ) విద్యార్థులకు ఇకనుంచి ప్రతినెలా ఎంత మొత్తంలో ఫెలోషిప్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది? (ప్రస్తుతం ఈ విద్యార్థులకు రూ. 25 వేలు మాత్రమే ఫెలోషిప్ అందుతోంది. అయిదేళ్లపాటు వీటిని అందజేస్తారు. వీటిని పొందే సమయంలో విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసేందుకు వీలుండదు.)
ఎ) రూ. 40 వేలు బి) రూ. 50 వేలు
సి) రూ. 60 వేలు డి) రూ. 70 వేలు

14. 2017 ఆగస్టు 19 న ఏ రాష్ట్రంలోని ఖతౌలి వద్ద పూరీ-హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 23 మంది మరణించారు? (ఒడిశాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మధ్య 2370 కి.మీ. దూరాన్ని కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ 48 గంటల్లో పూర్తి చేస్తుంది).
ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) ఒడిశా
సి) ఉత్తరాఖండ్ డి) పశ్చిమ్ బంగ

15. ప్రభుత్వ, ప్రయివేట్ స్థలాల్లో వేధింపులు, గృహహింస, ఈవ్‌టీజర్ల నుంచి మహిళలను రక్షించేందుకు 2017 ఆగస్టు 19 న తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన హెల్ప్‌లైన్ నంబరును గుర్తించండి. (మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయంలో ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. మహిళలు, బాలికల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా 'స్వరక్ష' పేరిట సదస్సులు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.)
ఎ) 161 బి) 171 సి) 181 డి) 191

16. ఏ దేశంలో కుష్ఠువ్యాధి నిర్మూలనకు కృషి చేసి, ఆ దేశ మదర్ థెరిసాగా పేరుపొందిన జర్మనీ వైద్యురాలు రూత్ ఫా 2017 ఆగస్టు 10 న మరణించారు?
ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్
సి) నేపాల్ డి) శ్రీలంక

17. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం ఎంత అటవీ భూమి మళ్లింపునకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ 2017 ఆగస్టు 17 న ఆమోద ముద్ర వేసింది?
ఎ) 10,444.89 హెక్టార్లు బి) 11,444.89 హెక్టార్లు
సి) 12,444.89 హెక్టార్లు డి) 13,444.89 హెక్టార్లు

18. 2017 ఆగస్టు 2 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష ప్రకారం 2017 జులై 28 నాటికి భారత విదేశీ మారక నిల్వలు ఎంత మొత్తానికి చేరాయి?
ఎ) 192.9 బిలియన్ డాలర్లు
బి) 292.9 బిలియన్ డాలర్లు
సి) 392.9 బిలియన్ డాలర్లు
డి) 492.9 బిలియన్ డాలర్లు

19. కింది అంశాల్లో సరైంది ఏది?
1) ఆవు వల్ల సమకూరే ప్రయోజనాలపై పరిశోధన చేపట్టడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం 19 మంది సభ్యులతో శాస్త్ర సాంకేతిక మంత్రి హర్షవర్ధన్ నేతృత్వంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.
2) పంచగవ్య అని పిలిచే ఆవు పాలు, మూత్రం, పేడ, పెరుగు, నెయ్యితో వ్యవసాయం, ఆరోగ్యపరంగా, ఇతరత్రా కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా రుజువు చేసే ప్రాజెక్టులను ఈ సంఘం ఎంపిక చేస్తుంది.
3) ఈ కార్యక్రమానికి ప్రభుత్వం 'సైంటిఫిక్ వాలిడేషన్ అండ్ రిసెర్చ్ ఆన్ పంచగవ్య (ఎస్‌వీఏఆర్‌వోపీ)గా నామకరణం చేసింది.
4) ఎస్‌వీఏఆర్‌వోపీకి మార్గదర్శకత్వం వహించే సంఘం కాలవ్యవధి మూడేళ్లుగా ప్రభుత్వం పేర్కొంది.
ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 3, 4 డి) పైవన్నీ

20. 'ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్' అనే డాక్యుమెంటరీని దర్శకుడు సుమన్ ఘోష్ ఎవరి జీవితంపై రూపొందించారు?
ఎ) ఏపీజే అబ్దుల్ కలాం బి) ప్రణబ్ ముఖర్జీ
సి) నరేంద్ర మోదీ డి) అమర్త్యసేన్

21. ఐక్య రాజ్య సమితి ఆర్థిక సామాజిక మండలి (ECOSOC) ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధిపై 2017 జులైలో న్యూయార్క్‌లో నిర్వహించిన అత్యున్నత రాజకీయ వేదిక (హెచ్‌ఎల్‌పీఎఫ్) సమావేశంలో మన దేశం నుంచి పాల్గొన్న ఏకైక రాష్ట్రం ఏది?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) కేరళ

మూగబోయిన బిగ్ బెన్



✪ దాదాపు రూ. 240 కోట్లతో చేపడుతున్న మరమ్మతులు, ఆధునికీకరణ పనుల కారణంగా లండన్‌లోని ప్రఖ్యాత గడియారం 'బిగ్‌బెన్' 2017 ఆగస్టు 21 న మూగబోయింది.

✪ వ్యవహారికంగా బిగ్‌బెన్, ది గ్రేట్ బెల్‌గా పిలుస్తున్నప్పటికీ అధికారికంగా దీన్ని ఎలిజబెత్ టవర్‌గా పేర్కొంటారు.

✪ 13 టన్నుల బరువుండే బిగ్‌బెన్ మళ్లీ 2021 లో మోగనుంది. బిగ్‌బెన్ రోజూ ప్రతి గంటకూ ఒక్కసారి చొప్పున మోగుతుంది. దీనిచుట్టూ ఉండే నాలుగు గంటలు ప్రతి 15 నిమిషాలకు ఒకసారి మోగుతాయి.

22. కింది అంశాల్లో సరైనవి ఏవి?
1) దేశంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉండే రాష్ట్రాలతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) రూపొందించిన జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా మూడు, అయిదు స్థానాల్లో నిలిచాయి.
2) ఈ జాబితాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉంది.
3) దిల్లీ (2), హరియాణా (4), తమిళనాడు (6), కేరళ (7), మహారాష్ట్ర (8), కర్ణాటక (9), మధ్యప్రదేశ్ (10) తొలి 10 స్థానాల్లో నిలిచాయి.
4) 2016 జాబితాలో కూడా గుజరాత్, దిల్లీ తొలి రెండు స్థానాల్లోనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో, తెలంగాణ 13 వ స్థానంలో ఉన్నాయి.
ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) పైవన్నీ

23. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.
1) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఆగస్టు 19 న భారతీయ ఆహార, వ్యవసాయ మండలి (ఐసీఎఫ్ఏ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) నాయకత్వ పురస్కారానికి ఎంపికయ్యారు.
2) ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విధాన నాయకత్వ విభాగం కింద కేసీఆర్‌ను పురస్కారానికి ఎంపిక చేసింది.
3) సెప్టెంబరు 5 న దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగే ప్రపంచ వ్యవసాయ నాయకత్వ శిఖరాగ్ర సదస్సులో కేసీఆర్ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారికి 2008 నుంచి ఈ పురస్కారాన్ని ఐసీఎఫ్ఏ అందిస్తోంది.
4) తెలంగాణలో వివిధ పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు, వ్యవసాయదారుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు విశేష కృషి చేస్తున్నందుకు కేసీఆర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండలి ఛైర్మన్ ఎంజే ఖాన్ ప్రకటించారు.
ఎ) 1, 2 బి) 1, 2, 3
సి) 1, 3, 4 డి) పైవన్నీ

మూడుసార్లు తలాక్ చెల్లదన్న సుప్రీంకోర్టు



★ మూడుసార్లు (ట్రిపుల్) తలాక్ చెప్పి విడాకులు తీసుకునేందుకు ముస్లింలలో ఉన్న పద్ధతి చెల్లనేరదని 2017 ఆగస్టు 22 న సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చాలా కాలం నుంచి వివాదానికి, చర్చోపచర్చలకు తావిస్తున్న ఈ విధానంపై సర్వోన్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఖురాన్ మూల సూత్రాలకూ ఇది వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించింది.

★ ఈ మేరకు 3-2 ఆధిక్యంతో అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 395 పేజీలతో సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఏ రకంగా చూసినా ఈ పద్ధతి సరికాదని చెబుతూ, 1400 ఏళ్లుగా ముస్లిం సమాజంలో కొనసాగుతూ వచ్చిన ఆచారానికి తెరదించింది.

★ ముమ్మారు తలాక్‌తో విడాకులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం తాజా తీర్పు వెలువరించింది. సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీలతో పాటు భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ అనే సంస్థ ఈ పిటిషన్లు దాఖలు చేశాయి.

★ ముమ్మారు తలాక్ పద్ధతి రాజ్యాంగ అతిక్రమణేనని, దీన్ని రద్దు చేయాల్సిందేనని జస్టిస్ కురియెన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.ఎఫ్. నారీమన్, జస్టిస్ యు.యు. లలిత్ అభిప్రాయపడగా, ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమనీ, దాన్ని ఆరునెలల పాటు నిలుపు చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్. ఖేహర్, జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ తమ తీర్పులో అభిప్రాయపడ్డారు.

జవాబులు

1–ఎ	6–ఎ	11–డి	16–ఎ	21–ఎ
2–బి	7–ఎ	12–ఎ	17–సి	22–డి
3–డి	8–బి	13–డి	18–సి	23–డి.
4–సి	9–సి	14–ఎ	19–డి	
5–బి	10–బి	15–సి	20–డి	

హాయ్! బుజ్జీ!!

కష్టాల్ని ఓర్చి పనిచేసినప్పుడే మనిషికి విజయం విలువ తెలుస్తుంది
– అబ్దుల్ కలాం

ఒకే ప్రశ్న



ఇప్పటి రెండు రూపాయల నాణెం బరువెంతో తెలుసా?

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quarter = నాలుగో భాగం
- మలయజం = చందనం

చిలిపి ప్రశ్న

సముద్రము మధ్యలో ఏముంటుంది?

చెప్పుకోండి చూద్దాం

పక్కనున్న పెద్ద కథనం మొత్తం చదివితే ఇక్కడి ఖాళీల్ని పూరించొచ్చు. ఏ రూపాయి ఎక్కడ తయారైందో గుర్తించి గడుల్లో రాయండి.



1



2

అది ఎవరు?



పైనున్న గణపతిని పోలిఉన్న దెవరు?

a




b



c



ఎంతెంత గొప్పంట.. రూపాయి బిళ్లంట!



కొత్తక వింత పాతొక రోత అన్నది సామెత. అందుకే మొన్నొచ్చి తళతళ మెరిసిపోతున్న కొత్త 200 నోటును మనమంతా ఆసక్తిగా చూస్తున్నాం. అది చూసి రూపాయి బిళ్ల చిన్నబోయింది. 'ఇప్పుడిప్పుడు వచ్చిందని అంతా దాన్ని చిత్రంగా చూస్తున్నారు. మరి ఎప్పటి నుంచో ఉన్న మా నాణేల్ని మాత్రం ఎప్పుడూ పట్టించుకోరేం. అసలు పిల్లాడి చేతిలో అమ్మ ఒక్క నాణెం పెట్టిందంటే వాడి ముఖంలో ఆనందం చూడాలి. అసలదీ రూపాయి మజాకా' అంటూ దాని గొప్పలేవో తనే చెప్పడం ప్రారంభించింది.

మన దేశంలో ఐదు, పది వేల నోట్లూ ఉండేవి తెల్సా. ఎప్పుడంటే 1954–1978ల మధ్య.

గ్రాఫిక్: **పార్థు**



మా చరిత్ర ఎంతో ఘనమండీ!

- ప్రపంచంలో మొదటగా డబ్బు నాణేలు వాడిన వాళ్లలో భారతీయులూ ఒకరు. క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దం నుంచీ ఇక్కడ మా గలగలున్నాయి.
- 1509-1529ల మధ్య శ్రీకృష్ణదేవరాయలు పాలనలో మా నాణేలన్నీ బంగారంతోనే తయారయ్యేవి. మౌర్యుల కాలంలో వెండి నాణేలే డబ్బులు.
- ఇప్పుడంటే మా విలువ తగ్గి పెద్ద నోట్ల వాడకం పెరిగిపోయిందిగానీ.... మీ తాతలు, ముత్తాతలూ అంతా మమ్మల్నే వాడేవాళ్లు. పైసలతోనే పళ్లూ, కూరగాయల్లాంటివీ కొనుక్కునేవాళ్లు. పైసా, రెండు, మూడు పైసల్లాంటి నాణేలు ఇప్పుడు మీలో ఎంత మందికి తెలుససలు? చూద్దామన్నా కనిపించవిప్పుడు.
- ఇప్పుడు మీరు చూస్తున్న మా నాణేలు 1950 తర్వాత తయారైనవే. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మమ్మల్ని తయారు చేయిస్తుంది.
- మేమంతా ఓ రకమైన ఉక్కు, నికెల్ లోహాలతో తయారవుతున్నాం.

మా పుట్టుక ఇక్కడేనండీ!

మేమూ, మా అన్నలూ ఎక్కడ నుంచి పుట్టుకొస్తామో తెలుసా? హైదరాబాద్, ముంబయి, కోల్‌కతా, ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాల నుంచి. అక్కడి ప్రభుత్వ తయారీ కేంద్రాల్లో తయారవుతాం.

మేం ఎక్కడ తయారయ్యామన్న దాన్ని మీరు చిటికెలో చెప్పేయొచ్చు. నాణెంపై ఎప్పుడు తయారైందో తెలిసేలా సంవత్సరం సంఖ్య ఉంటుంది కదా. దానికి కిందవైపు చూడండి. అక్కడ గుండ్రటి చుక్క ఉంటే నోయిడా, నక్షత్రం ఉంటే హైదరాబాద్, డైమండ్ ఉంటే ముంబయి, ఏ గుర్తూ లేకపోతే కోల్‌కతాలో తయారయినట్లు అర్థమన్నమాట.

ఆశ్చర్యపోతారండీ!

- ఇంతకీ మా తయారీకి ఎంత ఖర్చవుతుందో తెలుసా? మా పెద్దన్న పది నాణెం తయారీకి ఆరు రూపాయలకు పైగా ఖర్చు పెట్టాల్సిందే.
- మా చిన్నన్న ఐదు రూపాయల నాణేన్ని చూసుంటారు. ఆ మధ్య ఓసారి దీన్ని బంగ్లాదేశ్ వాళ్లు స్మగ్లింగే చేసేసుకున్నారు. ఎందుకనుకుంటున్నారు. గడ్డం గీసుకునే బ్లేడ్‌ల తయారికి. దిట్టంగా ఉండే ఒక ఐదు బిళ్లని కరిగిస్తే ఆరు బ్లేడ్‌లు తయారవుతాయట. వాటిని రెండు రూపాయలకొకటి చొప్పున అమ్మేసేవారు. అంటే ఐదు బిళ్లని కరిగించి 12 రూపాయల విలువైన బ్లేడ్‌లను అమ్మేసేవారన్న మాట. తర్వాత ఈ విషయం మన ప్రభుత్వానికి తెలిసి వీటిని అక్రమ రవాణాని నిలిపేసిందిలేండి.

నవ్వుల జల్లులు!

టీచర్: రామూ! పులికీ, కోడికీ తేడా ఏంటో చెప్పు?

రాము: పులి క్రూర జంతువు, కోడి కూర జంతువు టీచర్!



టీచర్: ఒక భోజనం ప్లేటు 100 రూపాయలైతే రెండు భోజనాలు ఎంతవుతాయిరా?

కిట్టు: రెండు ప్లేట్లే రెండొందలవుతాయి. భోజనంతో కలిపైతే చాలానే ఎక్కువ అవుతాయేమో టీచర్!

- తోట తిరుపతిరావు, విశాఖపట్నం

సుడోకు

5	3				4			
		4	1					
1			9		6		8	3
9	7		3	2		6		
				4				
		3		6	9		7	2
3	5		6		7			4
					2	7		
			8				3	1

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

అపాయంలో ఉపాయం!

కథ



ఒక చెరువులో ఒకే ఒక్క మొసలి ఉండేది. దానికి అహంకారం ఎక్కువ. అది చేపలతో తానే రాజుగా ప్రకటించుకుంది. చేపలు మొసలికి భయపడి అంగీకరించి, తమను కాపాడే బాధ్యత కూడా రాజుగారిదేనని మొసలితో అన్నాయి. మొసలి అందుకు అంగీకరించింది.

ఒక రోజు ఆకాశం నుంచి వచ్చిన కొంగ నీటిపైనున్న ఒక చేపను తన్నుకుపోయింది. అప్పుడు మిగతా చేపలు మొసలిని తప్పు పట్టాయి. మొసలికి కోపం వచ్చి 'మీకు ఇష్టం లేకపోతే ఈ చెరువు విడిచి, భూమిపైకి వెళ్లిపొండి' అని అంది. చేపలు మారుమాట్లాడకుండా కుక్కిన పేనుల్లా ఉండిపోయాయి. భూమిపైకి వెళ్తే అవి బతకవు గదా!

అప్పుడు చేపల్లోని ఒక తెలివిగల చేప మొసలితోనే కొంగల పని పట్టాలనుకుంది. దాని దగ్గరకు వెళ్లి 'మొసలి మామా! నీవు మమ్మల్ని కాపాడాలి. నీవు నీటికి రాజువు. కాబట్టి మాకు కూడా నీవే రాజువు. అంటే నీవే మా దిక్కు. మాకు నీవు దేవునితో సమానం' అని అంది.

మొసలి పరమానందం చెందింది. ఆ చేపతో 'నేనేం చెయ్యాలి. ఆ కొంగపై నుంచి ఎగిరివచ్చి చేపను తన్నుకుపోయింది. నీటిలో అడుగుపెట్టనీ దాని సంగతి చెబుతా' అని అంది.

అప్పుడు మేధావి చేప 'మొసలి మామా! నీవు పైకి నీ ముఖం కొద్దిగా కనిపించేటట్లు ఉండి చేపలా నటించు, ఆ కొంగ రాగానే దాన్ని నీ నోటితో లాగు' అంటూ సలహా ఇచ్చింది.

కొద్దిసేపటికే పైన ఎగురుతూ వచ్చిన కొంగ మొసలిని చేపగా భ్రమించి, నీటిపైన కనబడి, కనబడనట్లున్న మొసలిని తన ముక్కుతో అందుకోబోయింది. అదే అదనుగా మొసలి దాన్ని నోటితో పట్టి లాగి చంపేసింది. ఇది గమనించిన మిగతా కొంగలు తుర్రుమన్నాయి. చేపలు ఆనందపడ్డాయి. తెలివిగల చేప ఉపాయంతో చేపలకు కొంగ బాధ తప్పి హాయిగా జీవించాయి.

- సంగనబట్ల రామకిష్టయ్య

జవాబులు: ఒకే ప్రశ్న: 5.62 గ్రాములు
చిలిపి ప్రశ్న: ఉప్పు,
చెప్పుకోండి చూద్దాం:
1. నోయిడా
2. ముంబయి
అది ఎవరు: a

సుడోకు



సమావేశంలో మాట్లాడుతున్న మేకల మల్లిబాబు

యాదవులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

పాల్వంచ సాంస్కృతికం, న్యూస్‌టుడే: యాదవులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షుడు మేకల మల్లిబాబు అన్నారు. ఆదివారం పెద్దమ్మగుడి సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆ సంఘం జిల్లా సర్వసభ్య సమావేశాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పరమేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదవుల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. అలాగే యాదవులు ఐక్యంగా ఉండి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో అత్యధికంగా యాదవులే ఉన్నారన్నారు. ఉత్తర ప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లో మంత్రులు, ముఖ్యమంత్రులుగా చేసిన ఘనత యాదవులదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పలు సమస్యలు విన్నవించగా సానుకూలంగా స్పందించి గొర్రెలు రుణాలు రూపంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. 130 గొర్రెల సహకర సంఘాలు ఉన్నాయన్నారు. ఈ జిల్లాలో 29 సహకర సంఘాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గొర్రెల పెంపకం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు, నాగసీతారాములు, ఎర్రగడ్డ లక్ష్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మానసిక ఒత్తిడి తగ్గడానికి సోమవారం చేయాల్సిన దానాలు? ధూమ్ర వర్ణ గణపతిని పూజిస్తే వాస్తుదోషాలు పోతాయా? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బలరామకృష్ణులు (రాజశేఖర్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'టమేటో పలావు', మీచేతివంట 'బజ్జీమిర్చికూర', 'వంకాయపల్లీకుర్మా', జస్ట్ ఎమినిట్ 'మిరియాలగారెలు' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: నటి సితార, నటుడు రాజారవీంద్రలతో..., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్

01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 హంగామా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ.8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
- ★ ఆయుష్ (ఉ.9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ.10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మాయా మోహిని (నరసింహరాజు, స్మిత), 10-00: మార్నింగ్ షో: మాయదారి మరిది (సుమన్, మహాలక్ష్మి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అల్లుడుగారు (మోహన్‌బాబు, శోభన), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: కడపరెడ్డెమ్మ (శారద), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: సతీసావిత్రి (ఏఎన్నార్, ఎస్. వరలక్ష్మి), 10-00: సెకండ్‌షో: బంగారుకాపురం (కృష్ణ, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – తమిళ్ మసాలా వడ & గుమ్మడిపండు లడ్డు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బనానా చీజ్ పొర్రిడ్జ్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – గ్రీన్ స్మూతీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - అటుకుల ఉప్మా & ఆలూ చిప్స్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - కారమణి సుండల్ ఊతప్పం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – షెజ్వాన్ టోఫు పరోటా, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఆపిల్ స్వీట్ బూందీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అవకాడో ఓట్స్ ఛాట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – మెక్సికన్ ఫ్రైడ్ ఫిష్ & మెక్సికన్ చికెన్ బుర్రిటో, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - పైనాపిల్ రసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – యాపిల్ క్రంబుల్స్ కేక్ & స్పెషల్ ఎగ్ నూడిల్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – చిల్లి గార్లిక్ పొటాటోస్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ సలాడ్, మ.3.30: అతిథి – మీ ఇంటింటి నేస్తం, మ.5.15: స్నాక్స్ - బొబ్బర్ల కుడుములు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: సిద్ధి వినాయక ఆలయం, ఆస్టిన్ అమెరికా 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గణపతి పంచాయతన మందిరం, సాంగ్లీ, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 28-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచారామాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 గణపతి దర్శనం, 08-30 జై..జై గణేశా (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జై..జై గణేశా (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 మహాగణపతిం, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: బుజ్జిగాడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దటీజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బలుపు.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

జెమిని: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: జానకి వెడ్స్ శ్రీరామ్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: జేమ్స్ బాండ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: నువ్వొస్తానంటే నేనొద్దంటానా.

HBO: **ఉదయం:** 06-00 జొనా హెక్స్, 07-03 స్పై కిడ్స్2: ఐలాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 08-55 చార్లీ అండ్ ది చాకొలెట్ ఫ్యాక్టరీ, 10-52 ది డార్క్‌నైట్, **మధ్యాహ్నం:** 01-23 ఐరన్ మ్యాన్ 3, 3-13 డీప్ బ్లూ సీ, **సాయంత్రం:** 05-00 ది ఎకౌంటెంట్, 06-56 జాక్ ది జియంట్ స్లేయర్, **రాత్రి:** 9-00 షావొలిన్ సాకర్, 10-49 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2.

పత్తిలో గులాబి రంగు పురుగు నివారణ

ప్రస్తుతం పత్తి 50నుంచి 65రోజుల దశలో ఉంది. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ గులాబి రంగు పురుగు (రెక్కల పురుగు) ఉనికిని గమనించటం జరిగింది. ఈ పురుగు గత రెండు సంవత్సరాలుగా బీటీ పత్తినికూడా ఆశించి నష్టపరుస్తోంది. కాబట్టి ఈ పురుగు ఉధృతిని తెలుసుకొని సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టి పురుగులను నివారించాల్సిన అవసరం ఉందని ఖమ్మం డాట్‌సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు.

గులాబిరంగు పురుగు: తల్లి పురుగులు లేత ఆకుల అడుగు భాగాన, లేత కొమ్మల పైన, పూమొగ్గల పైన, లేత కాయల పైన, రక్షక పత్రాల పైన గుడ్లను గుంపులుగా లేదా విడివిడిగా పెడతాయి. ఈ గుడ్ల నుంచి బయటకు వచ్చిన కంటికి కనిపించని చిన్న లార్వాలు పూమొగ్గ లోనికి తొలుచుకుపోయి లోపల పదార్థం తిని వాటిని గుడ్డిపూలుగా మార్చుతాయి. పురుగు కాయ లోనే ఉండి గింజలను తినటం ద్వారా దూది రంగు, నాణ్యత పూర్తిగా దెబ్బ తింటాయి. పురుగు లార్వా దశ మొత్తం కాయ లోనే గడపటం వల్ల కాయ పగిలిన తర్వాత మాత్రమే నష్టాన్ని గుర్తించగలం. ఈ పురుగు నష్టాన్ని గుర్తించటానికి పొలం లోని గుడ్డి పూలను, కాయలను తెరిచి లోపలి భాగాన్ని చూస్తే లోపల గులాబిరంగు గొంగళి పురుగును గమనించవచ్చు.



పత్తిని ఆశించిన గులాబి రంగు పురుగులు

చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు: పత్తి విత్తిన 45 రోజుల నుంచి గులాబి రంగు పురుగు ఉనికిని గమనించటానికి ఎకరాకు 4-5 లింగాకర్షక బుట్టలను అమర్చి బుట్టలో వరుసగా మూడు రోజులు 7-8 తల్లి రెక్కల పురుగులు పడటం గమనించితే లేదా 10 శాతం గుడ్డిపూలు గమనిస్తే వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. ఎకరాకు 8 లింగాకర్షణ బుట్టలు పెట్టుకుంటే పురుగుల ఉధృతిని నియంత్రించవచ్చు. పురుగు నష్టపరిమితి స్థాయి దాటిన వెంటనే 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. అవసరమయితే క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లేదా థయోడికార్బ్ 1.5 గ్రా. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారీ చేయాలి. పంట కాలంలో ఒకటి రెండుసార్లు మాత్రమే సింథటిక్ పైరిత్రాయిడ్స్ మందులైన సైఫర్‌మెత్రిన్ 25 శాతం 1 మి.లీ లేదా లామ్డాసైహాలోత్రిన్ 5 శాతం 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. పంట మార్పిడి పద్ధతిని ప్రతి రెండు మూడేళ్లకోసారి విధిగా పాటించాలి. తక్కువ కాలపరిమితి గల రకాలను ఎంపిక చేసుకొని సకాలంలో విత్తుకోవటం ద్వారా గులాబిరంగు పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చు. పత్తి పంట దగ్గర్లో బెండ పంట లేకుండా చూసుకోవాలి. గట్ల మీద, చుట్టూ కలుపు మొక్కలు లేకుండా తీసెయ్యాలి. నీటి వసతి ఉన్నప్పటికీ పత్తిని ఏడు నెలలకు మించి సాగు పొడిగించ కూడదు. నీటి వసతి ఉన్న చోట రెండో పంటగా ఇతర ఆరుతడి పంటలను సాగు చేయటం ఉత్తమం. పత్తి మోళ్లను చేలో నిల్వ చేయకూడదు.

–న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

అపరాలలో పల్లాకు తెగులు



పల్లాకు తెగులు సోకిన పైరు

ఖరీఫ్‌లో ప్రస్తుతం అపరాల పంట పూతదశలో ఉంది. ఈ సమయంలో అధిక ఉష్ణోగ్రత, వర్షభావ పరిస్థితుల వలన పెసర పంటను రసంపీల్చే తెల్లదోమ ఆశించిందని, ఈ పురుగుల వలన అక్కడక్కడ పల్లాకు తెగులు కనిపిస్తుంది.

తెల్లదోమ: తల్లి, పిల్ల పురుగులు ఆకులు అడుగు భాగాన చేరి రసం పీల్చడం వలన మొక్క ఎదుగుదల తగ్గిపోతుంది. ఇది మొక్క తొలిదశలో అధిక నష్టం కలుగచేస్తాయి. ఈ తెల్లదోమ పల్లాకు తెగులు వ్యాప్తిలో కీలకపాత్ర పోషిస్తాయి. దీని వలన మొక్కల ఆకులు పసుపురంగుకు మారి, ఎదుగుదల లేక పూత, కాత మందగిస్తుంది. పొలమంతా పసుపు రంగుకు మారుతుంది.

నివారణ: పల్లాకు తెగులు సోకిన మొక్కలను పీకి పొలం బయటికి చేర్చి తగులబెట్టడం ద్వారా ఈ తెగులు వ్యాప్తిని అరికట్టవచ్చు. పసుపు రంగు జిగురు డబ్బాలను పొలంలో ఉంచి పురుగు ఉధృతి గమనించి తగిన చర్యలు చేపట్టాలి. పురుగు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు వేప కషాయం 5 శాతం ద్రావణం పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నపుడు 300 మి.లీ. క్వినాల్‌ఫాస్ లేదా 400 మి.లీ. ట్రైజోఫాస్ 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారి చేయాలి. పొలంలోనూ గట్ల పైన కలుపు లేకుండా చూడాలి. మెట్ట పెసరలో నేల తేమ తగ్గిన వెంటనే అంతరకృషి చేయాలి.

ఇసుక మేటల్లో నిజాలు సమాధి!

అయిదేళ్ల క్రితం 'సహకారం' పేరిట సాగిన స్వాహాపర్వం

- 'పాతగొమ్మూరు' నిర్వాహకుల నుంచి నేటికీ రికవరీ శూన్యం
- ఆరు సంఘాల్లో నాడు యథేచ్ఛగా సాగిన అక్రమాలు

'సహకారం' పేరుతో యథేచ్ఛగా సాగిన అక్రమాలను తేల్చారు. ఆ తర్వాత విచారణ పేరుతో ఆ అవినీతి పర్వంలోని నిజానిజాలను సమాధి చేశారు. అయిదేళ్ల క్రితం జరిగిన వ్యవహారంపై విచారణల పేరుతో కాలయాపన చేస్తుండటం విమర్శలకు తావిస్తుండగా.. అక్రమార్కుల్లో ధీమాను పెంచుతోంది. మన్యంలో ఐటీడీఏ సాక్షిగా సాగిన అక్రమంపై ఇప్పటికీ సంబంధిత యంత్రాంగం నోరు మెదపక పోవడం గమనార్హం. ఈ అక్రమాలలో ఉన్నతాధికారుల పాత్ర ఉందా? అనే అనుమానాలకు తావిచ్చేలా విచారణ పర్వం కొనసా...గుతోంది. అందుకే చర్యలకు వెనుకాడుతున్న వాదనకు ఊతమిస్తోంది.



పాతగొమ్మూరు ఇసుకర్యాంపు నిర్వహించిన ప్రాంతం

బూర్గంపాడు, న్యూస్‌టుడే

మన్యం ప్రాంతంలో అయిదేళ్ల క్రితం గోదావరిలో నిర్వహించిన సహకార ఇసుక ర్యాంపుల్లో చోటుచేసుకున్న అక్రమాలపై ప్రభుత్వం ఉదాసీనత వ్యవహరిస్తోంది. అవిభాజ్య ఖమ్మం జిల్లాలో భద్రాచలం ఐటీడీఏ అధికారులు బూర్గంపాడు, వెంకటాపురం, చర్ల, భద్రాచలం మండలాల్లో ఏర్పాటు చేసిన 6 సహకార ఇసుక ర్యాంపుల్లో భారీగా అక్రమాలు చోటుచేసుకున్నాయి. ఈ అక్రమాల విలువ సుమారు రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు ఉండొచ్చని స్థానిక గిరిజన సంఘాలు ఆరోపించారు. ఈ ఆరోపణల్లో నిజానిజాలు తేల్చేందుకు అప్పటి పాల్వంచ ఆర్డీవోను విచారణాధికారిగా నియమించారు. తదనంతర ఒక్క బూర్గంపాడు మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలోని పాతగొమ్మూరులోనే అక్రమార్కులు రూ.31 లక్షలు స్వాహా చేసినట్లు అధికారికంగా నిగ్గుతేల్చారు. ఆ తర్వాత మిగిలిన వాటిల్లోనూ అవకతవకలను గుర్తించేందుకు ఆడిట్ యంత్రాగానికి సిఫారసులు చేయగా.. నేటికీ అతీగతీ లేకుండా పోయింది.



ఇసుకర్యాంపు సహకార శాఖ కార్యాలయం

2012, సెప్టెంబరులో అప్పటి ఐటీడీఏ పీవో వీరపాండియన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఇసుక ర్యాంపుల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైంది. 2013, జులై నెలలో వీటి ముగిసిన కార్యకలాపాలు ముగిశాయి. ఈ మధ్య కాలంలో ర్యాంపుల నిర్వహణలో పలు అక్రమాలు చోటు చేసుకున్నాయి. వీటన్నింటికీ పాతగొమ్మూరు సహకార సంఘం ఓ నిదర్శణంగా నిలిచింది. ఈ సంఘం ప్రారంభమే ఓ వివాదంగా మారింది. గ్రామాల్లో తీర్మానం చేసిన కార్యవర్గానికి బదులుగా ఈ సంఘం రిజిస్ట్రేషన్ వేరేవారి పేర్లతో జరిగినట్లు తెలిసింది. పాత గొమ్మూరు ర్యాంపులో తీసిన మొత్తం ఇసుక పరిమాణం 64,457.5 క్యూబిక్ మీటర్లు కాగా, అక్రమాలు వెలుగు చూసే నాటికి విక్రయించిన పరిమాణం 25,154 క్యూబిక్ మీటర్లు. ఇంకా మిగిలి ఉండాల్సిన ఇసుక పరిమాణంలో వృధా పోగా 10,303 క్యూబిక్ మీటర్ల ఇసుక తక్కువగా ఉందని తేల్చారు. దీని ప్రకారం అక్రమంగా మాయమైన ఇసుక రూపంలో రూ.30.91 లక్షలు దుర్వినియోగమైనట్లు నిగ్గు తేల్చారు. సహకార సంఘంలోని కొందరు సభ్యులు కుమ్మక్కై అక్రమంగా ఇసుక తరలించి అమ్ముకున్నారనే విషయం కూడా తదనంతరం వెలుగు చూసింది. 2013, ఆగస్టు 10వ తేదీన వే బిల్లులు లేకుండా ఇసుక తరలిస్తూ పట్టుబడిన లారీలను అక్రమాలకు సాక్ష్యంగా గుర్తించారు. ర్యాంపుల నిర్వహణలోనూ భారీగా నిధులు స్వాహా చేశారనే ఆరోపణలపై నేటికీ సరైన విచారణ జరగకపోవడంగ గర్హణీయం. అక్రమాల్లో కొన్నింటినే గుర్తించడం విమర్శలకు తావిచ్చింది. ఇసుక ర్యాంపులో రూ.80 లక్షల దాకా దుర్వినియోగమైనట్లు వచ్చిన తీవ్ర ఆరోపణలపై పలు దఫాలుగా జరిగిన విచారణలలో.. చాలా వాటిని అధికారయంత్రాంగం కప్పిపుచ్చుకోగలిగింది. అధికారికంగా నిగ్గు తేల్చిన అవినీతి విలువను రూ.31 లక్షలకు తగ్గించగలిగారు. ఈ మొత్తాన్నీ అక్రమార్కుల నుంచి తిరిగి రాబట్టడంలో విఫలమయ్యారు. ఇక మన్యం ప్రాంతంలోని మొత్తం ఆరు ఇసుకర్యాంపులలో జరిగిన రూ.కోట్లల్లో అక్రమాలు జరిగాయన్నది విమర్శ. పైగా.. ఈ ఇసుకర్యాంపులను ఎంతో చక్కగా నిర్వహిస్తూ, సహకారసంఘాల సభ్యులు లాభాలు పొందారనే ప్రచారం కోసం అప్పట్లోనే ఓ లఘుచిత్రాన్ని(డాక్యుమెంటరీ) చిత్రీకరించేందుకు ఏకంగా రూ.3 లక్షలు ఖర్చు చేసినట్లు లెక్కలు చూపడం మరో అవినీతి కోణానికి నిదర్శనం. ఐటీడీఏకు ప్రత్యేకంగా ప్రచార విభాగంతో పాటు సహకారసంఘాలు విజయాలు సాధిస్తే వాటిని స్ఫూర్తిదాయకంగా ప్రపంచానికి తెలియజేసేందుకు మీడియా సంస్థలున్నా, ఈ ప్రచారచిత్రం కోసం ఎందుకు ఖర్చు చేశారనేది అంతుచిక్కని సందేహం.

ట్రాక్టర్లలోనూ అక్రమాలే...

మన్యంలో ఇసుక సహకార సంఘాలకు రూ.1.13 కోట్ల వ్యయంతో మంజూరు చేసిన 17 ట్రాక్టర్లు కూడా దుర్వినియోగానికి వేదికయ్యాయి. ఈ ట్రాక్టర్ల నిర్వహణలో సంఘాలలోని కొందరు సభ్యులే పెత్తనం చేసి, నిధులు దుర్వినియోగం చేశారనే ఆరోపణలు వచ్చాయి. వీటిపై కనీసం విచారణ కూడా చేయలేదన్న వాదన వినిపిస్తోంది. బూర్గంపాడు మండలం పాతగొమ్మూరు ఇసుక ర్యాంపు సహకార సంఘానికిచ్చిన నాలుగు ట్రాక్టర్ల నిర్వహణలో ఖర్చులు పోగా వచ్చిన లాభాల్ని సభ్యులందరికీ పంచాల్సి ఉంది. వీటిలో నిధులు స్వాహా చేయడమే కాకుండా.. రెండు ట్రాక్టర్లను ప్రయివేటు ఫైనాన్స్ సంస్థల్లో అనధికారికంగా తాకట్టు పెట్టి ఆ డబ్బునూ స్వాహా చేశారన్న ఆరోపణలొచ్చాయి. ఇతర సంఘాల్లోనూ ట్రాక్టర్ల నిర్వహణలో ఇదే తంతు జరిగినట్లు భద్రాచలం ఐటీడీఏ అధికారులకు అప్పట్లోనే ఫిర్యాదులందాయి. ఈ వ్యవహారాలపై కనీసం విచారణ కూడా చేయకుండా వదిలేశారనే ఆరోపణలున్నాయి. రాజకీయ ఒత్తిళ్లకు తోడు.. అక్రమాల్లో కొందరు ఉన్నతాధికారుల పాత్ర కూడా ఉందనే కారణంతోనే విచారణల నివేదికలు బుట్టదాఖలు చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం స్పందించి, భద్రాచలం ఐటీడీఏ సాక్షిగా జరిగిన ఈ అక్రమాలకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు నాయకులు, గిరిజన సంఘాల బాధ్యులు కోరుతున్నారు. అప్పుడైనా ప్రభుత్వ పాలనలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామన్న మాటకు సార్థకత చేకూరుతుందన్నది ప్రజల నివేదన.

అర్హులైన సభ్యులకు ఇళ్ల స్థలాలు

కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు ● టీఎన్జీఓ హౌస్ బిల్డింగ్ సొసైటీ సమావేశంలో తీర్మానం

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: ఖమ్మంలోని టీఎన్జీఓ కాలనీల్లో ఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాలను అర్హులైన సంఘ సభ్యులకు కేటాయించాలని, మిగిలిన స్థలంలో కొత్తగా మరిన్ని ఇళ్ల స్థలాలు గుర్తించి నూతన సభ్యులను చేర్చుకుని వారికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని టీఎన్జీఓ హౌజ్ బిల్డింగ్ కో ఆపరేటివ్ సొసైటీ సాధారణ సర్వసభ్య సమావేశం తీర్మానించింది. ఖమ్మంలోని టీఎన్జీఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం నిర్వహించిన సొసైటీ సర్వసభ్య సమావేశంలో రెండు జిల్లాలకు చెందిన వివిధ శాఖల ఉద్యోగులు హాజరయ్యారు. సొసైటీ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మంలోని కరుణగిరి, రాపర్తి నగర్ ప్రాంతాల్లోని టీఎన్జీఓ కాలనీల్లో గత కొన్నాళ్లుగా చేపడుతున్న అభివృద్ధి పనులు, సొసైటీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యకలాపాలు వివరించారు. సొసైటీ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని తీర్మానించారు. సంఘంలో మొత్తం 1686 మంది సభ్యులున్నారన్నారు. ప్రస్తుతం రెండు కాలనీల్లో 141 ఇళ్ల స్థలాలు ఖాళీగా ఉన్నాయని వాటిలో పాత సభ్యులు 58 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించాల్సి ఉందన్నారు. కొత్తగా 83 మందిని సభ్యులుగా చేర్చుకుని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించి రిజిస్ట్రేషన్ చేయాలని సమావేశంలో తీర్మానించారు. రెండు కాలనీల్లో 233 ఖాళీ స్థలాలున్నాయని, వాటిని చదును చేయటం ద్వారా 100 ఇళ్ల స్థలాలు (ప్లాట్లు) చేయవచ్చని, మిగతా 133 చిన్న ముక్కలుగా మిగులుతాయని వాటిని సైతం నూతనంగా సంఘంలో చేరే సభ్యులకు కేటాయించాలని, ఈ ప్రక్రియ కోర్టు ఆదేశాలు, విజిలెన్స్ రిపోర్ట్, సహకార శాఖ అధికారుల ఉత్తర్వులకు లోబడి చేయాల్సి ఉంటుందన్నారు. గతంలో 28 మంది సభ్యులకు ఇళ్ల స్థలాలు కేటాయించగా వారికి ఆర్థిక స్తోమత సరిగా లేనందున రిజిస్ట్రేషన్ చేయించలేదని, వారికి మరో 45 రోజులు అవకాశం కల్పించాలని తీర్మానించారు. 2016-17 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సొసైటీ జమా, ఖర్చులపై ఆడిట్ పూర్తిఅయిందని వివరించారు. ప్రస్తుత సొసైటీ డైరెక్టర్ కూరపాటి రంగరాజు తనకు నోటీసులు జారీ చేయటంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పరిశీలకులుగా హాజరైన సహకార శాఖ అధికారులకు దరఖాస్తు అందించారు. ఖమ్మంలోని రెండు ప్రాంతాల్లోని టీఎన్జీఓ కాలనీల్లో భద్రతా చర్యల్లో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. సమావేశంలో ఆసంఘం జిల్లా కార్యదర్శులు విజేత, రామయ్య, సంఘం ప్రతినిధులు పెదమళ్ల సత్యనారాయణ, వేణుగోపాలరావు, గంగవరపు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న సొసైటీ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, హాజరైన సభ్యులు